

తాతలనాటి కథలు
రూ॥ 70/-
పేజీలు:64
నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



ఆర్‌టిసి పరిరక్షణకు హామీలు అమలు చేయాలి

రెండోరోజూ సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో.. ఐటి సోదాలు

అంబేడ్కర్ ఆరాధనలో పోటాపోటీ

లోపలి పేజీల్లో



సంపుటి 27, సంచిక: 214 | గురువారం | 23-01-2025 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | ఖమ్మం : 12+8 | కరీంనగర్ : 12+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00


## సన్ పెట్రో కెమికల్స్

# రూ.45,500 కోట్ల పెట్టుబడులు



- తెలంగాణలో భారీ పంప్డ్ స్టోరేజ్ జలవిద్యుత్, సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటు
- దాదాపు 7000 మందికి ఉద్యోగాలు
- మరో పదివేల కోట్ల పెట్టుబడులతో 'కంట్రోల్ ఎస్' అత్యాధునిక ఎఐ డేటాసెంటర్ క్లస్టర్
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 3,600 మందికి ఉపాధి
- రూ.800 కోట్లతో యుఎవి తయారీ యూనిట్
- రాష్ట్ర ప్రభుత్వంతో ఆయా కంపెనీలు ఒప్పందం



ప్రజాపక్షం / హైదరాబాద్

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో తెలంగాణ ప్రభుత్వానికి పెట్టుబడులు వరదల్లా వస్తున్నాయి. ప్రముఖ ఇంధన సంస్థ అయిన సన్ పెట్రో కెమికల్స్ సంస్థ రూ.45,500 కోట్ల పెట్టుబడులతో తెలంగాణ రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్తు, సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుతో దాదాపు 7,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. తెలంగాణలోని నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలలో పలు ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టులు నెలకొల్పనున్నట్లు సన్ పెట్రో కెమికల్స్ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం, సన్ పెట్రోకెమికల్స్ సంస్థతో అవగాహన ఇప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు, సన్ పెట్రోకెమికల్స్ మధ్య ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఇప్పటివరకు దావోస్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావడం గమనార్హమని ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది. "ఈ ప్రాజెక్టులు మొత్తం 3,400 మెగావాట్ల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. 5,440 మెగావాట్ల సామర్థ్యంతో దిగువ ఇంటిగ్రేటెడ్ సౌర విద్యుత్ ప్లాంట్లతో అనుబంధంగా ఉంటాయి. రూ.45,500 కోట్ల అంచనా పెట్టుబడితో, ఈ ప్రతిష్టాత్మక వెంచర్ నిర్మాణ దశలో 7,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా వేశారు. ఇది తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది. ఇది తెలంగాణ స్థిరమైన ఇంధన అభివృద్ధి వైపు ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది" అని ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది.సన్ పెట్రో కెమికల్స్ సంస్థ భారీ పెట్టుబడిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్వాగతిస్తూ "తెలంగాణ దశాబ్ద కాలంలో ఏర్పరిచిన ప్రమాణాలకు రెట్టింపు మొత్తంలో గత ఏడాది దావోస్‌లో రూ.40,000 కోట్ల సాధించాం. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సన్ పెట్రోకెమికల్స్ కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా మరింత పెద్ద లక్ష్యాన్ని సాధించిందని పేర్కొన్నారు. 'తెలంగాణ పెట్టుబడి అవకాశాలను, పరిధిని విస్తృతం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సేవల రంగం నుంచి నుండి తయారీ రంగం వరకు, ఆవిష్కరణ ఆధారిత నుండి సంప్రదాయ విద్యుత్ కేంద్రాల వరకు అన్ని రంగాలకు సమాన ప్రాముఖ్యతను ఇస్తోంది. ఇది మనయువతకు పెద్ద సంఖ్యలో తరువాయి 2లో

## హైదరాబాద్ అభివృద్ధికి సహకరించండి

రౌండ్‌టేబుల్ సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి




ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబ్ల్ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసిరావాలని అన్నారు. "తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో తరువాయి 2లో

## పట్టాలు దాటుతుండగా దూసుకొచ్చిన మృత్యువు



మహారాష్ట్ర జల్‌గావ్ జిల్లాలో ఘోరం

12 మంది మృతి : డజన్‌మందికి గాయాలు

పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటల వదంతులు

జల్‌గావ్ : మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికుల మీద నుంచి మరో రైలు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. డజన్‌మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని పలు ఆస్పత్రులకు తరలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని, క్షతగాత్రుల చికిత్స ఖర్చులు భరిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం సాయంత్రం 5గంటల సమయంలో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు వ్యాపించినట్లు వదంతులు వ్యాపించగా.. భయంతో ప్రయాణికులు ఆ రైలు చైన్ లాగి పట్టాలపై దిగారు. ఈ క్రమంలో పట్టాలు దాటుతుండగా పచోరా రైల్వే స్టేషన్ సమీపంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చి వారిని ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనపై తమకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులోని ఒక కోచ్‌లో హాట్ యాక్సిల్ లేదా బ్రేక్ బైండింగ్ తరువాయి 2లో

## ఆప్ 'మధ్యతరగతి' మేనిఫెస్టో



**న్యూఢిల్లీ :** దేశంలోని మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం ఏడు పాయింట్ల మేనిఫెస్టోను ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ బుధవారం విడుదల చేశారు. పన్ను ఉగ్రవాదం వల్ల మధ్యంతరగతి ప్రజల బతుకులు చితికిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత ఆర్థిక వ్యవస్థకు సిసలైన సూపర్ పవర్ లాంటి మధ్యతరగతి ప్రజానీకాన్ని కేంద్రంలోని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని కేజ్రీవాల్ మండిపడ్డారు. దేశాన్ని పాలించిన పార్టీలన్నీ పన్ను బాదుడుతో మిడిల్ క్లాస్‌ను వేధించాయని విమర్శించారు. తాము విడుదల చేసిన ఏడు పాయింట్ల మేనిఫెస్టో మధ్యతరగతి ప్రజానీకం సమస్యలకు పరిష్కారాన్ని చూపిస్తుందని ఆప్ అధినేత పేర్కొన్నారు.

**ప్రభుత్వాలకు ఎటిఎంలా.. మధ్యతరగతి వాళ్లే**

'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యతరగతి ప్రజలంటే కేంద్రంలోని అధికార పార్టీలకు లెక్కే లేదు. మిడిల్ క్లాస్ తరఫున మేం మాట్లాడతాం. కొన్ని పార్టీలు మతం పేరుతో ఓటు బ్యాంకును తయారు తరువాయి 2లో

## రేషన్ కార్డులకే ఎక్కువ దరఖాస్తులు

బుధవారం నాటికి నాలుగు పథకాలకు 10,09,131 అప్లికేషన్లు

గ్రామసభల తీరుపై రాష్ట్ర ప్రభుత్వం ఆరా

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 'గ్రామసభ'తీరుపైన రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీసింది. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నిర్వహించిన గ్రామ/వార్డు సభలలో 9844 గ్రామాలలో సమావేశాలు విజయవంతంగా, ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్ర లోని గ్రామీణ ప్రాంతాల్లో 12,914 గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో 3484 వార్డ్ సభలు మొత్తం 16,398 గ్రామ,వార్డు సభలు నిర్వహించాల్సి ఉన్నది. ఇప్పటి వరకు జరిగిన గ్రామ,వార్డు సభల ద్వారా 'రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ' పథకాలకు సంబంధించి ఇప్పటి వరకు 10,09,131 దరఖాస్తులు అందినట్లు ప్రభుత్వం వెల్లడించింది. సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డుతో అనుసంధానం చేసిన నేపథ్యంలో రేషన్‌కార్డుల కోసమే భారీ సంఖ్యలోదరఖాస్తులు పెట్టుకునేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇది వరకు నిర్వహించిన ప్రజాపాలన, ఇంతకముందు మీ సేవాలో దరఖాస్తులు చేసుకున్న వారు కూడా గ్రామ,వార్డు సభలలో దరఖాస్తులు తరువాయి 2లో

## భార్యను హత్యచేసి.. కుక్కర్‌లో ఉడికించి..



అతికిరాతకంగా చంపేసిన భర్త

ప్రజాపక్షం/సరూర్ నగర్

భార్యపై అనుమానంతో హత్య చేసిన సంఘటన రాచకొండ కమిషనరేట్‌లోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా జెపి చెరువుకు చెందిన గురుమూర్తి (రిటైర్డ్ ఆర్మీ) వృత్తి రీత్యా డిఆర్‌డిఓలో అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ వృత్తి నిర్వహిస్తూ జిల్లెలగూడలోని న్యూ వెంకటేశ్వరనగర్ కాలనీలో భార్య వెంకట మాధవి(35)తో నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాధవి కనిపించక పోవడంతో ఈనెల 13న మిస్సింగ్ అయినట్టు మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేస్తున్న సమయంలో గురుమూర్తి తనకు ఏం తెలియదు అన్నట్టుగా అత్తమామలతో కలిసి మీర్‌పేట్ పిఎస్‌కు వెళ్లారు. తన భార్యను చంపడానికి ముందు కుక్కను చంపి తర్వాత భార్యను హతమార్చినట్లు సమాచారం. వివరాలను గోప్యంగా ఉంచుతున్న పోలీసులు. పూర్తి వివరాలు తెలియవలసి ఉందని వెల్లడించారు.

## కిడ్నీ మార్పిడి నిజమే



అనుమతి లేకుండా చేశారని అధికారుల వెల్లడి : విచారణకు కమిటీ

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి/హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ డాక్టర్స్ కాలనీలోని అలకనంద ఆసుపత్రిలో అనుమతి లేకుండా కిడ్నీ మార్పిడి నిజమేనని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. ఆర్థిక ఇబ్బందులతోనే కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన ఇద్దరు వితంతువులు కిడ్నీలు విక్రయించినట్లు ఒప్పుకున్నారని డిఎంఇ వాణి వెల్లడించారు.ఈ ఘటనపై విచారణచేసేందుకు ఉస్మానియా ఆస్పత్రి మాజీ సూపరింటెండెంట్ నాగేందర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. కిడ్నీ మార్పిడి కోసం వచ్చిన ఇద్దరు దాతల తోపాటు ఇద్దరు గ్రహీతలకు మొత్తం నలుగురికి గాంధీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

కుటుంబ, ఆర్థిక కారణాలతో.. డాక్టర్ నాగేందర్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల కమిటీ కిడ్నీ దాతలు,గ్రహీతలతో మాట్లాడింది.విచారణ సమయంలో కిడ్నీ దాతలు పూర్ణిమ అనే మహిళ పేరు ప్రస్తావించారని డిఎంఇ వాణి చెప్పారు.కిడ్నీ డోనర్స్ కుటుంబ,ఆర్థిక కారణాలతో రూ.నాలుగు లక్షలకు కిడ్నీలు ఇచ్చేందుకు అంగీకరించినట్టు చెప్పారని అన్నారు. కిడ్నీలు ఇచ్చిన ఇద్దరు మహిళలు కూడా వితంతువులేనని, కిడ్నీ దాతలు గ్రహీతలు కన్నడ, తమిళం తరువాయి 2లో

## ఇళ్ల పట్టాలు సాధించే వరకు పోరాటం ఆగదు

బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇటి. నర్సింహ




రావినారాయణరెడ్డి కాలనీ గుడిసెలకు రెండేళ్లు పూర్తి

12


## మావోయిస్టు ఉద్యమంపై ముప్పేట దాడి



అగ్రనేతలకు సైతం రక్షణ కరువు

దండకారుణ్యాన్ని జల్లెడ పడుతున్న సాయుధ బలగాలు

ప్రజాపక్షం/ఖమ్మం

ఒకప్పటి పీపుల్స్‌వార్ ఇప్పటి కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు ఎన్నడూలేనంత సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటోంది. పోలీసులు మావోయిస్టుల దాడిని ఎదుర్కోవటంలో నిమగ్నమయ్యే స్థానం నుంచి దండకారుణ్యంలోకి జొరబడి మావోయిస్టు సురక్షిత స్థానాలను సైతం వెతికి మావోయిస్టులను హతమారుస్తున్నారు. వరుస దాడుల తర్వాత అసలు మావోయిస్టు పార్టీ భవితవ్యం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రణమా... శరణమా... లేదా ప్రతి వ్యూహామా అనే మూడు ఎత్తుగడల్లో మొదటి దానిలో దాదాపు మావోయిస్టులు ఓడిపోయినట్లే. ఐదు దశాబ్దాల మావోయిస్టు ఉద్యమంపై ఇప్పుడు ఏకపక్ష దాడి జరుగుతుంది. ప్రతిదాడి మాని ఆత్మరక్షణ కోసం మావోయిస్టులు ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గడిచిన ఆరు మాసాల కాలంలో ఒక మందు పాతర ఘటన మినహాయించి ఎప్పుడు ఎక్కడ పోలీసులపై పైచేయి సాధించిన సందర్భం లేదు. అనేక ఎన్‌కౌంటర్లను చూసినప్పుడు మావోయిస్టులు చనిపోయిన సందర్భంలో కూడా సాయుధ పోలీసులకు సైతం నష్టం వాటిల్లేది. కానీ ఇప్పుడు ఎన్‌కౌంటర్లను పరిశీలిస్తే ఏకపక్షంగా దాడులు జరుగుతున్నాయి. మావోయిస్టులు ఎన్‌కౌంటర్ సందర్భాల్లో ఆరోపణలు చేసినట్లుగా పట్టుకెళ్లి కాల్చిన, ఎదురు కాల్పుల్లో తరువాయి 12లో

## ఆటో డ్రైవర్ దారుణ హత్య



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్

హనుమకొండ జిల్లా కేంద్రంలోని అదాలత్ సెంటర్ వద్ద పట్టపగలే ఆటో డ్రైవర్ హత్య కలకలం రేపింది. మృతుడు మడికొండకు చెందిన మాచర్ల రాజ్ కుమార్‌గా స్థానికులు గుర్తించారు. హత్యజరిగిన అనంతరం తరువాయి 12లో

# చర్చలకు రాకపోతే రష్యాపై మరిన్ని ఆంక్షలు

## డోనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

## నేను ఉండి ఉంటే ఉక్రేన్‌–గాజా యుద్ధాలు వచ్చేవేకాదు



**వాషింగ్టన్ :** ఉక్రేన్‌తో యుద్ధం ఆపేందుకు సహకరించి శాంతిని పాటించాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఏ క్షణంలో నైనా కలుసుకుని ఆయనతో చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. అదేసమయంలో, సానుకూలంగా స్పందించి ఉక్రేన్‌తో చర్చలు జరిపేందుకు ముందుకు రాకపోతే రష్యాపై మరిన్ని ఆంక్షలు విధిస్తామని కూడా ట్రంప్ హెచ్చరించారు. బుధవారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను అధ్యక్షుడుగా ఉండి ఉంటే ఉక్రేన్, గాజాలలో యుద్ధాలు వచ్చేవే కాదన్నారు. ఉక్రేన్‌కు అదేపనిగా ఆయుధాలు సరఫరా చేస్తారా? లేక ఆ సరఫరాలను నిలిపివేస్తారా? అని పాత్రికేయులు ప్రశ్నించగా ఈ విషయాన్ని తాము పరిశీలిస్తున్నామని సమాధానం చెప్పారు. రష్యాపట్ల ఆయన కఠిన వైఖరిని అనుసరించారు. ఉక్రేన్‌తో జరిగిన యుద్ధంలో ఉక్రేన్ కంటే చాలా ఎక్కువగా రష్యా తన సైన్యాలను నష్టపోయిందని ఆయన సానుభూతి వ్యక్తం చేశారు. ఉక్రేన్‌తో ఉన్న సరిహద్దు సమస్యలను పరిష్కరించుకునేందుకు పుతిన్ మంత్రివర్గం సంప్రదింపుల వేదికమీదకు రావాలని, అక్కడే అన్నీ తేల్చుకోవాలని లేకపోతే మరిన్ని ఆంక్షలు అమలు చేయకతప్పదని అన్నారు. ''యుద్ధం ఎప్పుడూ ప్రారంభం కాకూడదు, ఒక గట్టి దేశాధ్యక్షుడు గనుక ప్రత్యర్థిగా ఉండే ఉండి ఉంటే ఇలాంటి యుద్ధం ఆనాడు ప్రారంభమై ఉండేదేకాదు, నేను అమెరికా అధ్యక్షుడుగా ఉండి ఉంటే ఉక్రేన్‌పై రష్యా యుద్ధం ప్రారంభమై ఉండేదేకాదని ట్రంప్ అన్నారు. అదేవిధంగా గాజాలో కూడా ఎప్పటికీ యుద్ధం ప్రారంభమై ఉండేదేకాదని ఆయన అన్నారు. ''రష్యా ఎప్పుడూ ఉక్రేన్ జోలికి వెళ్ళలేదు, పుతిన్ విషయంలో నాకు చాలా లోతైన అవగాహన ఉంది, అలా ఎన్నడూ, ఎప్పుడూ జరిగి ఉండేదేకాదు, పుతిన్ ఏనాడూ బైడెన్‌ను గౌరవించలేదు, ఇది చాలా చిన్నవిషయం, పుతిన్ ప్రజలను కూడా ఏనాడూ గౌరవించలేదు'' అని ట్రంప్ అన్నారు. ఇరాన్ విచ్ఛిన్నమైనందువల్ల మధ్యాసియాలో అలా జరిగి ఉండేదేకాదని అన్నారు. పుతిన్ ఎప్పుడు కోరుకున్నా నేను ఆయన్ను కలుసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. లక్షలమంది ప్రజలు చచ్చిపోతున్నారు, ఇది అతిదారుణమైన విషవలయ పరిస్థితి, మృతుల్లో ఎక్కువమంది సైనికులే ఉన్నారు, అనేక మంది ప్రజలు మరణించారు, ఇళ్ళు ధ్వంసమయ్యాయి, ఉక్రేన్‌లో వేలాదిమంది ప్రజలు మరణించారు, ఆ మరణాలు వెలుగులోకి రాలేదు, మీరు నిజమైన మృతులసంఖ్య బయటకు తీయలేదు, పత్రికలను నేను తప్పు పట్టడంలేదు'' అని ట్రంప్ అన్నారు.




# ట్రంప్ ఉత్తర్వులకు వ్యతిరేకంగా 'జన్మ'హక్కులపై కోర్టుకెక్కిన 24 రాష్ట్రాలు



**వాషింగ్టన్ :** జన్మతో సంక్రమించే పౌరసత్వంపై కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన ఆంక్షలను వ్యతిరేకిస్తూ 24 రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. రాజ్యాంగానికి చేసిన 14వ సవరణకు ట్రంప్ ఉత్తర్వులు పూర్తి వ్యతిరేకమని కోర్టుకు తెలియజేశాయి. 157 సంవత్సరాలుగా కొనసాగుతున్న హక్కులను ట్రంప్ కాలరాశారని కోర్టులో కేసులు పెట్టాయి. డెమోక్రటిక్‌పార్టీకి చెందిన అటార్నీజనరల్ ఈ కేసులు వేశారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ఎదుర్కొంటున్న అతిపెద్ద న్యాయపరమైన సవాలు ఇదే. అమెరికాలో పుట్టిన ప్రతివారికీ అమెరికా పౌరసత్వం లభించదని, ఇది నిజమైన అమెరికన్లకు మాత్రమే సొంతమని, అక్రమంగా, సక్రమంగా వలసవచ్చిన కుటుంబాలకు చెందిన పిల్లలకు ఈ జన్మహక్కుల పరంగా ఆజన్మపౌరసత్వ హక్కు లభించబోదని డోనాల్డ్ ట్రంప్ ఈనెల 20వ తేదీన ప్రమాణ స్వీకారం అనంతరం ఒక ఉత్తర్వుపై సంతకాలు చేశారు. ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ అధికారంలో ఉన్న 24 రాష్ట్రాల ప్రభుత్వాలు ట్రంప్ చేసిన ఉత్తర్వులను కోర్టులో సవాలు చేశాయి. ట్రంప్ ఇచ్చిన ఉత్తర్వులు రాజ్యాంగంలోని 14వ సవరణకు పూర్తి వ్యతిరేకమని ఈ రాష్ట్రాలు స్పష్టం చేశాయి. రాజ్యాంగ సవరణ ప్రకారం అమెరికాలో జన్మించిన ప్రతి బిడ్డకు జీవితాంతం సకల పౌర హక్కులూ చెందుతాయని కోర్టుకు తెలియజేశాయి. ఈ 24 రాష్ట్రాలలో 18 రాష్ట్రాలు మసాచ్యుసెట్స్ ఫెడరల్ కోర్టులో ట్రంప్ ఉత్తర్వులను సవాలు చేస్తూ కేసులు దాఖలు చేశాయి. 1868లో అమెరికా కాంగ్రెస్ రాజ్యాంగానికి చేసిన 14వ సవరణ ప్రకారం, అమెరికాలో పుట్టిన ప్రతి బిడ్డకూ జన్మతః పౌరహక్కులు లభిస్తాయి. వలసలను అదుపుచేసేందుకు దేశాధ్యక్షుడికి ఎన్ని అధికారాలు ఉన్నప్పటికీ రాజ్యాంగ సవరణను ఆయన ఉల్లంఘించలేరని ఈ రాష్ట్రాలు కోర్టుకు తెలియజేశాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 157 సంవత్సరాలుగా జన్మతో సంక్రమించే పౌరసత్వహక్కులు అమలులో ఉన్నాయని తెలిపాయి. వలస వచ్చిన ప్రజల్లో ఇలా అమెరికాలో పురుదుపోసుకున్న వారిలో మెక్సికన్లే ఎక్కువగా ఉన్నారు. తర్వాతిస్థానాల్లో భారత్,చైనా, వెనిజులా, క్యూబా, బ్రెజిల్, కెనడా దేశీయులు ఉన్నారు.

# ఎరువుల కొరత రానివ్వొద్దు



## యాసంగి సీజన్ చివరినాటికి అందుబాటులో ఉంచాలి

## అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** యాసంగి సీజన్ చివరి నాటికి వరకు కూడ రైతులకు ఏలాంటి ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో యాసంగి 2024 సీజనుకు గాను ఎరువులుసరఫరా, లభ్యత పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాసంగికి అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలు, లభ్యత, సరఫరాపై అధికారులను ఆరాతీశారు. దీంతో వ్యవసాయ సంచాలకులు డా బి గోపి మాట్లాడుతూ యాసంగి 2024 సీజనుకుగాను 9.80 లక్ష టన్నుల యూరియా, 1.50 లక్ష టన్నుల డిఏపి, 7.00 లక్ష టన్నుల కాంప్లెక్స్ , 0.70 లక్ష టన్నుల ఎంఓపి, 0.60 లక్ష టన్నుల ఎస్ఎస్‌పి ఎరువులు అవసరమవుతాయని అంచనా వేయడం జరిగిందని మంత్రికి వివరించారు సీజన్ మొదలు నుంచి జనవరి 22 తేదీ వరకు 4.98 లక్ష టన్నుల యూరియా, 1.26 లక్ష టన్నుల డిఏపి, 4.66 లక్ష టన్నులకాంప్లెక్ , 0.28 లక్ష టన్నుల ఎంఓపి, 0.22 లక్ష టన్నుల ఎస్ఎస్‌పి ఎరువులు రైతులు ఇప్పటికే కొనుగోలు చేశారని తెలిపారు, ఇప్పటీ వరకు ఇంకా 3.03 లక్ష టన్నుల యూరియా,0.22 లక్ష టన్నుల డిఏపి, 1.93 లక్ష టన్నుల కాంప్లెక్స్, 0.38 లక్ష టన్నుల ఎంఓపి,0.16 లక్ష టన్నుల ఎస్ఎస్‌పి ఎరువులు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. యూరియా రైలు, రోడ్డు మార్గం ద్వారా నిరంతరాయంగా సరఫరా అవుతోందని, రాష్ట్రంలో వచ్చే నెల వరకు సరిపడ ఎరువులు నిల్వలు అంధుబాటులో వున్నాయని మంత్రికి తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ ఎరువుల పంపిణీలో ఎక్కడ ఎటువంటి ఇబ్బంధులు తలేత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. యూరియాతో పాటు ఇతర ఎరువులను ముందుగానే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులోకి ఉంచాల ని సూచించారు. ఇందుకు సంబంధించి డిసిఒ, డిఎఓలు సమన్వయముతో పని చేసి పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు జిల్లాలలో అధికారులందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు.

**గోడౌన్లను అధునాతన టెక్నాలజీ తో నిర్మించాలి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

గోడౌన్లను అధునాతన టెక్నాలజీ సహాయంతో నిర్మించి ఆహార ధాన్యాల నిల్వలో సాంకేతిక పద్ధతులను పాటించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధింత అధికారులను ఆదేశించారు. తద్వారా నిల్వచేసిన ఆహారా ధాన్యాల నాణ్యత దెబ్బతినకుండ ఉంటుందని సూచించారు. బుధవారం వ్యవసాయశాఖ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు తో మంత్రి తుమ్మల గిడ్డంగుల సంస్థ కార్యకలాపాలు, ఈ ఏడాది చేపట్టిన పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగారాష్ట్రంలోని అన్ని గిడ్డంగుల సామర్థ్యం 7,30,135 మెట్రిక్ టన్నులకు గాను 5,25,083 మెరవినియోగంలో ఉన్నాయని గిడ్డంగుల సంస్థ ఎండి కొర్రా లక్ష్మీ మంత్రికి వివరించారు. అదేవిధంగా ఇతర గోడౌన్లను సంబంధించి 73,14,245 మెట్రిక్ టన్నుల మేర అందుబాటులో 47,69,083 టన్నులు నిల్వలు ఉన్నాయని, వీటన్నిటిని వచ్చే 45 రోజులలో పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామని తెలిపారు. అదేవిధంగా సన్న, చిన్న కౌలు రైతులు, తమ ధాన్యాన్ని కానీ పంట ఉత్పత్తులను నిల్వ చేసినట్లయితే వారికి ఛార్జీలో 35శాతం సబ్సిడి ఇవ్వడంతో పాటు వారు నిల్వ చేసిన ధాన్యానికి వేర్ హౌస్ రసీదు ఇస్తామని వివరించారు. రైతులు దీని ద్వారా బ్యాంకులను నుండి రుణాలు పొందవచ్చని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు కొత్తగా 30 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని అందుబాటులోకి తెచ్చామని, ప్రభుత్వ ఆదేశాలమేరకు కొత్తగా 1,03,800 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యాన్ని పెంచేటందుకు వీలుగా 8 ప్రదేశాలలో నూతన గిడ్డంగుల నిర్మాణాలు చేపట్టామని తెలిపారు.ఈ సందర్భముగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలు, స్థలకొరతను దృష్టిలో ఉంచుకొని నిలువు గుంతల విధానంలో (వర్టీకల్ సిలోస్) నిర్మాణాలు చేపట్టాల్సిందిగా సూచించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, దేశంలోనే నెం 1 గా నిలవాలని, ఇందుకు అందరూ కల్సికట్టుగా పని చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశములో జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్‌తో పాటు ఇతర రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## భారీ దరఖాస్తులు (మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటున్నారు. గ్రామ,వార్డు సభలకు రెండు రోజులే సమయం ఉన్నందున దరఖాస్తులు ఇవ్వకపోతే, అర్హుల జాబితాలో తమ పేర్లు లేకపోతే ఇక తమకు సంక్షేమ పథకాలు అందబోదనే ఆందోళన ప్రజలలో నెలకొన్నదని, అందుకు కొందరు కొన్ని సభలలో నిరసనలు వ్యక్తం చేశారని అధికార వర్గాలు బావిస్తున్నాయి. మరి కొన్ని ఆందోళనల వెనకాల రాజకీయ ప్రమేయం ఉన్నట్టు భావిస్తున్నారు. ప్రతి అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందుతాయనే విశ్వాసం ప్రజలలో కలిగించి, ఈ పథకాలకు సంబంధించి దఖాస్తులు స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మున్ముందు కూడా కొనసాగిస్తామనే భరోసను కల్పిస్తే ప్రజలలో ఆందోళలన ఉండబోదని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇందులో భాగంగా మంత్రులు ప్రజలలో భరోస కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ప్రతి అర్హునికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.

**'ప్రజాపాలన అంచనా' మేరకు ఏడు లక్షల కొత్త రేషన్ కార్డులు... డిమాండ్‌కు అనుగుణంగా పెరిగే ఛాన్స్ ..?**

ఇటీవల ప్రభుత్వం చేపట్టిన 'జనగణన' లెక్కల ప్రకారం ఏడు లక్షల వరకు కొత్తగా రేషన్ కార్డులను జారీ చేయాల్సి వస్తుందని ప్రభుత్వం ఒక అంచనాకు వచ్చినట్టు తెలిసింది. అయితే కొత్తగా తమ పేర్లను నమోదు, రేషన్‌కార్డుల కోసం ఇది వరకు మీ సేవా కేంద్రాల్లో సుమారు 11లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, తాజాగా కొత్త రేషన్‌కార్డుల తో పాటు తమ పేర్లను కార్డులో చేర్చాలనే వారి సంఖ్య మొత్తంగా 11.5 లక్షల మంది ఉంటారని ప్రభుత్వం భావిస్తుంది. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అధికంగా ఉమ్మడి కుటుంబానికి చెందినవారే ఉన్నట్టుగా అధికారులు లెక్కలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త కార్డులను జారీ చేసినా అదనంగా రేషన్ ఇవ్వాల్సిన పని ఉండబోదని, మరి కొందరు సంక్షేమ పథకాల కోసమే కొత్తగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి.

**పారదర్శకంగా నిర్వహించాలి : చాడ వెంకటరెడ్డి**



అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలను అందేవిధంగా ప్రభుత్వం పటిష్ట చర్యలుతీసుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ చాడ వెంకటరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన 11 ఏళ్లుగా గడుస్తున్నా అర్హులైన నిరుపేదలకు ఏఒక్క పథకంకూడ పూర్తిగా అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు నిజమైన అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను అందజేస్తుందుకు గ్రామ సభలను ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, భూమి లేని నిరుపేదలకు రూ. 12 వేల ఆ ర్థిక సహాయం, రైతులకు రైతు భరోసాను అందించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ గ్రామ సభలను పూర్తిగా పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలన్నారు. తద్వారా అర్హులైన ప్రతి పేదవాళ్లకు పథకాలను అందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పేద ప్రజలకు పట్టాలి ఇవ్వాలని, .దారిద్రరేఖకు దిగువనున్న ఉన్నటువంటి పేద ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని చాడ వెంకటరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** జార్ఖండ్‌కు చెందిన గుడ్డు కుమార్, చేతు కుమార్ యాదవ్‌లు ఉపాధి కోసం హైదరాబాద్‌క వచ్చి కూలీ పనులు చేసు కుంటూ ఆటో నడిపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఒరిస్సా ప్రాంతం నుంచి గంజాయిని తీసుకు వచ్చిన ఆటో ముషీరాబాద్ ప్రాంతంలో అమ్మకాలు జరుపుతుండగా ఎక్సైజ్ ఎస్ఐ ప్రసన్నరెడ్డి తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. దీంతో ఆటోలో ఉన్న ఆరు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.

## మృత్యువు (మొదటి పేజీ తరువాయి)

కారణంగా నిప్పురవ్వలు చెలరేగాయని అధికారి ఒకరు చెప్పారు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురై చైన్ లాగారని తెలిపారు. కొందరు ట్రాక్‌లపై దూకేసిన సమయంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రావడంతో ఈ దుర్ఘటన జరిగినట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఘటనలో ఇప్పటివరకు 12 మంది వరకు మృతిచెంది ఉంటారని మహారాష్ట్ర మంత్రి గిరీశ్ మహాజన్ తెలిపారు. ఈ ఘటనపై సెంట్రల్ రైల్వే అధికారులు స్పందించారు. ప్రయాణికులు చైన్ లాగితే లక్నో ముంబయి (పుష్పక్ ఎక్స్‌ప్రెస్) రైలు ఆగింది. ఈ ట్రైన్ ఆగాక ఒక బోగీ నుంచి కొందరు ప్రయాణికులు దిగి మరో ట్రాక్ పైకి వెళ్తున్న క్రమంలో అటుగా వస్తున్న బెంగళూరు ఢిల్లీ (కర్ణాటక ఎక్స్‌ప్రెస్) రైలు ప్రయాణికుల్ని ఢీకొట్టింది. గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించేందుకు అంబులెన్సులు పంపాం. ఘటనా స్థలికి విపత్తు సహాయక రైలు బయల్దేరింది అని తెలిపారు.

**ఈ దుర్ఘటన కలిచివేసింది.. సిఎం ఫడణవీస్**

రైలు ప్రమాద ఘటనపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతులకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'నా మంత్రివర్గ సహచరుడు గిరీశ్ మహాజన్, జిల్లా ఎస్‌పి ఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ సైతం అక్కడికి త్వరలో చేరుకుంటారు. జిల్లా అధికార యంత్రాంగం మొత్తం రైల్వే అధికారులతో సమన్వయం చేస్తూ పనిచేస్తోంది. క్షతగాత్రులకు తక్షణమే చికిత్స అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎనిమిది అంబులెన్సులను అధికారులు పంపారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు జనరల్ ఆస్పత్రులతో పాటు సమీపంలోని ఇతర ప్రైవేటు ఆస్పత్రులను సిద్ధంగా ఉంచారు. గ్లాస్ కట్టర్లు, ఫ్లడ్‌లైట్లు వంటి అత్యవసర పరికరాలను సైతం సిద్ధం చేశారు. మేమంతా అక్కడి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం. అవసరమైన సహాయాన్ని తక్షణమే అందిస్తున్నాం'అని పేర్కొన్నారు.

## మేనిఫెస్టో (మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నాయి. ఇంకొన్ని పార్టీలు పారిశ్రామికవేత్తల పేరుతో నోటుబ్యాంకును తయారు చేసుకున్నాయి. ఆ రెండింటి నడుమ ఎక్కడా మధ్యతరగతి ప్రజలు కనిపించరు. ఓటు బ్యాంకు, నోటు బ్యాంకు మధ్య మిడిల్ క్లాస్ నలిగిపోతోంది. ప్రభుత్వాలకు ఎటిఎంలా మధ్యతరగతి మారిపోయారు. ఈసారి కేంద్ర బడ్జెట్‌లోనైనా మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయాలి' అని కేంద్ర ప్రభుత్వాన్ని కేజ్రీవాల్ కోరారు.

**మేనిఫెస్టోలోని డిమాండ్లు :**

* దేశంలో విద్యా బడ్జెట్‌కు కేటాయింపులను ప్రస్తుతమున్న 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. * ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులపై పరిమితి విధించాలి. * ఉన్నత విద్య చదివే వారికి ఫీజుల్లో రాయితీలతో పాటు ఉపకారవేతనాలు అందించాలి. * దేశ జిడిపిలో 10 శాతానికి సమానమయ్యేలా వైద్యసేవల రంగానికి కేటాయింపులను పెంచాలి. * ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్నులు తొలగించాలి. * మధ్యతరగతికి ఊరటనిచ్చేలా ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలి. * నిత్యావసరాలపై జిఎస్‌టిని తొలగించాలి. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థికభారం చాలా తగ్గిపోతుంది. * రిటైరయ్యే ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. * సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేయాలి. * సీనియర్ సిటిజన్ల రైల్వే టికెట్లలో 50 శాతం రాయితీని ఇచ్చే నిబంధనలను తిరిగి అమల్లోకి తేవాలి.

## రూ.45,500 కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలను సృష్టిస్తుంది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు ప్రాంతాల చుట్టూ అత్యంత ప్రభావవంతమైన మార్పును సృష్టిస్తుంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దాదాపు ఒక సంవత్సరం పాటు జరిగిన అంకిత భావంతో అనేక దఫాలుగా చర్చలు, అనేక సమావేశాలతో కూడిన ప్రయత్నాల ఫలితమే ఈ ఒప్పందం అని అన్నారు.

**'కంట్రోల్ ఎస్' పదివేల కోట్ల పెట్టుబడి**

తెలంగాణ రాష్ట్రంలో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) డేటాసెంటర్ క్లస్టర్‌ను 'కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్' (సిటిఆర్ఎల్ఎస్) కంపెనీ నెలకొల్పనుంది. దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులతో సుమారు 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఈ మేరకు దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, 'కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్' కంపెనీ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ సిటిఆర్ఎల్ఎస్ డేటా సెంటర్ ఏర్పాటు మరో మైలురాయిగా నిలుస్తుందని, ఐటి సేవల సామర్థ్యం పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటు తెలంగాణలో ఐటి సేవల ప్రమాణాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సిఈఓ శ్రీధర్ పిన్నపురెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవడం గర్వంగా ఉందన్నారు. కాగా ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సిఎల్ హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాలలో భాగంగా బుధవారం తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు, హెచ్‌సిఎల్ టెక్ గ్లోబల్ సిఈఓ, ఎండి సి.విజయకుమార్‌తో చర్చలు జరిపారు. హెచ్‌సిఎల్ కొత్త సెంటర్‌లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ), డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సిఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్ అందుకుంది. ఈ సెంటర్ ద్వారా దాదాపు 5,000 మంది ఐటి నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు, ఐటిలో ప్రతిభా వంతులైన నిపుణులతో ఇప్పటికే హెచ్‌సిఎల్ గ్లోబల్ నెట్ వర్క్ సెంటర్‌గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఈ కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తుందని హెచ్‌సిఎల్ టెక్ సిఈఓ విజయకుమార్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో హెచ్‌సిఎల్ సేవల విస్తరణను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్వాగతించారు. ప్రపంచంలో ఐటి హబ్ గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని సిఎం అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో కొత్త సెంటర్‌ను ప్రారంభించాలని ఆహ్వానించారు. స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు హైదరాబాద్‌లోని టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటి మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలకు ఐటి పరిశ్రమను విస్తరించాలని హెచ్‌సిఎల్ టెక్ ప్రతినిధులను కోరారు. ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తామని చెప్పారు. 2007 నుంచే హెచ్‌సిఎల్ హైదరాబాద్ నుంచి ప్రపంచ వ్యాప్తంగా తమ క్లయింట్లకు సేవలను అందిస్తోందని, కొత్త కేంద్రంతో హైదరాబాద్‌లో హెచ్‌సిఎల్ మొత్తం అయిదు సెంటర్లను విస్తరించనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది.

**అధునాతన అన్‌మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్**

తెలంగాణ రాష్ట్రంలో రూ.800 కోట్లతో అధునాతన అన్‌మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ (యుఎవి) తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు జెఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రంలో అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థల తయారీ కేంద్రాన్ని స్థాపించడానికి జెఎస్ డబ్ల్యు డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జెఎస్ డబ్ల్యు యుఎవి లిమిటెడ్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దావోస్‌లో బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ ప్రాజెక్టుతో డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారే అవకాశముందని ప్రభుత్వం ప్రకటించారు. ఈ వ్యూహాత్మక చొరవలో భాగంగా జెఎస్‌డబ్ల్యు యుఎవి అమెరికాకు చెందిన ప్రముఖ రక్షణ సాంకేతిక సంస్థతో కలిసి, ఈ ప్రాజెక్టులో సుమారు రూ.800 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ మైలురాయి చొరవ 200 కంటే ఎక్కువ అధికంగా విలువ ఉద్యోగాలను సృష్టిస్తుందని, అత్యాధునిక సాంకేతికత, రక్షణ ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అధునాతన సాంకేతిక పెట్టుబడులకు ప్రాధాన్యత గల గమ్యస్థానంగా మారే తెలంగాణ ప్రయాణంలో ఈ అవగాహన ఒప్పందం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడానికి రాష్ట్రం అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'హైదరాబాద్, తెలంగాణ చాలా కాలంగా ప్రపంచ మార్కెట్లో సాఫ్ట్ వేర్, ఫార్మా లీడర్‌గా ఉన్నాయి. స్పష్టమైన దార్శనికత, శ్రద్ధగల ప్రయత్నాలతో, సెమీకండక్టర్లు, రక్షణ, ప్రైవేట్ స్థలం నుండి ఎఫ్‌ఎంసిజి వరకు అన్ని రంగాల తయారీలో పెట్టుబడులకు స్పష్టమైన లీడర్‌గా తెలంగాణను ప్రభుత్వం స్థాపించేందుకు ప్రయత్నం చేస్తోంది. చైనా ప్లస్ వన్ వ్యూహం కోసం తెలంగాణను ప్రపంచానికి ప్రాధాన్యత గల ఎంపికగా ఉంచడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వడం ప్రారంభించాయి' అని అన్నారు.

## కిడ్నీ మార్పిడి నిజమే

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతున్నారని, వారి భాష అర్థం అయ్యే డాక్టర్లతోనే మాట్లాడించినట్లు డిఎంఇ వాణి తెలిపారు.ఇది నాకేంటి వ్యవహారం తెలుసుకుని ఆవకాయమని,తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడడంతో పాటు విచారణ నిమిత్తం నలుగురు వైద్యాధికారులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు డిఎంఇ వాణి స్పష్టం చేశారు.ఇతర రాష్ట్రాని చెందిన వారిని రాష్ట్రానికి తీసుకొని వచ్చి కిడ్నీ రాకెట్ నిర్వహిస్తున్నారని వెల్లడించారు.అలకనం ఆస్పత్రికి సంబంధించి ఒక ప్లాస్టిక్ సర్జన్ కు మాత్రమే గుర్తింపు ఉందని,నిజానికి ఆ ప్లాస్టిక్ సర్జనే ఈ కిడ్నీ శస్త్ర చికిత్సలు చేశారా...? లేదా అని ఆరాతీస్తున్నామని అన్నారు.అనుమతి లేకున్నా శస్త్ర చికిత్స చేసిన వైద్యులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.డాక్టర్ నాగేంద్ర కమిటీ ఇవాళ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డిఎంఇ)కి నివేదిక ఇవ్వనుంది.

**పేదలకు డబ్బు ఆశ చూపి..**

పోలీసులు,వైద్యారోగ్య శాఖ అధికారులు తనిఖీ చేసిన సమయంలో ఆసుపత్రిలో ఇద్దరు దాతలు,ఇద్దరు గ్రహీతలను గుర్తించారు. నలుగురిని పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు.వారిని పరీక్షించగా ఇద్దరు మహిళల కిడ్నీలను శస్త్ర చికిత్స ద్వారా తొలగించి ఇద్దరు వ్యక్తులకు అలకనంద ఆసుపత్రి వైద్యులు అమర్చినట్టు తేలింది.ఆర్నెళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఆసుపత్రిలో ఎప్పటి నుంచి ఈ అక్రమ దందా సాగుతోంది..? ఎవరైనా దళారులుగా ఉన్నారా..?ఇప్పటి వరకు ఎంత మందికి కిడ్నీ మార్పిడి చేశారనే కోణాల్లో దర్యాప్తు సాగుతోంది.ఆసుపత్రి యాజమాన్యం కిడ్నీ గ్రహీతలు ఒక్కొక్కరి నుంచి 55 లక్షలకు పైగా నగదు తీసుకున్నట్టు పోలీసులు గుర్తించారు.పేదలకు డబ్బు ఆశ చూపి దళారులు వీరిని ఆసుపత్రికి తీసుకువచ్చినట్టు పోలీసులు భావిస్తున్నారు.ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదని వైద్యవిద్య సంచాలకులు వాణి స్పష్టం చేశారు.

**'కిడ్నీ అక్రమ మార్పిడి'పై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆగ్రహం**

'కిడ్నీ అక్రమ మార్పిడి' పై పలు పత్రికలలో ప్రచురితమైన వార్తలను తెలంగాణ వైద్య మండలి(టిజిఎంసి ) సుమోటో గా స్వీకరించి, విచారణ చేయనున్నట్లు తెలిపింది. కిడ్నీ అక్రమ మార్పిడి విషయంలో అలకనంద హాస్పిటల్ వైద్యులపై వ్యవహరించిన తీరుపై టిజిఎంసి చైర్మన్ డాక్టర్ మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ అనుమతి లేకుండా కిడ్నీ మార్పిడి చేయడం, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, నకిలీ వైద్యులను ప్రోత్సహించడం చట్ట విరుద్ధమని, ఇందుకు బాధ్యులైన వైద్యులను అవసరమైతే శాశ్వతంగా మెడికల్ కౌన్సిల్ రిజిస్టర్ నుండి తొలగిస్తామని టిజిఎంసి వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. కిడ్నీ అక్రమ మార్పిడి కుంభకోణం బాధ్యులైన వైద్యులపై ఎతికల్, మాల్ ప్రాక్టీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విచారణ జరిపి, బాధ్యులపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు టిజిఎంసి పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ నరేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణ హితంగా హైదరాబాద్‌ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ అభిమతం'' అని సిఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్‌లో ఉండాలని కోరుకుంటున్నామని, ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించామని, ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశామని, భారత దేశంలోనే ఈవి వాహనాలు అత్యధికంగా అమ్ముడుపోయే రాష్ట్రం తెలంగాణమని సిఎం చెప్పారు. మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదని, ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అనుకూలంగా మార్చాల్సిన అవసరం ఉందని, అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నామని సిఎం తెలిపారు. తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తామన్నారు. నగరాల అభివృద్ధికి, వాటి భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ భవిష్యత్తుకు పునాది అని, తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని సిఎం అన్నారు. హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉందని, దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నామని, ఇప్పుడున్న దాని కంటే ఇది రెండింతలు ఎక్కువ అని ఆయన వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉందని, ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని, ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తామని, రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైన్ నిర్మించాలనే ఆలోచనలున్నాయని సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

**'ట్రిలియన్ ట్రీ ఉద్యమం'లో భాగమవుతాం**

ఒక ట్రిలియన్ మొక్కలు నాటి భూమిని హరితంగా మార్చే 'ట్రిలియన్ ట్రీ ఉద్యమం'లో భాగమవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రమాణం చేశారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, భవిష్యత్ తరాల మనుగడను సురక్షితంగా మార్చే ప్రయత్నంలో పాలు పంచుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా 'వన్ ట్రిలియన్ ట్రీ ఆర్గనైజేషన్' నిర్వాహకులు తెలంగాణ పెవిలీయన్‌ను సందర్శించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కలిసి పర్యావరణ ప్రమాణాన్ని చేయించారు. 'తెలంగాణ రైజింగ్ విధానం'లో పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రతి అంశంలోనూ నెట్ జీరో విధానాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు, నేచర్ పాజిటివ్ పిల్లర్ సహ వ్యవస్థాపకురాలు నికోల్ ష్వాబ్, 1t.org నిర్వాహకులు ఫ్లోరియన్ వెర్నాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు





**అర్హులను లబ్ధిదారుల జాబితాలో చేర్చండి**
**పొరపాట్లను సరిచేసి పూర్తి జాబితాను తక్షణమే ప్రకటించండి**
**గ్రామ సభలో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకొని అర్హుల జాబితాలో పేర్లు నమోదుకాని లబ్ధిదారులు ఆందోళన చెందొద్దని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో రెండో రోజు నిర్వహించిన వార్డు, గ్రామ సభల్లో అయన పాల్గొని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కూనంనేని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులపై సర్వే నిర్వహించిన అధికారులు అర్హుల జాబితాను ప్రకటించారని, పూర్తి స్థాయిలో జాబితాలో అర్హులను చేర్చకపోవడంతో ఆందోళనకు గురిఅవుతున్నారన్నారు. గ్రామ సభల్లో కొత్తగా స్వీకరించిన దరఖాస్తులకు తక్షణమే సర్వే చేపట్టి పూర్తి స్థాయిలో జాబితాను సిద్ధం చేసి ప్రకటించాలని అధికారులకు సూచించారు. ప్రకటించిన అర్హుల జాబితాలో జగిరిన పొరపాట్లను సరిచేయాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరిగినా ఉపేక్షించేది లేదని, వివాదాలు లేని జాబితాను సిద్ధం చేసి ప్రజల ముందుంచే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు, కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు గురించి ఎవరూ అధైర్యపడవద్దు

**నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకు మరలా గ్రామసభలు**
**ఏ పైరవీలు అవసరంలేదు**
**26న నాలుగు పథకాలను ప్రారంభిస్తాం**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు గురించి ఎవరు అధైర్యపడవద్దు అని, నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకు మరలా గ్రామ సభలు నిర్వహిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మోటాపురం, కోర్లగూడెం, కోనాయిగుడెం, పైనంపల్లి, అప్పల నరసింహపురం, కోంగర, కట్టుకచారం, బుద్దారం గ్రామాలలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం నిర్వహించారు. తొలుత మోటాపురం గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావుతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఈ నెల 26న ప్రారంభించనున్నట్లు తెలిపారు. నిజమైనా అర్హులను ఎంపిక చేసేందుకు మరలా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తామని అన్నారు. నాలుగు పథకాలకు జాబితాలో పేర్లు రాకపోతే ఎవరు కూడా అధైర్యపడవద్దని అన్నారు. నాలుగు రోజులపాటు విడతల వారిగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామసభలలో దరఖాస్తులు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలు అందించటం జరుగుతుందని అన్నారు. పర్యటనలో భాగంగా కొంగర గ్రామం వద్ద నాట్లు వేసే కూలీల వద్ద ఆగి వారితో ముచ్చటించారు. అంతకు ముందు మోటాపురం గ్రామంలో మంత్రిని గజమాలతో కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు, ఆర్డీవో నరసింహారావు, స్పెషల్ ఆఫీసర్ రమేష్, సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంత రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్నవారందరికీ నిరంతర ప్రభుత్వ పథకాలు

**రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**
**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసిందన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికి రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పుచేర్పులన్నీ పూర్తిచేస్తామన్నారు. గతంలో మీసేవ, ప్రజావాణి సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్నవారందరికీ కార్డు ఇస్తామన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. 2014లో 90లక్షల రేషన్‌కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40వేల మందికి మాత్రమే రేషన్‌కార్డులు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుత ఈ ప్రభుత్వం 40లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమన్నారు. గతంలో ప్రజాపాలన సమయంలో దరఖాస్తుఫారం సరిగ్గా నింపకపోవడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్‌లు పాల్గొన్నారు.

**నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తాం**

**గంగాధర :** ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామసభల నిర్వహణలో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్‌లో ఏర్పాటు చేసిన గ్రామ సభకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు. నారాయణపూర్ రిజర్వాయర్‌ను సందర్శించారు. అనంతరం గ్రామ సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపూర్ ప్రాజెక్టును ఒక సంవత్సరంలోగా పూర్తిచేస్తామన్నారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరిచ్చిందన్నారు. ఈ ప్రభుత్వం తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రాజెక్టుల జాబితాలో నారాయణపూర్ రిజర్వాయర్‌ను చేరుస్తామని, ప్రాజెక్టు పూర్తిచేయడానికి అవసరమైన సుమారు రూ.70కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీళ్లు అందిస్తుందన్నారు. రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రేషన్‌కార్డు కోసం ఎందురుచూస్తున్న వారందరికీ రేషన్‌కార్డు అందుతుందని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా జనవరి మాసంలోనే నారాయణపూర్ జలాశయానికి ఎల్లంపల్లి నీరును విడుదల చేశామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు గతంలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిగణలోకి తీసుకున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అర్హులుగా ఉన్న వారి పేరు గ్రామ సభలో లేకపోతే అక్కడే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సిఇఒ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ నీరజ, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్..
# హామీలను నిలబెట్టుకోవాలి



బొమ్మగాని ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ గీతవృత్తిదారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను బొమ్మగాని ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతవృత్తిదారులకు ఇస్తున్న ఎక్స్‌గ్రేషియాను రూ.5లక్షల నుండి 10 లక్షలకు, వృత్తి పెన్షన్ రూ.4000, కార్పొరేషన్ రూ.500 కోట్ల నిధులు కేటాయించడంతో పాటు మెడికల్ బోర్డు విధానాన్ని రద్దు తదితర హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.జి. సాయిల్ గౌడ్ మాట్లాడుతూ గీత వృత్తి రక్షణకు, అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం సెంట్రల్ కోఆర్డినేటింగ్ సెక్రటరీ బొమ్మగాని నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వం స్కిల్డ్ యూనివర్శిటీ ఏర్పాటు చేయడం హర్షనీయమని, అందులో గీత వృత్తిదారులకు శిక్షణా ఉపాధి కల్పన కోసం కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. ఉపాధ్యక్షుడు కెవిఎల్ మాట్లాడుతూ మాజీ ఎంపి దివంతగత బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎల్ నాయకులు బత్తిని రాము తదితరులు పాల్గొన్నారు.



## ఎఐటియుసిలో చేరిన మెదక్ జిల్లా సివిల్ సప్లై హమాలీలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్‌ఎస్‌కెవి యూనియన్‌లోని పలువురు సివిల్ సప్లై హమాలీ కార్మికులు ఎఐటియుసిలో చేరారు. మెదక్ జిల్లాలోని అన్ని మండల పాయింట్లలోని సివిల్ సప్లయ్స్ హమాలీలు బిఆర్‌ఎస్‌కెవికి రాజీనామా చేసి ఎఐటియుసిలో చేరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో వీరందరికీ ఎఐటియుసి సివిల్ సప్లయ్స్ హమాలీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఎఐటియుసి కండువా కప్పి యూనియన్‌లో సాదరంగా ఆహ్వానించారు. డి.సాయిలు, కుమార్, టి.సాయిలు, ఎస్.అశోక్, పి.స్వామి, పి.చంద్రం, నాగరాజు, టి.ప్రకాష్, మహేందర్, ఆర్.మహేందర్, ఆర్.రమేష్, ఎన్.నాగరాజు తదితరులు ఎఐటియుసిలో చేరారు.



**ఈనెల 24 నుంచి రైతు సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా..**
## అధ్యయన కమిటీ పర్యటన : కెటిఆర్

**ప్రజాపక్ష/హైదరాబాద్ :** రైతు సమస్యలపై అధ్యయనం చేసేందుకు ఈనెల 24 నుంచి నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అధ్యయన కమిటీ పర్యటిస్తుందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు వెల్లడించారు. రుణమాఫీ, కరెంటు సరఫరా, సాగు పరిస్థితి, మద్దతు ధర, బోనస్, కొనుగోలు కేంద్రాల పనితీరు తదితర రైతాంగ సమస్యలను పరిశీలించి, ఆత్మహత్యలకు కారణాలను కూడా అధ్యయనం చేసి, సమగ్ర నివేదికను రూపొందిస్తామని, ఈ నివేదికను బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కెసిఆర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో 'అధ్యయన కమిటీ' తొలి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ ఆదిలాబాద్ బ్యాంకులో ఆత్మహత్య చేసుకున్న రైతు విషాద ఘటనే ఈ కమిటీ వేయడానికి కారణమన్నారు. రైతు ఆత్మహత్యలపై వేసిన తమ కమిటీ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని వివరించారు. రైతు డిక్లరేషన్ పేరుతో రాహుల్ గాంధీ నాయకత్వంలో వరంగల్ వేదికగా రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చిందన్నారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ దారుణంగా విఫలమైందని ఆరోపించారు. తమ హయాంలో 6.47లక్షల పైచిలుకు రేషన్ కార్డులను 'మీసేవ' కార్యాలయాల్లో అందజేశామని, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న పబ్లిసిటీ పిచ్చి తమకు లేదని అన్నారు. హోంమంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు పడకేశాయని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్షాలపైన అక్రమ కేసులను నమోదు చేయడం, సోషల్ మీడియా పోస్టులకు భయపడి అరెస్టుల చేసే తాపత్రయం సిఎం రేవంత్‌ది అని అన్నారు.

# జిసిసిల హబ్‌గా హైదరాబాద్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జిసిసి)కు దేశంలోనే హైదరాబాద్ హబ్‌గా మారిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. జిసిసిలను కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయబోమని, తెలంగాణలోని టైర్–2, టైర్–3 నగరాలు, పట్టణాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సాంకేతిక ఫలాలను మారుమూల పల్లెల్లో ఉన్న చివరి వ్యక్తి వరకు చేర్చడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. దావోస్‌లో బుధవారం సిఐఐ, సిడబ్ల్యుసి ఆధ్వర్యంలో జరిగిన బ్రేక్‌ఫాస్ట్ ఇంటరాక్షన్‌లో 'డ్రైవింగ్ ఇన్నోవేషన్ అండ్ టాలెంట్ ఇండియాస్ స్ట్రాటెజిక్ అడ్వాంటేజెస్ ఇన్ జిసిసి' అనే అంశంపై ఆయన కీలకోపన్యాసం చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్య మానవ వనరులు, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం అందుబాటులో 6 ఉన్నాయని, ప్రపంచ స్థాయి జీవన ప్రమాణాలున్నాయని, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చేవారికి సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇప్పటికే పలు ప్రముఖ సంస్థలు తమ జిసిసిలను ఇక్కడ నెలకొల్పాయని, మరికొన్ని ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నాయని వివరించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, బిఎఫ్ఎస్ఐ కన్సార్టియం, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు.

**ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్‌తో చారిత్రాత్మక భేటీ**
**మంత్రి శ్రీధర్‌బాబుకు దక్కిన అరుదైన గౌరవం**

ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) వ్యవస్థాపకుడు, ప్రపంచ ఆర్థిక విధానాలను ఆవిష్కరించిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్‌తో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు దావోస్‌లో నిర్వహించిన చారిత్రాత్మక సమావేశం తెలంగాణ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతున్న దశలో మరొక ముఖ్య ఘట్టంగా నిలిచింది. సమావేశంలో వారిద్దరూ భారత ఆవిష్కరణల రాజధానిగా ఎదగడంలో తెలంగాణ కీలకమైన పాత్రపై, కృత్రిమ మేధస్సు (ఎఐ), క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ సిటీస్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ప్రగతి, భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర, స్థిరమైన అభివృద్ధి, వనరుల సమతుల్యంతో కూడిన తెలంగాణ ఆర్థిక వ్యూహాలపై చర్చించారు. ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్ తెలంగాణ ప్రగతిని అత్యంత ప్రశంసనీయంగా అభివర్ణించారు. తెలంగాణ చూపుతున్న నైపుణ్యం ప్రపంచానికి ప్రేరణగా నిలుస్తుందని క్లాస్‌శ్వాబ్ అభినందించారు.

**రెండో రోజూ సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ..**
# ఐటి అధికారుల సోదాలు

**దర్శకుడు సుకుమార్ ఇంట్లో ఐటీ శాఖ అధికారుల తనిఖీలు**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రెండోరోజైన బుధవారం కూడా హైదరాబాద్‌లోని సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాలపై ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. 55 బృందాలుగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, కొండాపూర్‌లతో పాటు మరో నాలుగు ప్రాంతాల్లో రాత్రి వరకు కూడా సోదాలు జరుగుతునే ఉన్నాయి.

**'పుష్ప–2' సినిమా భారీ కలెక్షన్ల నేపథ్యంలో మేకర్స్ ఇళ్లతో పాటు డైరెక్టర్ ఇంటిపై ఐటీ రైడ్స్**

హైదరాబాద్‌లో రెండో రోజూ సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ శాఖ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇవాళ ప్రముఖ దర్శకుడు సుకుమార్ ఇంట్లో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయన నివాసంలో బుధవారం తెల్లవారుజామున ఐటీ అధికారులు సోదాలు చేశారు. మైత్రి మూవీ మేకర్స్ కార్యాలయం, నవీన్ ఎర్నేని, రవిశంకర్ నివాసాలు, మ్యాంగో సంస్థల యజమాని యరపతినేని రామ్ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేశారు. సంక్రాంతి నేపథ్యంలో వచ్చిన భారీ సినిమాల పెట్టుబడులు, ఆదాయంపైన ఆరా తీస్తున్న ఐటి అధికారులు, ఆయా సంస్థల బ్యాలెన్స్ షీట్స్‌ను ఐటి అధికారులు పరిశీలిస్తున్నారు. పుష్ప2 వసూళ్లకు తగ్గటుగా ఐటి చెల్లింపులు జరగలేదని అధికారులు నిర్ధారించినట్లు తెలిసింది. మైత్రి మూవీ మేకర్స్ బ్యాంక్ లావాదేవీలు కూడా పరిశీలిస్తున్నారు. ఈక్రమంలోనే దర్శకుడు సుకుమార్ ఇళ్లు, కార్యాలయాలపై కూడా దాడులు నిర్వహించారు. ఇటీవల విడుదలైన 'పుష్ప2' సినిమా భారీ కలెక్షన్ల నేపథ్యంలో ఈ మూవీ మేకర్స్ (మైత్రి మూవీ మేకర్స్) ఇళ్లపై నిన్నటి నుంచి రైడ్స్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ చిత్ర దర్శకుడు సుకుమార్ ఇంట్లోనూ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు ఇళ్లు, ఆఫీసులోనూ రెండో రోజు సోదాలు సత్యరంగయ్య ఫైనాన్స్, నిర్మాత అభిషేక్ అగర్వాల్‌తో పాటు ఇతర ఫైనాన్స్ కంపెనీలలోనూ ఐటీ శాఖ అధికారుల తనిఖీలు జరుగుతున్నాయి. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పలు పత్రాలను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు.

**అందరిపై ఐటి దాడులు..దిల్‌రాజు**

ఐటి సోదాలు తన ఒక్కడిపైనే కాదు..చిత్రపరిశ్రమ అంతా జరుగుతున్నాయని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డిసి) చైర్మన్ దిల్‌రాజు పేర్కొన్నారు. తనతో పాటు ఇతర సినీ నిర్మాతలపైన కూడా ఈ దాడులు చేస్తున్నారన్నారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు, ఆయన బంధువుల నివాసాలు, కార్యాలయాల్లో నిన్నటి నుంచి ఐటి సోదాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. పలువురు ఇతర నిర్మాతలపైనా ఐటీ దాడులు జరుగుతున్నాయి. అయితే మీడియాలో తన గురించే ప్రముఖంగా ప్రచారం జరుగుతుండడం పట్ల దిల్‌రాజు విచారం వ్యక్తం చేశారు. ఐటీ సోదాలు తన ఒక్కడిపైనే జరగడంలేదని, ఇండస్ట్రీ అంతా జరుగుతున్నాయని దిల్ రాజు స్పష్టం చేశారు. ఐటీ అధికారుల సోదాలు జరుగుతున్న సమయంలో దిల్ రాజు బాల్కనీలోకి రాగా.... ఐటీ దాడులు పూర్తయ్యాయా? అని మీడియా ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు దిల్ రాజు పైవిధంగా సమాధానమిచ్చారు. ఐటీ అధికారులు వాళ్ల డ్యూటీ వాళ్లు చేస్తున్నారు అని వ్యాఖ్యానించారు.

## యుజిసి ముసాయిదా మార్గదర్శకాలను
# వెనక్కి తీసుకోవాలి

ఎఐఎస్ఎఫ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విశ్వవిద్యాలయాల్లో వైస్ చాన్సలర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు, నిబంధనల మార్పుకు సంబంధించి ఇటీవల యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి ) జారీ చేసిన ముసాయిదా మార్గదర్శకాలు ఉన్నత విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శిపుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ఇవి స్పష్టంగా విద్యను అణగదొక్కే ప్రయత్నమని, ప్రతిష్టాత్మక సంస్థల అధికారంలో ఆర్ఎస్ఎస్ అనుకూల మూలకాల యొక్క పార్శ్వ ప్రవేశాన్ని సులభతరం చేస్తుందన్నారు. కొత్త ముసాయిదా మార్గదర్శకాల ప్రకారం ఎవరైనా పరిశ్రమ నిపుణులు, అలాగే ప్రభుత్వరంగాలకు చెందిన సీనియర్ నిపుణులను నేరుగా విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లుగా నియమించుకోవచ్చని, దీని ద్వారా బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థల నాణ్యతను ప్రమాణాలు పూర్తిగా పడగొట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ చర్యల ద్వారా విశ్వవిద్యాలయాలను ఫ్యాక్టరీలుగా నడిపించేవారు విద్యార్థులను కార్మికులుగా మార్చే వారి తొత్తులను నియమించుకునే అవకాశం కోసమే ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపాదిత ముసాయిదాతో రాష్ట్ర పరిధిలోని విశ్వవిద్యాలయం, డీమ్డ్ విశ్వవిద్యాలయాలకు తప్పనిసరిగా వర్తిస్తుందని, విసిల నియామకాలు ఛాన్సలర్లు (గవర్నర్ల) చేతుల్లోకి రానున్నాయని ఈ చర్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను లాక్కోవడమేనన్నారు. ఇది మన రాజ్యాంగం నిర్దేశించిన భారత సమాఖ్య నిర్మాణానికి పెద్ద ఆటంకంగా వారు పేర్కొన్నారు. విద్య అనేది ఉమ్మడి జాబితా కిందకు వచ్చే అంశం అని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర విశ్వవిద్యాలయాలపై నిబంధనలను బలవంతంగా యుజిసి అమలు చేయకూడదన్నారు. మరీ ముఖ్యంగా, మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎం.ఇ) లేదా మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎంటెక్)లో కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉన్న వ్యక్తులు అర్హత సాధించకుండానే అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయిగా నియమించుకోవడానికి అనుమతించే నిబంధనను యుజిసి ప్రవేశపెట్టడం అంటే విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడమేనని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేయాలని బిజెపి యోచిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను యుజిసి పరిగణనలోకి తీసుకోని ఈ ముసాయిదాను తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.


**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
మల్కాజ్‌గిరి సర్కిల్–28.

**NIT No. కొటేషన్ నెం.15/EE-28/SBZ/GHMC/2024-25**

**పని పేరు:** 10 హెచ్‌పి మోటార్లు మరియు ఇనుప రాడ్లు, ఎగ్జాస్టర్ ఇంధనం, 2'' రేడియం ఉన్న జాకెట్, సేఫ్టీ షూస్ (గమ్ షూ), రబ్బరు చేతి తొడుగులు-18'', సేఫ్టీ హెల్మెట్, సూపర్వైజర్, JOB. **పరిమాణం:** 1, **బిడ్ దాఖలుకు ప్రారంభ తేది & సమయం / బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ & సమయం:** 20.01.2025న ఉ.11.30గం.ల నుండి 23.01.2025న ఉ.11.30గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, 9154796465, 7331189186. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in లో చూడవచ్చు.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.28, జిహెచ్ఎంసి.**

**DIPR R.O. No. : 9504-PP/CL/ADVT/1/2024-25, Date: 22-01-2025**



తెలంగాణ ప్రభుత్వము
**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ :: వరంగల్ జిల్లా**

ఆర్.సి.నెం.C/294/2024 — టెండర్ ప్రకటన — తేది: 21-01-2025

2024-25 విద్యా సంవత్సరమునకుగాను వరంగల్ జిల్లాలోని (13) ప్రభుత్వ వెనుకబడిన తరగతుల ప్రీమెట్రిక్ మరియు కళాశాల వసతి గృహములకు సంబంధించిన మెటీరియల్స్ సరఫరా చేయుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది.

**టెండర్ వివరములు:-**

మెటీరియల్ సరఫరా చేయుటకు ఆసక్తి గలవారు రూ.5000/- **స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నక్కలగుట్ట, హన్మకొండ నందు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, వరంగల్** గారి పేరున డి.డి. రూపంలో చెల్లించి కావలసిన టెండర్ షెడ్యూల్ ఫారమును జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, వరంగల్ గారి కార్యాలయము, నందు తేది. 23-01-2025 నాడు ఉదయం 10.30 గంటల నుండి తేది: 30-01-2025 మధ్యాహ్నం 12.00 గంటల వరకు పొందవచ్చును.

పూర్తి చేసిన సీల్ టెండర్ ఫారములు తేది: 30-01-2025 మధ్యాహ్నం 03.00 గంటలలోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయము వరంగల్ జిల్లా లో ఏర్పాటు చేసిన సీల్ బాక్స్‌లో వేయగలరు. అట్టి టెండర్‌ను అదనపు కలెక్టర్ (రెవెన్యూ), వరంగల్ గారి కార్యాలయము నందు తేది: 30-01-2025 రోజున సాయంత్రం 05.00 గంటలకు తెరువబడును. గడువు తరువాత వచ్చిన టెండర్ ఫారములు స్వీకరించబడవు.

**గమనిక:** ఇట్టి టెండర్లను వాయిదా వేయుటకు గాని, రద్దుపరచుటకు గాని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)/ చైర్మన్, డి.పి.సి., వరంగల్ జిల్లా గారికి పూర్తి అధికారము కలదు.

**సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ)/ చైర్మన్, డి.పి.సి. వరంగల్ జిల్లా గారి తరఫున**

**DIPR R.O. No. : 9497-PP/CL/ADVT/1/2024-25, Date: 22-01-2025**

ప్రజాపక్షం
గురువారం, జనవరి 23

## ట్రంప్ పాలన భారత్‌కు మేలుచేస్తుందా?

అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ రెండవ పర్యాయం అధికారం చేబట్టటం ప్రపంచ దేశాలకు ఏ మాత్రం మేలు చేయకపోవచ్చు. ఎందుకంటే ఆయన మౌలిక విధానం 'అమెరికా ఫస్ట్', 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్'. కాబట్టి ఆయన పదవీ స్వీకారం అనంతరం రక్షణాత్మక విధానాలు ప్రకటించారు. అయితే అధ్యక్షుడు ట్రంప్ – భారత ప్రధాని నరేంద్రమోదీ మధ్య ప్రత్యేకమైన వ్యక్తిగత స్నేహంవల్ల ట్రంప్ అధికారంలోకి వస్తే మన దేశానికి మేలు జరుగుతుందని మన దేశంలోని మితవాదులు భావించారు. మన ప్రధానమంత్రి మోదీ ట్రంప్‌ను 'నా ప్రియమిత్రుడు' అని సంబోధిస్తారు కాబట్టి ఆయన అనుయాయి, అభిమాన దళాలు అలా భావించటంలో అతిశయం లేదు. అంతేగాక ట్రంప్ అధ్యక్షపాలన తొలి టరంలో అమెరికాలో 'హౌదీ మోదీ' సభలో ట్రంప్ పాల్గొన్నారు. ట్రంప్‌ను ఓటేసి మళ్లీ గెలిపించాలని అమెరికాలోని భారతీయ సంతతికి మోదీ విజ్ఞప్తి చేశారు. పరదేశం ఎన్నికల్లో ప్రమేయం పెట్టుకోరాదన్న ఔచిత్యాన్ని కూడా మోదీ విస్మరించి ట్రంప్‌ను అంతగా ఆలింగనం చేసుకున్నారు.

ట్రంప్ తన 'సుంకాల మనిషి' ప్రతిష్టకు అనుగుణంగా ప్రమాణ స్వీకారం వెంటనే ప్రకటించిన 'అమెరికా ఫస్ట్' చర్య ల్లో కెనడా, మెక్సికోలనుంచి దిగుమతులపై 25 శాతం సుంకం విధించాడు. చైనా నుంచి దిగుమతులపై 60శాతం, ఇతర దేశాలపై 20శాతం సుంకం విధిస్తానని అంతకుముందు ప్రకటనచేసిన ట్రంప్ ఎందుకనో ఆ అధ్యక్ష ప్రకటనను వాయిదా వేశారు. సుంకాల పెంపుదల దేశాల వరుసలో చైనా, ఇయు దేశాలు, భారత్ కూడా ఉన్నాయి. తమ దేశం నుంచి దిగుమతులపై భారత్ అధిక సుంకాలు విధిస్తుందన్న భావన ఆయనలో ఉంది. అందుకు ప్రతీకార చర్యలు తప్పవు.

> **సరళీకరణ విధానాల వాణిజ్య వ్యవస్థతో ప్రపంచ వాణిజ్యం అంతర్ సంబంధాలు ముడిపడినందున ట్రంప్ తీసుకునే ప్రతిఒక్క రక్షణాత్మక చర్య అన్ని దేశాలపై ప్రభావం చూపుతుంది. వ్యక్తిగత సంబంధాలతో దానికి నిమిత్తం లేదు.**

ట్రంప్ వెళ్లగొడతానంటున్న అక్రమ వలస ప్రజల్లో భారతీయులు కూడా పెద్దసంఖ్యలో ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న, పనిచేస్తున్న భారతీయులు 7,25,000 ఉన్నట్లు అంచనా. హెచ్ 1బి వంటి తాత్కాలిక వీసాలపై అనేక లక్షల మంది పనిచేస్తున్నారు. భారతీయులేకాదు, ఇతర అనధీకృత ఇమ్మిగ్రెంట్స్ అమెరికాలో వ్యవసాయం, భవన నిర్మాణం, రవాణా తదితర రంగాల్లో పనిచేస్తున్నారు. అందువల్ల ఇమ్మిగ్రెంట్స్‌పై వాగాడంబరానికి – ఆచరణకు సంబంధం ఉండకపోవచ్చు. భారతీయ ఆశాపరుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్న మరో అంశం పుట్టుకతో లభించే పౌరసత్వహక్కును రద్దు చేస్తానన్న ట్రంప్ ప్రకటన. 14వ రాజ్యాంగ సవరణ ద్వారా అమలులో ఉన్న హక్కును రద్దుచేసే అధికారం అధ్యక్షుడికి లేదని 24 డెమొక్రటిక్ రాష్ట్రాలు సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేశాయి. అలాగే హెచ్ 1బి వర్క్‌వీసాలు కూడా కుదింపుకు గురికావచ్చు.

భారత్‌నుండి ఫార్మాస్యూటికల్(అల్లోపతి మందులు)దిగుమతులపై అమెరికా స్క్రూటినీ పెంచనుంది. అమెరికా మార్కెట్‌కు జనరిక్ మందుల సరఫరాలో మన కంపెనీలది పెద్దవాటా. నియంత్రణలను కట్టుదిట్టం చేసినా, సుంకాలు పెంచినా మన ఔషధ పరిశ్రమకు నష్టమే.

ఆయిలు మరో సమస్య. రష్యా, ఇరాన్‌లనుంచి ఆయిలు కొనుగోలుపై ట్రంప్ ఆంక్షలు పెంచి తమదేశం నుంచి కొనాలని ఆదేశిస్తున్నాడు. ఇప్పటికే అమెరికా మన దేశానికి క్రూడ్ ఆయిలు ఎగుమతిలో ఐదవస్థానంలో ఉంది. రవాణా ఖర్చు తడిచిమోపెడవుతుంది. పారిస్ వాతావరణ ఒప్పందం నుండి అమెరికా ఉపసంహరణవల్ల పునరుత్పత్తి ఇంధనాల ఉత్పత్తికి పరికరాలు, టెక్నాలజీ సరఫరాపై సబ్సిడీ తగ్గి అది మన కార్యక్రమాన్ని నిరుత్సాహపరచవచ్చు. మన దేశంలో వ్యవసాయ సబ్సిడీలు, వాణిజ్య విధానాలపై అమెరికా విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఇప్పుడు ఒత్తిడి పెరగవచ్చు. సరళీకరణ విధానాల వాణిజ్య వ్యవస్థతో ప్రపంచ వాణిజ్యం అంతర్ సంబంధాలు ముడిపడినందున ట్రంప్ తీసుకునే ప్రతిఒక్క రక్షణాత్మక చర్య అన్ని దేశాలపై ప్రభావం చూపుతుంది. వ్యక్తిగత సంబంధాలతో దానికి నిమిత్తం లేదు. దక్షిణ భూగోళ దేశాలు ఒక్కటిగా ప్రయాణించగలిగినపుడే కొంత వెసులుబాటు, అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్‌కు ప్రత్యామ్నాయ ఏర్పాటు గూర్చి ఆలోచించాలని బ్రిక్స్ దేశాల శిఖరాగ్రసభ నిర్ణయించగా, అటువంటివి సహించబోమని ట్రంప్ గుడ్లురుముతున్నారు. కాబట్టి ట్రంప్ 2.0 పాలన ప్రపంచంలో ఎటువంటి ప్రకంపనలు సృష్టిస్తుందో వేచి చూడాల్సిందే!

# అంబేద్కర్ ఆరాధనలో పోటాపోటీ

**శశి థరూర్**
*లోక్‌సభ సభ్యుడు, 'అంబేద్కర్ : ఏ లైఫ్' పుస్తకరచయిత*

ఇటీవల పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను లోకువ చేస్తూ కేంద్ర హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమవడం, దానిపై కాంగ్రెస్, బిజెపి ఎంపిలు సభ వెలుపల నిర్వహించిన నిరసన ప్రదర్శన సందర్భంగా అసాధారణ రీతిలో ద్వంద్వ యుద్ధాలు చేసుకోవడం, అంబేద్కర్ పోస్టర్‌లు పట్టుకొని 'జై భీమ్!' అంటూ గట్టిగా నినదించడం వంటి అత్యంత తాజా పరిణామాలు చూస్తుంటే మరణించిన తరువాత ఔన్నత్యం పెరిగిన భారత రాజకీయ ప్రముఖుడు అంబేద్కర్ అని అత్యంత నాటకీయంగా ధృవపడింది.

అత్యంత ఆరాధనీయ భారతీయులలో ఆయన ఒకరు. ఆయన జన్మదినం సందర్భంగా ఆయనను అభిమానులు కొలుస్తుంటారు. భారతదేశ వ్యాప్తంగా మహాత్మాగాంధీ తరువాత అత్యధిక విగ్రహాలు కలిగిన రెండవ వ్యక్తి అంబేద్కర్. ప్రతి గ్రామం, ప్రతి కూడలిలో బట్టతలతో కూడిన ఒక దృఢమైన వ్యక్తి సూటు, టై ధరించి, రాజ్యాంగాన్ని స్ఫురించేలా పుస్తకాన్ని చేబూని మనకు కనబడతాడు. 1990లో మరణానంతరం దేశ అత్యున్నత పురస్కారం 'భారత రత్న'ను ఆయనకు ప్రకటించినప్పుడు, ఆ పురస్కారం లభించడానికి ఇంత కాలం పట్టిందనే ఏకైక విమర్శ మాత్రమే వినిపించింది.

నేడు వామపక్షాలు, మితవాద బిజెపి, మధ్యేవాద కాంగ్రెస్, సిద్ధాంతరహిత ఆమ్ ఆద్మీ పార్టీ, అందరూ అంబేద్కర్ పట్ల తమ ఆరాధనను చాటుకుంటున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆయనకు దక్కిన మూర్తిమత్వ హోదాకు ఉదాహరణ. సామాజిక శాస్త్రవేత్త బద్రీ నారాయణ్ పేర్కొన్నట్లుగా ''ఒకవేళ బాబాసాహెబ్ అంబేద్కర్ బతికి ఉన్నట్లయితే, పూర్తి భిన్నమైన సిద్ధాంతాలు కలిగిన రాజకీయ పార్టీలు ఆయన వ్యక్తిత్వంతో అనుబంధం కోసం పోటీ పడడాన్ని చూసి తప్పకుండా అమితాశ్చర్య పడుతుండవచ్చు.''

నిజానికి అంబేద్కర్ జీవితం, చేసిన కృషిని ప్రజల మదిలో మరింత ఎక్కువగా నింపే విధంగా మునుపెన్నడూ లేనట్లుగా పునరావిష్కరణం, పునః ప్రతిష్టించడం జరిగింది. గతంలో కంటే ఎక్కువగా దళితులలో రాజకీయ చైతన్య పెరగడం, ఓటర్లలో 16.6 శాతంగా ఉన్న దళిత ఓటర్లను ఆకట్టుకునేందుకు రాజకీయ పార్టీలు అంబేద్కర్ స్వప్నాన్ని సాకారం చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించడమే ఇందుకు కారణమని నారాయణ్ పేర్కొన్నారు.

అంబేద్కర్ అగ్ర కుల వ్యవస్థను ఎంత నిర్ద్వంద్వంగా విమర్శించారంటే, ఆయనను సముచితంగా గౌరవించడం ద్వారానే వ్యతిరేకతను తగ్గించుకోవడం ఉత్తమమని వారు భావిస్తున్నారంటూ యువ దళిత రచయిత యాషికా దత్ వాదిస్తున్నారు. ఆయన సాహసోపేత ఆలోచనలకు అనుగుణంగా పని చేయకుండానే పార్టీలు దళిత ఓట్లు కోరుకుంటున్నాయి.

ఇది భారతదేశంలో అంబేద్కర్ పట్ల నూతన ఆధిపత్య హిందుత్వ ఉద్యమం అనుసరిస్తున్న వైఖరిలోనూ స్పష్టమవుతుంది. హిందూ వాదం పట్ల ఆయన చేసిన ఘాటు వ్యాఖ్యలు, దళితుల సమీకరణ కారణంగా తొలుత ఆయనను తిరస్కరించారు. ఎందుకంటే ఆయన విమర్శలన్నీ హిందువుల ఐక్యత నొక్కిచెప్పే ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగానే ఉండేవి. అయితే, ఆయన ఇస్లాం లేదా క్రైస్తవానికి బదులుగా భారతీయ మూలాలు కలిగి ఉన్న బౌద్ధమతంలోకి మారటాన్ని ఎంపిక చేసుకోవడంతో వారు కొంత ఊరట చెందారు. దీంతో ఆయన మరణించిన తరువాత ఆయనను గౌరవిస్తూ మాట్లాడడం ప్రారంభించారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన ఇద్దరు ప్రముఖ సిద్ధాంతకర్తలు దత్తోపంత్ తేంగడి, కృష్ణ గోపాల్‌లు అంబేద్కర్‌పై పుస్తకాలు కూడా రచించారు. ఆర్‌ఎస్‌ఎస్ 1990లో అంబేద్కర్ శతజయంతి ఉత్సవాలను కూడా నిర్వహించింది. హిందూ సమాజంలో సంస్కరణలు తీసుకువచ్చారని, అందులోని వివక్షాపూరిత ఆచారాలు, అన్యాయాలను తొలగించేందుకు కృషి చేశారని శ్లాఘించింది కూడా.



ఆయన 125వ జయంతి నాటికి బిజెపి పూర్తిగా ఉత్సవ వాతావరణంలోకి వెళ్ళిపోయింది. ఆయనను సముచితంగా గౌరవిస్తున్నట్లు చెప్పుకునేందుకు వేగంగా అడుగులు వేస్తూ, ప్రధాన మంత్రి మోదీ పదేపదే అంబేద్కర్ ఉపన్యాసాలు ఉటంకించడం, బిజెపి బడా నేతలు స్థానిక అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రతి ఏటా హాజరుకావడం వంటి చర్యలకు పూనుకున్నారు. ఇటీవల కాలంలో బిజెపి ఏకంగా అంబేద్కర్ జన్మదినాన్ని 'సామాజిక న్యాయ వారోత్సవం'గా పొడిగించి నిర్వహించడం ప్రారంభించింది.

భారతదేశంలోని అనేక ప్రభుత్వ సంస్థలకు ఆయన పేరు పెట్టి గౌరవించింది. అందులో నాగ్‌పూర్‌లోని బాబాసాహెబ్ అంబేద్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం, జలంధర్‌లోని బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీలో అంబేద్కర్ యూనివర్సిటీ (జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీకీ ఆయన పేరుతో పునఃనామకరణం చేసి ఆయన పేరుతో రెండవ యూనివర్సిటీ ఆలోచన కూడా ఉంది) వంటి వైవిధ్య సంస్థలు ఉన్నాయి.

దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలు విస్తరించడమే కాకుండా, అంబేద్కర్‌ను స్తుతించే పేరుతో వాటిని మరింత భారీగా, గౌరవప్రదంగా, చట్టబద్ధంగా, శరవేగంగా ఏర్పాటు చేస్తున్నారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో 2022 ఏప్రిల్ లో 'స్టాచ్యూ ఆఫ్ నాలెడ్జ్' పేరుతో ఆయన 70 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కూడా హుస్సేన్‌సాగర్ సమీపంలోని ఎన్‌టిఆర్ గార్డెన్ పక్కన 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. మహారాష్ట్ర ఈ విషయంలో వెనకబడలేదు. ఆయన సొంతూరు ముంబైలో రూ.1000కోట్లతో 400 అడుగులతో, 50అంతస్తుల ఎత్తు, 80 టన్నుల బరువుతో, కాంస్యం, ఉక్కుతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహానికి శ్రీకారం చుట్టింది.

2022 మే లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి కోనసీమ జిల్లా పేరును అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మార్చింది. అలాగే విజయవాడలో 150 అడుగుల కాంస్య విగ్రహం నెలకొల్పింది. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక నగరానికి మొత్తం అంబేద్కర్ పేరు పెట్టే తదుపరి చర్య ఎంత దూరంలో లేదు.

భారతదేశంలో మరణించిన తరువాత గౌరవించబడుతున్న రాజకీయ నాయకుడు అంబేద్కర్.. ఎన్నికల్లో గెలుపుకంటే ఎక్కువగా ఓటమి చవిచూడడం, ఆయన ఏర్పాటు చేసిన పార్టీలు తనలాగా జాతి ప్రతిధ్వనిని సాధించటంలో విఫలమవడం వంటి విషయాలు వింటే అది నమ్మశక్యం కాదేమో! కాబట్టి అంబేద్కర్‌ను గౌరవించడంలో నిజంగానే ఆయన ఆలోచనలు, ఆశయాల పట్ల ఏ మేరకు నిజాయితీ ఉందీ లేక ఆ ఆరాధన రాజకీయ లబ్ధి కోసం సంకేతాత్మకమేనా అనేది చర్చనీయాంశమే.

అంబేద్కర్‌ను ''నేడు సామాన్య భారతీయులకు అత్యంత అర్థవంతమైన రాజ్యాంగ వ్యవస్థ నిర్మాతగా'' చరిత్రకారుడు సునీల్ ఖిల్నాని పరిగణిస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 1994లో ఏర్పాటైన అంబేద్కర్ రైట్ స్టూడెంట్స్ అసోసియేషన్, జెఎన్‌యులో బిర్సా–అంబేద్కర్–పూలే స్టూడెంట్స్ అసోసియేషన్, ఐఐటి మద్రాస్‌లో అంబేద్కర్ – పెరియార్ స్టడీ సర్కిల్ వంటి విద్యార్థి సంఘాలు క్యాంపస్‌లలో అంబేద్కర్ ఆలోచనలను ప్రచారం చేయటానికి సహాయపడుతున్నాయి. విద్యార్థి సంఘ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. అంబేద్కర్ ఆలోచన వైపు కొత్తవారిని ఆకట్టుకుంటున్నాయి.

''ఎంత కాలం జీవించాం అనే కంటే ఎంత గొప్పగా జీవించామనేది ముఖ్యం'' అని అంబేద్కర్ ఒకసారి పేర్కొన్నారు. అరవై ఐదు సంవత్సరాలు అనేది దీర్ఘకాల జీవితమేమీ కాదు. కానీ, అది గొప్పదైనదని అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. 'అత్యంత గొప్ప భారతీయుడు' అనే అంశంపై 2012లో రెండు టివి ఛానల్స్ నిర్వహించిన సర్వేలో 2 కోట్ల మందికి పైగా ఓటు వేశారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్‌ల కంటే అంబేద్కర్‌కు అత్యధిక ఓట్లు లభించాయి.

ఆయన వ్యతిరేకించిన కాంగ్రెస్ మొదలు, ఆయనను విమర్శించిన హిందూత్వ యోధుల వరకు భారతదేశంలో ప్రతి రాజకీయ పార్టీ నేడు ఆయన పట్ల ప్రశంసాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఆయన ఎవరూ సవాలు చేయడానికి వీలులేని అరుదైన సర్వఆరాధ్య మందిరంలోకి ప్రవేశించారు. మరణించిన ఏడు దశాబ్దాల తరువాత అంబేద్కర్ నేడు నిలువెత్తు మనిషిని మించిన మూర్తిగా వెలుగొందుతున్నారు. ఆయన ఎదుగుదల కొనసాగుతూనే ఉంటుంది.

*(అభిప్రాయాలు రచయిత వ్యక్తిగతం)*
*(ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యంతో.. )*

## అరుదైన రక్తవర్గం 'బాంబే బ్లడ్ గ్రూప్'

శస్త్రచికిత్స సమయంలో, రోడ్డు ప్రమాదాల బారిన పడినపుడు, అగ్నిప్రమాదాలు సంభవించినపుడు రక్తదానం యొక్క ఆవశ్యకత ఏర్పడుతుంది. సాధారణంగా ప్రజలందరికీ A,B,AB,O రక్త వర్గాలపై అవగాహన ఉంటుంది. ఈ గ్రూపు కలిగిన వ్యక్తులు మన సమాజంలో ఉండి రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉంటా రు. వివిధ బ్లడ్ బ్యాంకుల్లో కూడా రక్తం లభిస్తుంది. కానీ అరుదైన రక్తవర్గం బాంబే బ్లడ్ గ్రూప్ గురించి ప్రజలలో అవగాహన చాలా తక్కువగా ఉంది. ప్రతి పదివేలమందిలో ఒక్కరికి మాత్రమే ఉండే ఈ అరుదైన రక్తవర్గంపై అవగాహన ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

బాంబే బ్లడ్ గ్రూప్ స్పెషల్ బ్లడ్ గ్రూప్. దీనిలో H యాంటిజెన్, యాంటీH యాంటీబాడీలు ఉండవు. ఇవి సాధారణంగా ఇతర బ్లడ్ గ్రూపుల్లో ఉంటాయి. ఫలితంగా బ్లడ్ టైపింగ్ సమయంలో H యాంటిజెన్ లేకపోవడం వల్ల ఇది O బ్లడ్ గ్రూప్‌ను అనుకరిస్తుంది. అయితే క్రాస్‌మ్యాచింగ్ సమయంలో O గ్రూపు తో ఇన్ కంపాటబిలిటీ చూపుతుంది. ఈ బ్లడ్ గ్రూపు కన్ఫర్మేషన్ కోసం సీరం లేదా రివర్స్ గ్రూపింగ్ అవసరం. బాంబే బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తులు అదే బ్లడ్ గ్రూపు ఉన్న దాతల నుంచి సురక్షితంగా రక్తాన్ని పొందవచ్చని డాక్టర్లు గుర్తించారు. బాంబే బ్లడ్ గ్రూప్‌ను మొట్టమొదట 1952లో బెండే కనుగొన్నాడు. భారతదేశంలోని ముంబై (గతంలో బొంబాయి)లో కనుగొన్నారు. అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది చాలా అరుదైన ఫినోటైప్, మానవ జనాభాలో కేవలం 0.0004% మాత్రమే ఉంటుంది. సాధారణంగా రక్తం అవసరమైతే బ్లడ్ బ్యాంకులను సంప్రదిస్తారు. లేదా చుట్టుపక్కల ఎవరైనా డోనర్ ఉంటే వారి నుంచి తీసుకుంటారు. కానీ 'బాంబే' బ్లడ్ గ్రూప్ విషయంలో మాత్రం కష్టం. ఎందుకంటే భారతదేశంలో సుమారు 10వేల మందిలో ఒకరు మాత్రమే ఈ బ్లడ్ గ్రూప్ కలిగినవారు ఉన్నారట. 'ఈ గ్రూప్ వాళ్లను వెతకడం చాలా కష్టం. సాధారణ పరీక్షల వల్ల బాంబే బ్లడ్ గ్రూప్ గురించి తెలుసుకోలేం. అందుకే చాలామందికి తమది బాంబే బ్లడ్ గ్రూప్ అని తెలీదు. రక్తం ఎక్కిస్తున్న సమయంలో 'ఒ' బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కానప్పుడే వారికి బ్లడ్ గ్రూప్ తెలుస్తుంది.

బాంబే బ్లడ్ గ్రూప్ మిగతా బ్లడ్ గ్రూపులకంటే భిన్నంగా ఉండడానికి ప్రత్యేక కారణం ఉంది. మన రక్తంలో ఉండే ఎర్ర రక్తకణాల్లో కొన్ని షుగర్ మాలిక్యూల్స్ ఉంటాయి. ఎవరి బ్లడ్ గ్రూప్ ఏదో అవే నిర్ధారిస్తాయి. ఈ మాలిక్యూల్స్ నుంచి 'కేపిటల్ హెచ్ యాంటీజన్' తయారవుతుంది. దానివల్ల మిగతా యాంటిజెన్ ఎ, బి తయారయ్యి బ్లడ్ గ్రూప్ ఏర్పడుతుంది. బాంబే బ్లడ్ గ్రూప్ వారిలో షుగర్ మాలిక్యూల్స్ తయారు కాలేవు. అందుకే అందులో 'కేపిటల్ హెచ్ యాంటిజెన్' ఉండదు. అది ఎలాంటి బ్లడ్ గ్రూపులోకి రాదు. కానీ, ఆ రక్తం ఉన్న వారి ప్లాస్మాలో యాంటీబాడీ ఎ, బి, హెచ్‌లు ఉంటాయి. ఈ బ్లడ్ గ్రూపు ఉన్న వారి జీవితం పూర్తిగా మామూలుగా ఉంటుంది. రక్తం అవసరమైన వారు www.bombay blood group.org వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి దాతల వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే అరుదైన రక్తవర్గం పట్ల ప్రజలలో అవగాహన కల్పించుట కు ప్రభుత్వం విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో, అంగన్‌వాడి కార్యకర్తల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల ద్వారా అవగాహన కల్పించాలి. పాఠశాలల్లోవిద్యార్థులకు అవగాహన కల్పించుటకు సెమినార్లు నిర్వహించాలి.

**సుధాకర్.ఎ.వి,**
9000674747

## ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా యుజిసి ముసాయిదా

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల ఎంపిక మరియు నియామకానికి సంబంధించిన నిబంధన 2010ని సవరించడాని కి యుజిసి ప్రయత్నించింది, ఇది ఎంపిక ప్రాంతాన్ని విస్తృతం చేస్తుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం, ప్రొఫెసర్‌గా కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉన్న విద్యావేత్త ల నుండి మాత్రమే వైస్ ఛాన్సలర్‌ను ఎంపిక చేయవచ్చు. ఈ సవరణ ద్వారా, పరిశ్రమ, ప్రజా పరిపాలన లేదా ప్రజా విధానంలో 10 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న నిపుణులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని యుజిసి ప్రకటించింది. నెట్/స్లెట్‌తో అర్హత సాధించిన సబ్జెక్టులలో బోధనా వృత్తిని కొనసాగించడానికి వీలు కల్పించడం, వారి మునుపటి డిగ్రీలకు భిన్నంగా ఉన్నప్పటికీ, పిహెచ్‌డి స్పెషలైజేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ముసాయిదా పూర్తిగా యూనివర్సిటీలను కేంద్రీకరించడానికి, ప్రయివేటీకరణకు మరో ప్రయత్నంగా మాత్రమే కనిపిస్తోంది. ఈ ప్రతిపాదనలు విద్యలో రాష్ట్రాల హక్కులను, నిర్ణయాధికారాన్ని బలహీనపరుస్తాయి. ఇవి మొత్తంగా ఫెడరల్ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగ మూలసూత్రాలను బలహీన పరుస్తున్నాయి. 'ఈ మార్గదర్శకా లు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను స్పష్టంగా ఉల్లంఘించేవి, విశ్వవిద్యాలయాలకు స్వయంప్రతిపత్తి చాలా విస్తృతమై న పరిణామాలను కలిగిస్తాయి. న్యూఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తెలంగాణ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అధికారాన్ని కేంద్రీకరించడానికి మన దేశ సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బతీసే ఈ ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడటం చాలా ముఖ్యం. ఇప్పటికే తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశాయి. మన దగ్గర కూడా మేధావులు, విద్యావేత్తలు యుజిసి నిబంధనలకు వ్యతిరేకంగా నడుం బిగించాలి. అన్ని రాష్ట్రాలు ఒకే విధమైన వైఖరిని తీసుకోవడం చాలా అవసరం అని బిజెపియేతర పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు గ్రహించాలని, వారి అసెంబ్లీలలో తీర్మానాన్ని ఆమోదించడాన్ని పరిశీలించాలని స్టాలిన్ అభ్యర్థించారు. ముసాయిదా నిబంధనలలోని అనేక నిబంధనలు రాష్ట్ర విద్యా వ్యవస్థ విధానాలకు విరుద్ధంగా ఉన్నాయి. యుజి మరియు పిజి అడ్మిషన్లకు ప్రవేశ పరీక్షల నిర్వహణ, నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ (ఆర్ట్స్/సైన్స్) డిగ్రీ ఉన్న విద్యార్థులు ఎంటెక్, ఎంఇ ప్రోగ్రామ్‌లను 'ఆందోళన కలిగించేవి'గా అభివర్ణించడం, విద్యయేతర వ్యక్తులను వైస్‌ఛాన్సలర్లుగా నియమించడం, రాష్ట్ర ప్రభుత్వాలను వైస్‌ఛాన్సలర్ల శోధన కమిటీల నుంచి మినహాయించడం వంటి ముఖ్యమైన అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముసాయిదా నిబంధనలోని ఇటువంటి అనేక నిబంధనలు రాష్ట్ర విశ్వవిద్యాలయాల విద్యా సమగ్రత, స్వయంప్రతిపత్తి సమగ్ర అభివృద్ధికి తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటాయి. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమితులు కావాలంటే ప్రొఫెసర్‌గా లేదా కీలకమైన పరిశోధనలో లేదా అకడమిక్ అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో కనీసం పది సంవత్సరాల పాటు పనిచేసి ఉండాలి.




అయితే తాజా గా విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం పరిశ్రమలలో, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో, ప్రభుత్వ లేదా ప్రభుత్వరంగ సంస్థలలో కనీసం పది సంవత్సరాల సీనియర్ స్థాయి అనుభవం గడించి ఉంటే సరిపోతుంది. ముసాయిదాలో రిజర్వేషన్లను మరిచారు. ఇది ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుంది. అలాగే ఉపాధ్యాయులకు నిర్దిష్ట బోధన సమయం ప్రస్తావించలేదు. 'నెట్' అవసరం లేకుండా 'మాస్టర్స్ డిగ్రీ' ఉంటే చాలు అనే విషయమైతే జీర్ణించుకోవడానికి కష్టంగా ఉంటుంది. 55 శాతం మార్కులతో మాస్టర్స్ సాధించిన వారిని యుజిసి–నెట్‌లో అర్హత సాధించకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నేరుగా నియమించుకోవచ్చని పేర్కొన్నారు. యుజిసి చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థ. ఇది ఉన్నత విద్యా ప్రమాణాలు, సమన్వ యం, నిర్ణయం, నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తుంది. విశ్వవిద్యాలయాలకు డిగ్రీ కళాశాలలో బోధించే అధ్యాపకుల అర్హతలు ఏమి ఉండాలో నిర్ణయిస్తుంది. స్వతంత్ర సంస్థగా ఉండాల్సిన యుజిసిని కేంద్రం తన సొంత ఎజెండా అమలుపరచేందుకు పావులా ఆడుకుంటోంది. కరిక్యులమ్, బోధనాపరమైన అంశాలలో రాష్ట్రాల నియంత్రణ చాలా ముఖ్యమైనది. రాష్ట్ర ఆర్థిక, సామాజిక స్థితిగతుల నేపథ్యానికి అనుగుణం గా విద్యావిధానాన్ని రూపొందించుకోవాలి. కానీ ఉమ్మ డి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం ఒక్కొక్కటిగా తన అధీనంలోకి తీసుకుంటూ రాష్ట్రా ల్లో తన విధానాలను బలవంతం గా రుద్దుతోంది. విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యా య సంఘాలు, పౌర ప్రజా సంఘాలు, మేధావు లు, ఎన్డీయే అధికారంలో ఉన్న రాష్ట్రాలలో అధికార, ప్రతిపక్ష ప్రభుత్వాలు దీనిపై నోరు మెదపాలి.

**డా. ముచ్చుకోట సురేష్ బాబు,**
9989988912

## నేతాజీ జీవితం యువభారతానికి దిక్సూచి

పరమ దేశభక్తుడు, అపరమేధావి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆకర్షణీయ నేత, ధైర్యశాలి, దార్శనికుడు, నిర్భయ విప్లవకారు డు, స్ఫూర్తి ప్రదాత అయిన నేతాజీ సుభాస్ చంద్రబోస్ భారత స్వతంత్ర పోరాటంలో తనదైన మార్గంలో నడిచి, లక్షల మందిని నడిపించగలిగారు. తన అనుచరులు, అభిమానులు ప్రేమానురాగాలతో 'నేతాజీ'గా పిలుచుకునే సుభాస్ చంద్రబోస్ ఒడిసా, కటక్‌లో జానకీనాథ్ ప్రభావతి దేవి సంపన్న దంపతులకు 23 జనవరి 1897 న జన్మించారు. బాల్యం నుంచే అత్యంత చురుకైన విద్యార్థి గా చదువులు ప్రారంభించి కలకత్తా యూనివర్సిటీ, ఇంగ్లాండ్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీల్లో ఉన్నత చదువులు పూర్తిచేసి ప్రతిష్టాత్మక భారత సివిల్ సర్వీసుకు ఎంపికై ఉద్యోగం ప్రారంభించారు.



**సాయుధ పోరాటంతోనే స్వాతంత్ర్యం:** దేశంలో స్వతంత్ర పోరాటాలు ఉధృతం అయిన సమయంలో తన ఉద్యోగాన్ని వదిలి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి పోరాటంలో చురుకుగా పాల్గొనడం మొదలు పెట్టి 1938–39లో భారత జాతీ య కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవ లు అందిస్తూ, గాంధీతో విభేధాల కారణంగా ఆ పదవిని వదిలారు. 1939లో 'ఫార్వర్డ్ బ్లాక్' పార్టీకి ఊపిరి పోశారు. 2వ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ, జపాన్‌ల సహకారం తీసుకొని తనదైన శైలిలో స్వతంత్ర పోరాటం చేయాలని పథకం వేశారు. బ్రిటీష్ వలస పాలనకు చరమగీతం పాడడానికి సాయుధ పోరాటమే ఉత్తమ మార్గమని భావించి ఐక్యత, నమ్మకం, త్యాగం అనే నినాదం తో తనదైన భారత జాతీయ ఆర్మీ (ఆజాద్ హింద్ ఫౌజ్)ని ఏర్పాటు చేసి పోరాటం కొనసాగించారు.

**పరాక్రమ దివస్–2025:** భారత ప్రభుత్వం 2021లో తీసుకున్న తీర్మానం ప్రకారం నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా ప్రతి ఏటా 23 జనవరిన పాటించడం ప్రారంభించారు. 'జై హింద్' అనే అత్యంత ప్రేరణాత్మక నినాదాన్ని అందించిన నేతాజీ సుభాస్ చంద్రబోస్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ 'మీరు రక్తం ఇవ్వండి, నేను స్వాతంత్ర్యం ఇస్తాను' అన్న పిలుపు విశేషంగా పేర్కొనాలి. నేడు మనం జరుపుకుంటున్న 128వ నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొంటూ ఆయుధ జీవితం నుంచి దేశభక్తి, ధైర్య సాహసాలు, స్వయం సమృద్ధి, ఉత్తేజిత నాయకత్వాలను నేటి పౌరసమాజం జీర్ణించుకోవాలసి ఉంది. థాయ్‌లాండ్ సమీపంలో విమానం కూలిన ఘటనలో 08 ఆగస్టు 1945న నేతాజీ మరణించారని ప్రకటనలు చేసినప్పటికీ ఆయన మరణ రహస్యం నేటికీ వివాదస్పదంగానే మిగిలి పోయింది. నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి రోజున విద్యాలయాల్లో నేతాజీ జీవిత విశేషాలతో కూడిన పోటీలు, కవాతులు, సామూహిక కార్యక్రమాలు, కార్యశాలలు, ఉపన్యాసాలు, పోస్టర్ పోటీలు, ఫోటో ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కవితా పఠనాలు, సామాజిక మాధ్యమ ప్రచారాలు లాంటి అనేక వేడుకలను నిర్వహించవచ్చు.

నేతాజీ సుభాస్ చంద్రబోస్ 128వ జయంతి సాక్షిగా వారి త్యాగమయ జీవితం నుంచి చక్కటి పాఠం నేర్చుకొని, వారు చూపిన మార్గంలో దేశ భక్తితో భరతమాత సమగ్రాభివృద్ధికి బాటలు వేయాలని తీర్మానించుకుందాం, వారికి ఘన నివాళులు అర్పిద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

## బడుగులకోసం శ్రమించిన చెప్యాల ప్రభాకర్



అంబేద్కరిజం, బుద్ధిజం, మార్క్సిజం సంపూర్ణంగా అధ్యయనం చేసాడు. 'తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది' అనే నినాదా లు, ఎర్ర జెండాల రెపరెపలు ఆకాశాన్ని ఎరుపెక్కిస్తున్న సమయంలో, 20సంవత్సరాల యువకుడు యువకులంతా వెలుతున్న ఆ దారితో గొడవ, పేచి లేకుండానే దళిత, బహుజన జెండాను భుజాన వేసుకొని అంబేద్కరిజం, బుద్ధిజంపై ఉపాన్యాసాలు ఇస్తూ కాన్షీరాం నీల్ జెండాతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని ప్రచారం చేస్తూ దాదాపు 40 సం.ల జీవితం అంటే మరణం చివరివరకు అలుపెరుగకుండా నమ్మిన సిద్ధాంతం కోసమే పనిచేసాడు. భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామా ల్లో అంబేద్కర్ విగ్రహాలు నెలకొల్పడానికి అవిశ్రాంతంగా కృషిచేసాడు. ఎక్కడ ఘర్షణ తలెత్తినా వెంటనే అక్కడకు వెళ్ళి రెండు వర్గాల మధ్య ఘర్షణను నివారించి స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పేవాడు. బ్రాహ్మణిజాన్ని ఎంతగా వ్యతిరేకించేవాడో బ్రాహ్మణులతో అంత స్నేహం గా ఉండేవాడు. అగ్రకులాధిపత్యాన్ని ఎంతగా వ్యతిరేకించేవాడో అన్నిరకాల అగ్రకుల పెద్దలతో అంత స్నేహం గా ఉండడం అతనికే సాధ్యం. హుస్నాబాద్, భీమదేవరపల్లి, హుజురాబాద్, సిరిసిల్ల, జగిత్యాల ముఖ్యంగా పాత కరీంనగర్‌జిల్లా అంత కలెదిరిగి బహుజన్ సమాజ్ పార్టీ పాత కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి దాన్ని విస్తృతం చేసి 1999 అసెంబ్లీ ఎన్నికల్లో ఎం.ఎల్.ఏగా పోటీచేసే స్థాయికి ఎదిగాడు. కరువు మండలమైన భీమదేవరపల్లి మండల మెట్టప్రాంత రైతాం గ ప్రధాన సమస్యలైన వరద కాలువ, త్రాగునీరు సాధనకై బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) ఆధ్వర్యంలో బహుజన చైతన్య పాదయాత్రను కాన్షీరాం జన్మదినమైన 15.3.2005 రోజున కన్నారం గ్రామంలో మండలంలోని అన్ని గ్రామాలలో బహిరంగ సభలు నిర్వహిస్తూ నాలాంటి వాళ్ళందరిని పిలిచి ఆ సభలలో మాట్లాడిస్తూ అంబేద్కర్ జన్మదినమైన 14.4.2005 రోజున ములుకనూర్‌లో ముగించి తను ఎటువైపో బహిర్గతం చేసాడు. భీమదేవరపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో నిరుపేద మాదిగ కుటుంబంలో జన్మించిన చెప్యాల ప్రభాకర్ జ్యోతిని ఇష్టపడి వివాహం చేసుకున్నాడు. తన ఇద్దరు అమ్మాయిలలో పెద్దమ్మాయికి తనకిష్టమైన మాయావతి అని, రెండో అమ్మాయికి వింధ్యావతి అని పేర్లు పెట్టుకున్నాడు. జ్యోతి క్యాన్సర్‌తో 2023 అక్టోబర్ 23న జ్యోతి మరణించినప్పుడు గుండె పగిలేలా రోదించాడు. స్వల్పకాలంలోనే ప్రభాకర్‌కు ఓపెన్ హార్ట్ సర్జరీ కావడం, జ్యోతి మరణానంతరం కేవలం ఒక సంవత్సరం రెండు నెలల వ్యవధిలోనే జనవరి14, 2025 రోజున అతని హృదయం ఆగిపోయింది.

(23.01.2025 గురువారం రోజున చెప్యాల ప్రభాకర్ సంస్మరణసభ)

**డాక్టర్ ఏరుకొండ నరసింహుడు,** 9701007666

# అనధికార వలస కార్మికశక్తే ..
# అమెరికాకు జీవాధారం

### వారిలో నేరస్వభావం కూడా చాలా తక్కువ
### 15 ఏళ్ళుగా జీవిస్తున్న 80 శాతం అనధికార ప్రజలు



డోనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసి అమెరికా అధ్యక్షుడుగా అధికారం చేపట్టిన వెంటనే విస్తృతమైన మార్పులు ప్రవేశపెట్టారు. అమెరికాలో ఉన్న లక్షలాదిమంది అనధికార వలస శ్రామికులపై ఈ మార్పులు తీవ్రమైన ప్రభావం చూపించాయి. అదేసమయంలో అమెరికాలోకి ప్రవేశించేందుకు వందలు, వేలాదిమంది శ్రామికులు ఆ దేశ సరిహద్దుల్లో పడిగాపులు పడి ఉంటున్నారు. దేశంలో నివసిస్తున్న లక్షలాదిమంది అనధికార, అక్రమ వలస కార్మికులను వెనక్కు తిప్పి పంపిస్తామని, ఈ నేరగాళ్ళు ఎక్కడి నుండి వచ్చారో తిరిగి అక్కడికే పంపుతామని ట్రంప్ ప్రతిజ్ఞ చేశారు. ఆయన పదే పదే ఎన్నికల సమయంలో ఈ ప్రచారం చేశారు. మారు రెండు కోట్లమంది అక్రమ వలసప్రజలను దేశంలోకి అనుమతించారంటూ మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై ట్రంప్ తరచు విరుచుకుపడుతూ వచ్చారు. అధికారిక గణాంకాల ప్రకారం 2000 నుండి 2022 సంవత్సరాల మధ్యకాలంలో అమెరికాలో 1.10 కోట్లమంది అనధికార వలస ప్రజలు ఉన్నారు. ఇతర అంచనాలు సూచించిన ప్రకారం అమెరికాలో 1.30 కోట్లు లేదా 1.40 కోట్లమంది అనధికార వలస ప్రజలు ఉన్నారు. కానీ యదార్థంగా చూపినప్పుడు వీళ్ళందరి తీరు తెన్నులూ ట్రంప్ చెప్పినంత దారుణంగా లేవు. ట్రంప్ తరచు చెపుతున్నదానికీ వీరి తీరుకూ సమీప పోలిక లేదు.2022 నాటి గణాంకాల ప్రకారం 2.10 లక్షలమంది భారతీయులు కూడా ఈ అంచనాలలో కలిసే ఉన్నారు. అమెరికాలో ప్రస్తుతం ఉన్న 1.10 కోట్లమంది వలస ప్రజల్లో సుమారు 80 శాతం మంది అనధికార వలస ప్రజలే. వీరంతా 2010 కంటే ముందుగానే అమెరికాకు వచ్చి స్థిరపడిన వారు. వీరంతా 15 సంవత్సరాలుగా అమెరికాలో బతుకుతున్నారు. వీరిలో 10.50 లక్షలమంది ప్రజలు 1980, 1990 దశకాలలో అంటే 45 ఏళ్ళక్రితంఅమెరికా వెళ్ళి స్థిరపడినవారే. ఐతే అమెరికాలోకి ఎవరు–ఎంతమంది అక్రమంగా వచ్చి ఆశ్రయం పొందారు? ఎవరు–ఎంతమంది అధికారికంగా వచ్చి ఆశ్రయం పొందారు? అనే విషయాన్ని తేల్చి చెప్పే అత్యున్నతస్థాయి వలసల నియంత్రణ న్యాయస్థానం అధికారుల మాటలను కూడా డోనాల్డ్ ట్రంప్ కొట్టిపారేస్తున్నారు. ఇప్పటికీ అమెరికాలో 30 లక్షల కేసులు వలస సమస్యల పరిష్కార న్యాయస్థానాల్లో అపరిష్కృతంగా పడి ఉన్నాయి.

దీనికి అదనంగా అమెరికాలోకి రాకపోకలు సాగించేందుకు, ప్రయాణ ప్రక్రియను సత్వరం పూర్తిచేయడానికి కస్టమ్స్ బ్రోకర్లకు ఎంతో ఉపయోగపడే అనేక రకాలైన సిబిపి మొబైల్ యాప్‌లను కూడాట్రంప్ రద్దు చేశారు. అమెరికాలో ఆశ్రయం పొందడానికి ముందస్తు విజ్ఞప్తు చేసుకోవడానికి ఉపయోగపడే ఆత్మలాంటి కీలకమైన మొబైల్ యాప్ వేదికను ఆయన రద్దుచేశారు.
ఒక ఏడాదికాలంలో వలస సమస్యల పరిష్కార న్యాయస్థానాల్లో కేసుల సంఖ్య 20.40 లక్షల నుండి 30.50 లక్షలకు (2023–24 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం నాటికి) పెరిగిపోయాయి. ప్రముఖంగా చెప్పుకోవాలంటే అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నం చేసే భారతీయుల సంఖ్య కూడా ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా పెరిగిపోయింది. ఒక దశాబ్దాంక్రితం అమెరికా సరిహద్దుల్లో అధికారులు 1,500 కంటే ఎక్కువమంది భారతీయులను ఆ దేశంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. కానీ ఈ సంఖ్య 2023వ సంవత్సరం నాటికి గణనీయంగా 96,917కు పెరిగిపోయింది. 2024వ సంవత్సరంలో ఇలా వెళ్ళే భారతీయుల సంఖ్య 90,415గా నమోదైంది. అంతకంటే ఎక్కువగా అమెరికా ఎగువసభ అధికారులకు గణనీయమైన అధికారాలు కట్టబెడుతూ ఒక బిల్లును ఆమోదించి చట్టరూపంలోకి తెచ్చింది. దీని ప్రకారం అమెరికా అధికారులు వలసవచ్చేవారిని నిర్బంధించడమేకాదు, వారిని అరెస్టు చేసి చిన్న చిన్న నేరాలను కూడా వారిపై మోపే అధికారాలు సంక్రమించాయి. అక్రమంగా వలసవెళుతూ పట్టుబడి అరెస్టయినవారిని వారి వారి దేశాలకు వెనక్కు పంపే అధికారాలు కూడా సంక్రమించాయి.
ట్రంప్ ఏమని వాదిస్తున్నారంటే అక్రమంగా వలసలు వస్తున్నవారంతా దేశంలో నేరాలకు పాల్పడుతున్నారని, వారివల్ల దేశంలో నేరాలసంఖ్య బాగా పెరిగిపోయిందని పదే పదే చెబుతున్నారు. కానీ ఆయన వాదనకు విరుద్ధంగా అనధికారికంగా అమెరికాలోకి వలస వచ్చే ప్రజలవల్ల జరిగే నేరాలసంఖ్య చాలా చాలా తక్కువగా నమోదవుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. వీరివల్ల కంటే అమెరికాలో జన్మించిన స్వజాతీయులవల్ల జరిగే నేరాలసంఖ్యే ఎక్కువగా నమోదవుతున్నాయి. జనాభాలో ప్రత్యేకించి కొంతమంది చేసే నేరాల సంఖ్యే ఎక్కువగా ఉంది.

**నిర్మాణ,వ్యవసాయ రంగాల్లో శ్రామికులుగా అక్రమ వలస ప్రజలు**

2012 నుండి 2018 సంవత్సరం వరకూ ఆ మధ్యకాలంలో అమెరికాలో జన్మించిన పౌరులు టెక్సాస్‌లో దారుణమైన హింసాత్మక చర్యలకు పాల్పడ్డారు. వారు చేసిన హింసాత్మక నేరాలలో సంఖ్యాపరంగా చూస్తే సగం నేరాలను కూడా అనధికారికంగా ఎలాంటి పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించి జీవిస్తున్న ప్రజలు చేయలేదు. వారిపై అలాంటి కేసులు నమోదు కాలేదు. పైగా ఇలా అనధికారికంగా అమెరికాకు వలస వచ్చినవారిలో ఎక్కువమంది శ్రామికులుగా పనిచేస్తున్నారు. వారంతా అమెరికా అభివృద్ధికోసం శ్వేదం చిందిస్తున్నారు. ప్రత్యేకించి వీరంతా నిర్మాణరంగంలోనూ, వ్యవసాయరంగంలో, పంట పొలాలలోనూ పనిచేస్తున్నారు. ఇప్పుడు అక్రమంగా, ఎలాంటి పత్రాలూ లేకుండా అమెరికాలో ప్రవేశించిన ప్రజలను వెనక్కు తిప్పి పంపాలనే చర్చ జోరు అందుకున్న తర్వాత ఈ రంగాలలో ఉన్న వ్యాపార, వాణిజ్య యజమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమవద్ద ఉన్న అనధికార వలస ప్రజలు వెళ్ళిపోతే ప్రత్యామ్నాయంగా ఎవరిని కార్మికులుగా పనిలో పెట్టుకోవాలా? అనే విషయం గురించే ఆందోళన చెందుతున్నారు.
న్యూయార్క్‌లోని వలసల అధ్యయన కేంద్రం 2018లో వెల్లడించిన అంచనా నివేదిక ప్రకారం, 50.50 లక్షలమంది అనధికార వలస కార్మికులు అమెరికా శ్రామికరంగంలో భాగస్వాములుగా ఉండి శ్రమిస్తున్నారు. వీరందరినీ గనుక సామూహికంగా వారి వారి దేశాలకు తిప్పి పంపేస్తే, అమెరికాలో తక్షణమే నిర్మాణరంగంపైన, వ్యవసాయ రంగంపైనా తీవ్ర ప్రభావం పడుతుంది. వారి లోటు కనిపిస్తుంది. వ్యవసాయక్షేత్రాలలో, రెస్టారెంట్లలో, నిర్మాణరంగ ప్రదేశాలలో, ఆటో రిపేర్లు, లాండ్రీ, పారిశుద్ధ్యరంగం, భద్రతారంగం వంటి త్యావసర సేవలకు సంబంధించిన విభాగాలలో శ్రామికుల కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఒక స్పష్టమైన అవగాహన లేకుండా అనధికారి కార్మికులను అమెరికా నుండి తిప్పిపంపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీరిలో ఎంతోమంది అనేక దశాబ్దాలుగా అమెరికాలోనే వివిధ శ్రామిక విభాగాలను నమ్ముకుని జీవిస్తున్నారు. నిత్యావసర సేవలకు గణనీయంగా దోహదపడుతున్నారు. వీరివల్ల నేరాలు, నేరపూరిత చర్యలు కూడా చాలా తక్కువ శాతంలోనే నమోదవుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి.

**(ది హిందూ సౌజన్యంతో)**

# లోయలో పడిన ట్రక్కు

### 10 మంది మృతి, మరో ఘటనలో ప్రాణాలు కోల్పోయిన నలుగురు విద్యార్థులు
### కర్నాటకలోని ఉత్తర కన్నడ, రాయ్‌చూర్ జిల్లాల్లో ప్రమాదాలు



**యల్లపుర/రాయ్‌చూర్ :** కర్నాటకలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ, రాయ్‌చూర్ జిల్లా ల్లో బుధవారం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో దాదాపు 14 మంది దుర్మరణం చెందారు. డజన్లకుపైగా మందికి గాయాలయ్యాయి. ఘటనపట్ల ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు పరిహారం ఇస్తామన్నారు. రెండు జిల్లాల్లో జరిగిన ప్రమాదాల్లో 14 మంది ప్రాణాలు కోల్పోవడం చాలా హృదయవిదారకమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని తాను ప్రార్థిస్తున్నానని సిఎం సిద్దరామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, యల్లపురాలో జరిగిన ఘటనలో... 29 మంది పండ్లు విక్రయించే వారితో వెళ్తున్న ఓ ట్రక్కు బుధవారం తెల్లవారుజామున యల్లపుర సమీపంలో ఉన్న 50 మీటర్ల లోయలో పడిపోయిందని పోలీసులు తెలిపారు. బాధితులంతా హవేరి జిల్లాలోని సావనూర్‌కు చెందినవారని, వారంతా పండ్లు విక్రయించేందుకు యల్లపురకు వెళ్తుండగా అటవీ ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుందని ఉత్తర కన్నడ ఎస్‌పి ఎం. నారాయణ తెలిపారు. ఉదయం 5.30 గంటల ప్రాంతంలో ట్రక్కు డ్రైవర్ మరో వాహనానికి సైడ్ ఇచ్చే ప్రయత్నం చేయగా, వాహనం అదుపుతప్పి 50 మీటర్లు ఉన్న లోయలో పడిపోయిందన్నారు. ఘటన జరిగిన ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి రక్షణ గోడ లేదన్నారు. ఈ ప్రమాదంలో 8 మంది అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని, క్షతగాత్రులను హబ్బల్లిలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. అయితే తీవ్రంగా గాయపడిన ఆ ఇద్దరు కూడా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు వర్గాలు తెలిపారు. మృతుల్లో 9 మందిని గుర్తించారు. ఘటన నేపథ్యంలో సవనూర్ పట్టణంలో విషాదఛాయలు అలముకున్నాయి. యల్లపురలో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతి చెందడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి మృతికి, సంతాపాన్ని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున పిఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించినట్లు ప్రధాని కార్యాలయం ఎక్స్‌లో పేర్కొంది. అదే విధంగా రాయ్‌పూర్‌లో జరిగిన ఘటనలో... నలుగురు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు విద్యార్థులు ఉన్నారు. మరో పది మంది గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున వీరు ప్రయాణిస్తున్న వాహనం సింధనూర్‌లో అదుపుతప్పి బోల్తాపడిందని పోలీసులు పేర్కొన్నారు. మంత్రాలయ సంస్కృత పాఠశాలకు చెందిన విద్యార్థులను హంపిలోని నరహరి ఆలయంలో మొక్కులు చెల్లించుకోవడం కోసం తీసుకువెళ్తుండగా అరగినమర క్యాంపు సమీపంలో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన విద్యార్థులను గుర్తించామని, గాయపడిన మరో 10 మంది విద్యార్థులను స్థానిక ఆసుపత్రిలో చేర్చామన్నారు. ఘటనాస్థలిలో సింధనూర్ పోలీసులు పర్యటించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ఆరోగ్య శాఖలో ఆప్ సర్కార్ రూ. 382 కోట్ల అవినీతి

### కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపణ



**న్యూఢిల్లీ :** ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సర్కార్‌లో కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఆప్ ప్రభుత్వం ఆరోగ్యశాఖలో రూ.382 కోట్ల అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ నాయకుడు అజయ్ మాకెన్ ఆరోపించారు. బుధవారం ఆయన ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో కాగ్ నివేదికల ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసేవారని, అయితే ప్రస్తుతం, 14 కాగ్ నివేదికలు ఆప్ ప్రభుత్వంపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేశాయని ఎద్దేవా చేశారు. కాగ్ నివేదికను ఉటంకిస్తూ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై మాకెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.382 కోట్ల కుంభకోణం జరిగిందని తాము గుర్తించామని మాకెన్ పేర్కొన్నారు. అవినీతిపై పోరాటం చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారని దుయ్యబట్టారు. ఢిల్లీ మద్యం పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ నివేదిక పేర్కొందని అన్నారు. ఆప్ నేతలు తమ అక్రమాలు ఎక్కడ బయటపడతాయో అని అసెంబ్లీలో నివేదికలు ప్రవేశపెట్టకుండా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. కొవిడ్ మహమ్మారి సమయంలో కేంద్రం మంజూరు చేసిన నిధులలో 56 శాతం నిధులను ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి వినియోగించుకోవడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఆసుపత్రుల్లో రోగుల కోసం పడకలను పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఆసుపత్రుల్లో పడకలు, ఇతర సౌకర్యాలను కాగ్ తనిఖీ చేసిందనీ..సిబ్బంది కొరత కూడా ఉన్నట్లు గుర్తించిందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల కోసం కేటాయించిన 14 ప్లాట్లను ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. ఇందిరా గాంధీ ఆసుపత్రి ఐదు సంవత్సరాలు, బురారి ఆసుపత్రి ఆరు సంవత్సరాలు, మౌలానా ఆజాద్ దంత ఆసుపత్రి మూడు సంవత్సరాలు ఆలస్యమయ్యాయన్నారు. అదే విధంగా ఇందిరా గాంధీ ఆసుపత్రికి టెండర్ మొత్తం కంటే అదనంగా రూ. 314 కోట్లు ఖర్చు చేశారని, బురారి ఆసుపత్రికి రూ. 41 కోట్లు, మౌలానా ఆజాద్ డెంటల్ ఆసుపత్రికి రూ. 26 కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. టెండర్ చేసిన మొత్తం నుండి మొత్తం రూ. 382.52 కోట్లు అదనంగా ఖర్చు చేసినట్లు కాగ్ నివేదికలో వెల్లడిస్తున్నాయన్నారు.

# ఇస్రో మహాకుంభమేళా ఫొటోలు విడుదల

**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో భాగంగా త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల కోసం ఉత్తరప్రదేశ్ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు వంటి నిర్మాణాలు చేపట్టింది. దీంతో మహాకుంభ మొత్తం ఓ పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన



తర్వాత తీసిన ఫొటోలను షేర్ చేసింది ఇస్రో. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపించింది. ఇక డిసెంబర్ 22 నాటికి నిర్మాణాలు వెలిశాయి. ఈ నెల 10న తీసిన ఫొటోల్లో ఓ పెద్ద నగరాన్ని తలపించేలా మహాకుంభ్ ప్రాంతం దర్శనమిచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# వైద్యం స్వీకరించిన డల్లేవాల్...

### అధికారులపై ధిక్కారపిటిషన్ నిలిపివేత
### సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడి



**న్యూఢిల్లీ :** రైతుల పోరాటంలో కీలకపరిణామం చోటుచేసుకుంది. తన నిరాహారదీక్షను ముగించకుండానే రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ డల్లేవాల్ వైద్యం తీసుకుంటున్నారని గుర్తించిన తర్వాత పంజాబ్ ప్రభుత్వ అధికారులకు వ్యతిరేకంగా దాఖలైన ధిక్కార పిటిషన్‌ను బుధవారం సుప్రీంకోర్టు నిలిపివేసింది. న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, దీపాంకర్ దత్తా, ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పి)పై చట్టబద్ధమైన హామీ సహా పలు డిమాండ్లపై నిరసన తెలియజేస్తున్న రైతులను కేంద్ర ప్రభుత్వాకి చెందిన ప్రతినిధులు కలిశారని గుర్తించింది. ఫిబ్రవరి 14న చండీగఢ్‌లో మరొక సమావేశం జరుగనుందని పేర్కొంది. దీనిని సర్వోన్నత న్యాయస్థానం 'సానుకూల పరిణామం' అని తెలియజేసింది. దాదాపు 50రోజులకు పైగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్న రైతునాయకుడు డల్లేవాల్ ఆరోగ్యం క్షీణించినప్పటికీ, ఇప్పుడు ఆయన ఆరోగ్యపరిస్థితి కొంత మెరుగుపడిందని, చండీగఢ్‌లో ప్రతినిధి బృందాన్ని ఆయన కలువనున్నారని ధర్మాసనం వెల్లడించింది. 'రైతుల పోరాటంలో పలు సానుకూల పరిణామాలు చోటుచేసుకున్నాయి. 'కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం డల్లేవాల్‌ను, ఇతర రైతు నాయకులను కలుసుకున్నది. ఇరువైపుల నుంచి చర్చలకు సానుకూలత ఏర్పడింది. ఫిబ్రవరి 14,2025న చండీగఢ్‌లో ఈ సమస్య పరిష్కారం కానున్నది' అని ధర్మాసనం చెప్పింది. 'శంభుఖనౌరీ సరిహద్దు పాయింట్ వద్ద నిరసన స్థలం నుంచి 50మీటర్ల దూరంలో ఉన్నటువంటి హాస్పిటల్‌కు డల్లేవాల్ తరలించబడ్డారు. చికిత్స పొందడంతో ఆయన ఆరోగ్యపరిస్థితి మెరుగుపడింది. డల్లేవాల్ వైద్యం పొందడానికి అంగీకరించారు. ఫిబ్రవరి 14న కేంద్ర ప్రభుత్వం, చండీగఢ్‌కు చెందిన ఇతర అధికారులతో చర్చల్లో పాల్గొనేందుకు డల్లేవాల్ అంగీకరించారు. మేం డల్లేవాల్ అనుసరించిన ధోరణిపట్ల సంతృప్తి చెందాం. ఆయన్ను ఫిబ్రవరి 14న జరుపనున్న చర్చలకు రెండు రోజుల ముందే చండీగఢ్‌కు వెళ్ళి, అక్కడ పిజిఐ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు జరిపించుకుని ఆరోగ్యకర స్థితిలో చర్చల్లో పాల్గొనాలని మేం కోరుకుంటున్నాం. మేం ఇతర రైతు నాయకులకు కూడా నిరాహారదీక్షను విరమించి చర్చలు జరిపేందుకు సహకరించాలి అని ధర్మాసనం' తన ఆదేశాలలో పేర్కొంది. ఈ విషయంలో భాగస్వాములందరూ తగిన నిర్ణయాలు తీసుకుని, భవిష్యత్ కార్యాచరణను రూపొందించాలని ధర్మాసనం సూచించింది. సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) కన్వీనర్ అయిన డల్లేవాల్ నవంబరు 26నుంచి నిరవధిక ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

# 'నేడు' ఉత్తరాఖండ్‌లో పట్టణ స్థానికసంస్థల ఎన్నికలు

**న్యూఢిల్లీ :** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గురువారం నాడు జరుగనున్న పట్టణ స్థానికసంస్థల ఎన్నికలలో ప్రధాన జాతీయపార్టీలైన బిజెపి, కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను రెండు పార్టీలూ ప్రతిష్టాత్మకంగానే తీసుకుంటున్నాయి. ఈ ఎన్నికలకు ప్రచారం మంగళవారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. ఈ రెండు ప్రధాన జాతీయ పార్టీలు కూడా ఓటర్లను ప్రసన్నం చేసుకుని ఓట్లు రాబట్టుకునేందుకు శక్తియుక్తులన్నీ ప్రదర్శించాయి. విజేతలెవరనేది జనవరి 25(శనివారం) నాటి ఎన్నికల కౌంటింగ్‌లో తేలనుంది. ఉత్తరాఖండ్‌లో గురువారం 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగనున్నాయి. వీటిలో 11మున్సిపల్ కార్పొరేషన్లు, 43మున్సిపల్ కౌన్సిల్స్, 46నగర పంచాయతీలు ఉన్నాయి. గురువారం నాడు మొత్తం 100స్థానాలకు జరుగనున్న ఈ ఎన్నికలలో బ్యాలెట్ పెట్టెలలో నిక్షిప్తం కానున్న ఓట్లతో 5,405మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.11మేయర్ పోస్టులకు 72మంది అభ్యర్థులు, మున్సిపల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ పోస్టులకు 445మంది అభ్యర్థులు, 4,888 మంది అభ్యర్థులు మున్సిపల్ కౌన్సిలర్ పదవులను దక్కించుకునేందుకు పోటీపడుతున్నారు. బిజెపి స్టార్ క్యాంపెయినర్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి రాష్ట్ర వ్యాపితంగా వరుసగా పబ్లిక్ మీటింగ్‌లు, రోడ్ షోలు నిర్వహించారు. ఆయన మూడు వారాలపాటు రాష్ట్రం అంతటా కలియతిరుగుతూ సుడిగాలి పర్యటనలు, ప్రచారం నిర్వహించడంలో సక్సెస్ అయ్యారు. ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా నిరవధిక అభివృద్ధి కొనసాగాలంటే 'ట్రిపుల్ ఇంజిన్' ప్రభుత్వానికి ప్రజలు ఓట్లేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో బయటి ప్రాంతాలకు చెందినవారు పరిమితిలేకుండా భూమిని కొనుగోలు చేయకుండా కఠినమైన భూచట్టాలు, యుసిసి యాక్ట్‌ను ప్రవేశపెట్టే పాలసీని తీసుకువస్తామని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఎన్నికల ప్రచారంలో భాగంగా గట్టి హామీఇచ్చారు. హిల్‌స్టేట్ ఉత్తరాఖండ్ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ గొప్ప విజన్‌ను కలిగి ఉన్నారని, ఓటర్లు అందరూ బిజెపికి మద్దతుగా నిలిచి పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీకి పట్టంకట్టాలని సిఎం పుష్కర్‌సింగ్ ధామి పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి విమానం, రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేసేందుకు, చెక్కుచెదరని రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు, రిక్రూట్‌మెంట్ పరీక్షలలో కాపీయింగ్ వ్యతిరేక చట్టం, మార్పిడి నిరోధక చట్టం తదితర హామీలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి తన ఎన్నికల ప్రచారంలో గట్టిగా హామీ ఇచ్చారు. కాగా ఎన్నికల ప్రచారంలో బిజెపి ఆరోపణల దాడిని కాంగ్రెస్ ముఖ్యనేతలు గట్టిగానే తిప్పికొట్టారు. ఉత్తరాఖండ్ అభివృద్ధిపై బిజెపి గొప్పగొప్ప మాటలు చెబుతూ వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతోందని, వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఉత్తరాఖండ్ అభివృద్ధిని గాలికి వదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఆ పార్టీ సీనియర్ లీడర్లు అయిన మాజీ ముఖ్యమంత్రి హరీష్‌రావత్, ఉత్తరాఖండ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరన్ మహ్రా, ప్రతిపక్షనాయకుడు యశ్‌పాల్ ఆర్య, ఉత్తరాఖండ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గణేష్ గొడియాల్, చక్రత ఎమ్మెల్యే ప్రీతమ్ సింగ్ సారథ్యంలో జరిగింది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో 1282వార్డులకు, 100పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు జరుగనున్న ఎన్నికలలో మొత్తం 30,29,000మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారని ఉత్తరాఖండ్ రాష్ట్రఎన్నికల కమిషనర్ సుశీల్‌కుమార్ తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,515 పోలింగ్ సెంటర్లు, 3,394పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేయబడ్డాయని వివరించారు. ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు మొత్తం 25,800మంది భద్రతా సిబ్బందిని, 16,284 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని సుశీల్ కుమార్ చెప్పారు.

# జెపిసిని నెలాఖరుకు వాయిదావేయండి

### చైర్మన్‌కు ప్రతిపక్షాల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ :** వక్ఫ్ సవరణ బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీలలో జరగాల్సిన ప్రతిపాదిత సమావేశాలను వాయిదా వేయాలని ప్రతిపక్షాలు కోరాయి. ఈ మేరకు ప్రతిపక్ష సభ్యుల తరుపున జెపిసి చైర్మన్ జగదాంబికా పాల్‌కు డిఎంకె ఎంపి ఎ.రాజా బుధవారం నాడు లేఖ రాశారు. స్వల్ప సమయం నోటీసుతో నిర్వహించే సమావేశంలో వక్ఫ్ బిల్లుపై సవరణలను సూచించేందుకు అవసరమైన సాక్ష్యాలను, సమాచారాన్ని గుర్తుకు తెచ్చుకొని, చర్చించడం సభ్యులకు సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. లక్నోలో మంగళవారం నాడు పర్యటించిన జెపిసి పలువురు భాగస్వాములను కలిసిందని, శుక్ర, శనివారాలలో బిల్లును ఒక్కో నిబంధన వారీగా చేపట్టేందుకు ఏర్పాటు చేసిన జెపిసి సమావేశాన్ని వాయిదా వేయాలని చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. లక్నో సమావేశంలో అనేక మంది సభ్యులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని, జెపిసి సమావేశాన్ని జనవరి 30, 31 తేదీలలో ఉభయసభల్లో రాష్ట్రపతి ప్రసంగం తరువాత నిర్వహించాలని సూచించారు. సమావేశాన్ని వాయిదా వేయకపోతే జెపిసి వేసిన ఉద్దేశ్యమే నెరవేరదని, భారతదేశ ప్రజల మదిలో రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న లౌకిక వ్యవస్థ అనే విషయంలో అనుమానాలు తలెత్తుతాయని, కాబట్టి జెపిసి నిర్వహణలో సరైన పద్ధతిని పాటించాలని కోరారు.

# ఆకాశాన్నంటుతున్న విమానఛార్జీలపై అదుపేది?

### పిఏసి సమావేశంలో పార్టీలకు అతీతంగా ఎంపిల ఆందోళన




**న్యూఢిల్లీ :** విమానయాన ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ ప్రభుత్వ సంస్థలు స్వల్ప చర్యలే తీసుకోవడం పట్ల పార్లమెంటు పబ్లిక్ అకౌంట్స్ కమిటి(పిఏసి) ఆందోళన వ్యక్తం చేసింది. ప్రయాణీకులకు ఉపశమనం కల్పించేందుకు ప్రైవేటు ఎయిర్‌పోర్ట్ నిర్వాహకులు, విమానయాన సంస్థలు జవాదారీతనంతో వ్యవహరించాలని పలువురు ఎంపిలు కోరారు. పిఏసి చైర్మన్ కె.సి.వేణుగోపాల్ అధ్యక్షతన బుధవారం నాడు పిఏసి సమావేశం జరిగింది. పార్టీలకు అతీతంగా పిఏసి సభ్యులు ఎయిర్‌పోర్ట్స్ ఎకనామిక్ రెగ్యులేటరీ అథారిటీ (ఎఇఆర్‌ఎ) నియంత్రణ సంస్థ మాదిరిగా పని చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారని వేణుగోపాల్ తెలిపారు. తమకు స్పష్టమైన సమాధానాలు కావాలని సమావేశం అనంతరం ఆయన మీడియాతో అన్నారు. విమానయాన ఛార్జీలు ఆకాశాన్ని అంటుతున్నా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) లేదా విమానయాన విభాగం నుంచి ఎలాంటి చర్య లేదని సభ్యులు అన్నారని వెల్లడించారు. ధరలను నియంత్రించేందుకు, డెవెలప్‌మెంట్ ఫీజులను ఇష్టానుసారం పెంచుకోవడం, ప్రైవేటు ఆపరేటర్ల పనితీరులో పారదర్శకత కోసం ఎఇఆర్‌ఎ చట్టంలో సవరణ తీసుకురావాలని పలువురు ఎంపిలు సూచించినట్లు సమాచారం. విమానాల ఛార్జీలను నియంత్రించేందుకు ఎఇఆర్‌ఎ, భద్రతా అంశాలను డిజిసిఎ నిర్వర్తిస్తుంటాయి. సమావేశంలో తాము అడిగిన ప్రశ్నలకు ఈ సంస్థలు సరైన సమాధానం ఇవ్వకపోవడం పట్ల పిఏసి సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని, తమకు పూర్తి సమాచారాన్ని అందజేయాలని అడిగినట్లు తెలిసింది. ప్రైవేటు ఆపరేటర్లకు అప్పగించినప్పటి నుంచి విమాన టికెట్ ధరలో యూజర్ డెవెలప్‌మెంట్ ఛార్జీల(యుడిఎఫ్)ను అనేక సందర్భాలలో పెంచిన ఉదంతాలను పలువురు ఎంపిలు సమావేశంలో వివరించినట్లు సమాచారం. చిన్న పట్టణాలను అనుసంధానం చేసేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ ఉడాన్ పథకాన్ని ఒక ఎంపి ప్రశంసిస్తూనే, ప్రైవేటు ఎయిర్‌లైన్స్ కేవలం లాభదాయకమైన రూట్లపైనే దృష్టి సారిస్తున్నారని మండిపడినట్లు తెలిసింది. సామాన్యుడు విమానం ఎక్కాలనే ఆలోచనకు ఇది విఘాతమని ఆయన వ్యాఖ్యానించారు.

# యుపిఎస్‌సి సివిల్స్ ప్రిలిమ్స్ నోటిఫికేషన్

**న్యూఢిల్లీ :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష 2025తోపాటు, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ప్రిలిమ్స్) పరీక్ష నోటిఫికేషన్‌లను విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు బుధవారం నుంచే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఈనెల 22 నుంచి ఫిబ్రవరి 11 వరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది. సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష ఈ ఏడాది మే 25న జరగనుంది. అయితే ఈసారి అన్ని సర్వీసులకు కేవలం 979 ఖాళీలను మాత్రమే యుపిఎస్‌సి భర్తీ చేయనుంది. గత ఏడాది భర్తీ చేసిన 1056 పోస్టులతో పోల్చితే ఇప్పుడు 77 పోస్టులు తక్కువగా ఉన్నాయి. అయితే సివిల్ సర్వీసెస్‌తోపాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో కూడా 150 పోస్టుల భర్తీకి యుపిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చింది. అభ్యర్థులు నోటిఫికేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను ఎప్పటికప్పుడు అధికారిక వెబ్‌సైట్ https://upsc.gov.in/ ద్వారా తెలుసుకోవచ్చు. కాగా గత కొన్నేండ్లుగా చూస్తే.. ఫిబ్రవరి నెలలో యుపిఎస్‌సి సివిల్స్ ప్రిలిమ్స్ నోటిఫికేషన్ ఇచ్చేంది. ఈ ఏడాది మాత్రం జనవరి నెలలోనే నోటిఫికేషన్ విడుదల చేసి, దరఖాస్తు ప్రక్రియను కూడా ప్రారంభించనుంది.

# 'నేరస్థుల రక్షణ' విధానాన్ని బిజెపి ఎందుకు అవలంభిస్తోంది?

### ప్రధాని మోదీని నిలదీసిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే



**న్యూఢిల్లీ :** బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'బేటీ బచావో, బేటీ పడావో' పథకం ప్రారంభించి 10 ఏళ్లు పూర్తయిన కావడంతో కాంగ్రెస్ స్పందించింది. బిజెపి కపటనాటకాలు ఆడుతోందని మండిపడింది. అధికార పార్టీ ఆడబిడ్డలను రక్షించడానికి బదులుగా నేరస్థులను రక్షించే విధానాన్ని ఎందుకు అవలంబిస్తోందని ప్రశ్నించింది. జనవరి 22, 2015లో హర్యానాలోని పానిపట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ 'బేటీ బచావో, బేటీ పడావో' (బిబిబిపి)ను ప్రారంభించారు. చిన్నారుల లింగ నిష్పత్తి తగ్గుదల, నిరంతరాయ జీవిత చక్రంపై మహిళల సాధికారత సమస్యలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించే ఉద్దేశంతో బిబిబిపిని ప్రకటించారు. అయితే ఈ పథకం ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రధాని మోదీకి మూడు ప్రశ్నలు సంధించారు. దేశంలోని ఆడబిడ్డలను రక్షించడానికి బదులుగా నేరస్థులను రక్షించే విధానాన్ని ఎందుకు అనుసరిస్తోంది? మణిపూర్ మహిళలకు ఎప్పుడు న్యాయం జరుగుతుంది? అది హత్రాస్ దళిత కుమార్తె అయినా, ఉన్నావ్ కుమార్తె అయినా, లేదా మన ఛాంపియన్ మహిళా రెజ్లర్ అయినా... బిజెపి ఎల్లప్పుడూ నేరస్థులను ఎందుకు కాపాడుతుంది?' అని ప్రశ్నించారు. దేశంలో ప్రతి గంటకు మహిళపై 43 నేరాలు ఎందుకు జరుగుతున్నాయని ఖర్గే నిలదీశారు. 'మన దేశంలోని అత్యంత దుర్బలమైన దళిత, గిరిజన తరగతికి చెందిన మహిళలు, పిల్లలపై ప్రతిరోజూ 22 నేరాలు నమోదవుతున్నాయి. మోడీజీ ఎర్రకోట నుండి తన ప్రసంగాలలో మహిళల భద్రత గురించి చాలాసార్లు మాట్లాడారు. కానీ ఆయన మాటలకు, చర్యలకు మధ్య ఎందుకు తేడా ఉంది? అని కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశ్నించారు. 2019 వరకు, 'బేటీ బచావో, బేటీ పడావో' పథకానికి కేటాయించిన మొత్తంలో దాదాపు 80 శాతం మీడియా ప్రకటనలకే ఖర్చు చేయడానికి కారణం ఏమిటి అని ఆయన అడిగారు. 'ఈ వాస్తవాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బహిర్గతం చేసినప్పుడు, ఈ పథకానికి ఉపయోగించిన నిధులను 2018–19, 2022–23 మధ్య భారీగా 63 శాతం తగ్గించారు. తరువాత దానిని 'మిషన్ శక్తి' కింద 'సంబల్' అనే పథకంతో విలీనం చేయడం ద్వారా, మోడీ ప్రభుత్వం 'బేటీ బచావో, బేటీ పడావో' పథకానికి ఖర్చు చేసిన డేటాను అందించడం ఆపివేసింది' అని ఆయన అన్నారు. 2023–24లో 'సంబల్' కోసం కేటాయించిన నిధులుష ఉపయోగించిన నిధులలో కూడా 30 శాతం తగ్గించారని ఆయన ఆరోపించారు. ఈ డేటా తారుమారు చేయడం ద్వారా ప్రభుత్వం ఏమి దాచాలనుకుంటుందని కేంద్రాన్ని ఖర్గే నిలదీశారు. ప్రతి ట్రక్కు వెనుక 'బేటీ బచావో' అని అతికించడం లేదా ప్రతి గోడపై పెయింట్ వేయడం వల్ల మహిళలపై నేరాలు ఆగిపోతాయా, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాయా, వారికి మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు కల్పిస్తాయా లేదా దారుణాల తర్వాత మహిళలకు న్యాయం చేస్తాయా అని ఖర్గే ప్రశ్నించారు. 'మహిళలపై దాడులు చాలు' అనే బిజెపి బోలు ప్రకటన 10 సంవత్సరాల తర్వాత దాని పూర్తి కపటత్వాన్ని చూపిస్తుంది' అని ఖర్గే మండిపడ్డారు.

**లింగ వివక్షతను అధిగమించడంలో కీలక పాత్ర :** ప్రధాని 'బేటీ బచావో, బేటీ పడావో' పథకం ప్రారంభించి 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. ఈ పథకం లింగ వివక్షతను అధిగమించడంలో కీలక పాత్ర పోషించిందని స్పష్టం చేశారు. అదే సమయంలో ఆడపిల్లలకు విద్య, వారి కలల సాధనకు అవకాశాలు లభించేలా సరైన వాతావరణాన్ని సృష్టించిందని ప్రధానమంత్రి అన్నారు. 'ప్రజలు, వివిధ సమాజ సేవా సంస్థల అంకిత భావ కృషికి ధన్యవాదాలు, 'బేటీ బచావో బేటీ పఢావో' అద్భుతమైన మైలురాళ్లను సాధించింది' అని మోడీ ఎక్స్‌లో పోస్టు చేశారు. చరిత్రాత్మకంగా బాలల లింగ నిష్పత్తి తక్కువ ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం ప్రాముఖ్యత గురించి లోతైన భావాన్ని కలిగించాయన్నారు. ఈ ఉద్యమాన్ని అట్టడుగు స్థాయిలో ఉత్తేజపరిచేలా చేసిన వారందరినీ అభినందించారు. మన ఆడబిడ్డల హక్కులను కాపాడుకోవడం, వారికి విద్య అందించడం, ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టించడం కొనసాగిద్దామన్నారు.

# యాదగిరిగుట్ట పట్టణాభివృద్ధే లక్ష్యం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
## 12వ వార్డులో వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : యాదగిరిగుట్ట 12వ వార్డులో అమృత్ పథకం కింద రూ. 2 కోట్ల రూపాయలతో గణేష్ నగర్‌లో 12 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు బుధవారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన యొక్క లక్ష్యం అని నీటి సరఫరాను మెరుగుపరచడం కోసం ఈ యొక్క వాటర్ ట్యాంకుల నిర్మాణం జరుగుతుందన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో నీటి సరఫరాకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట పట్టణం నుండి పాతగుట్ట వరకు మూడు కోట్ల రూపాయలతో త్వరలో పక్కా బీటీ రోడ్డు నిర్మాణం జరుగుతుందని, త్వరలోనే రోడ్డు పనులకు టెండర్ వేస్తున్నారని అన్నారు. అదేవిధంగా గతం లాగానే స్వామివారి తోరణాన్ని గణేష్ నగర్‌లో ఏర్పాటు చేయిస్తానని, చౌరస్తా వద్ద సర్కిల్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చినారు. అదేవిధంగా గణేష్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.5 లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. 12వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్ వార్డ్ ప్రజలతో కలిసి ఇచ్చిన వినతిపత్రంలోని సమస్యలను అన్నిటిని పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, కౌన్సిలర్ దండబోయిన్ అనిల్, ఈఈ, ఏఈ, గుండ్లపల్లి భరత్, సీసా కృష్ణ గౌలికర్ రాజేష్ కాటబత్తిని అంజనేయులు, వడ్లోజి వెంకటేష్, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్, బెజిగం శివకుమార్ గుల్లపల్లి శ్రీరాములు, స్వామి రాజేశ్వరి వాడు ప్రజలు పాల్గొన్నారు.

### ప్రజల వద్దకే ప్రజా పరిపాలన ప్రభుత్వం గొప్పతనం

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ప్రజా ఆశీర్వాదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని, ప్రజల వద్దనే ప్రజాపరిపాలన కొనసాగించడం ప్రజా ప్రభుత్వం గొప్పతనమని ఆలేరు శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య ప్రజలకు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని ధర్మారం, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలు, ప్రతి అర్హులైన లబ్ధిదారులకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 26 నుంచి దశలవారీగా పథకాలు అమలు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, ఎవరు అధైర్య పడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డి, మండల తహశీల్దార్ దేశ్య నాయక్,ఎంపిడిఓ ఝాన్సీ లక్ష్మి బాయి, శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఎస్సై తక్యుద్దీన్, అంబటి చెన్న కిష్టయ్య, నాగాయపల్లి శివరాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## 'ప్రజాపక్షం' ప్రజలపక్షం

**ప్రజాపక్షం/చింతలపాలెం:** ప్రజాపక్షం జాతీయ తెలుగు దినపత్రిక నిత్యం ప్రజల పక్షం నిలబడడం అభినందనీయమని సిపిఐ జిల్లా నాయకుల ఉస్తెన నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింతిర్యాల రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రజాపక్షం 2025 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం మండల విలేకరి షేక్ అబ్దుల్ రహీం, పార్టీ గ్రామ కార్యదర్శి దొంగల అంకరాజు, నాయకులు గోనే చిన్న అంకయ్య, చిత్తలూరి వీరబాబు, షేక్ జియాలుద్దీన్, షేక్ అబ్దుల్ బాషా, బిమిశెట్టి సత్యం, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## తగ్గుతున్నసాగర్ రిజర్వాయర్ నీటిమట్టం



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం నుంచి ఎటువంటి ఇన్‌ఫ్లో లేకపోవడంతో రిజర్వాయర్ నీటిమట్టం రోజురోజుకు భారీగా తగ్గుముఖం పడుతుంది. కుడి, ఎడమ కాలువల ద్వారా ఎక్కువ మొత్తం టిఎంసిలలో నీటి విడుదల కొనసాగిస్తూ ఉండటంతో రిజర్వాయర్‌లో నీటిమట్టం తగ్గుముఖం పడుతుంది. ప్రాజెక్ట్ గరిష్ట నీటిమట్టం 590 అడుగులకు బుధవారం సాయంత్రాని 558.10 అడుగులుగా ఉంది.
**రిజర్వాయర్ పూర్తి సమాచారం...** నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి గరిష్ట నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 558.10 అడుగులుగా ఉండి, నీటి ని ల్వ సామర్థం 312.0450 టీఎంసీలకు 227.9793 టీఎంసీలు గా ఉన్నది. కుడి కాలువ ద్వారా 9567క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7353 క్యూసెక్కులు ఎస్ఎల్ బి సి ఏఎమ్ఆర్పి 2400 ,క్యూసెక్కులు లోలెవెల్ కెనాల్ వరద కాలువ ద్వారా 280క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 25402 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీనితో ప్రాజెక్టు నుండి మొత్తం అవుట్ ఫ్లోగా బుధవారం సాయంత్రం 6 గంటల వరకు 45002 క్యూసెక్కులు గా ఉన్నది అయితే ప్రాజెక్టుకు గత కొన్ని రోజులుగా ఎటువంటి ఇన్ ఫ్లో రావటం లేదు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహార భోజనంతో పాటు నాణ్యమైన విద్య అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం అనంతారంలో మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలుర (ఎస్‌సి) పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించి, వంట చేసిన భోజనాన్ని పరిశీలించారు. భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. వంట సరుకులలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా హాస్టల్ సరుకులు మరియు కూరగాయలు సప్లై చేస్తే వారిపై మరియు సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యతలేని కూరగాయలను సప్లై చేసిన వ్యక్తికి నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్స్‌ను తక్షణమే కన్వర్షన్ చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్‌ను తక్షణమే కన్వర్షన్ చేయాలని ఆర్టిజన్స్ రాష్ట్ర జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్, జిల్లా జెఏసి చైర్మన్ మేడే మారయ్యలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయంలో టివిఎసి జెఏసి రాష్ట్ర కమిటి పిలుపుతో ఆర్టిజన్స్ రిలే నిరాహార దీక్షలు బుధవారంతో మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో గత 20 సంవత్సరాలుగా ఎవరికి ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహిస్తున్నామని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మమ్మలను గుర్తించిందని కాని బ్రిటిషన్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్‌ను అమలు చేస్తూ రెగ్యూలర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్‌కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి స్పందించి ప్రభుత్వ పరంగా సౌకర్యాలు కల్పించి కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్స్ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు, కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం యాకయ్య, జిల్లా వైస్ చైర్మన్ తిరుపయ్య, జిల్లా ఫైనాన్స్ సెక్రటరి దాసోజు రవీంద్రచారి, దయాకర్ రెడ్డి, నాగమణి, దీప్తి, లక్ష్మయ్య, శివలిల, సఫియా, ఈశ్వరయ్య, శ్రీవిద్య పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/దేవరకొండ:** అర్హులైన ప్రజలందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ చేయూత, ఆసరా పెన్షన్‌లు, మహాలక్ష్మీ, యువ వికాసం వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలందరికి వర్తింపజేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలంలోని మంగలోనిబావి గ్రామ సభలో అంజయ్యనాయక్ పాల్గొని మాట్లాడుతూ మంగళవారం నుండి మొదలైన గ్రామ సభల్లో అర్హులై ఉండి ఎంపిక చేసిన జాబితాలో పేరులేని వారందరి నుండి దరఖాస్తులు స్వీకరించి అర్హుల జాబితాలో చేర్చాలని అన్నారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యవసాయ అధికారి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రత్యూ ష, ఏఈవో అమూల్య, మాజీ సర్పంచ్ నిర్మల పర్వతయ్య పాల్గొన్నారు.





## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** అల్లంపూర్ చౌరస్తాలోని వ్యవసాయమార్కెట్ యార్డులో ప్రభుత్వం మార్క్‌ఫైట్ నుంచి రైతు దగ్గర నేరుగా కందులు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డ స్వామి ఒకప్రకటనలో తెలిపారు. రైతులు నాణ్యతమైన కందులు తీసుకుని వచ్చి ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర 7550 పొందగలరని వారు సూచించారు. మార్క్‌ఫైడ్ డిఎం నాగేష్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నట్లు రైతులు వ్యవసాయ అధికారి దగ్గర నుంచి అనుమతులు తీసుకునిమార్కెట్ యార్డులోని ప్రభుత్వ కేంద్రంలో అమ్ముకోగలరని వారు తెలిపారు. ఏటువంటి నాసిరకమైన కందులు కొనుగోలు కేంద్రం తీసుకోచ్చిన ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్టి కందులను కొనుగోలు చేయడం జరగిందని వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయం చైర్మన్ నీలం శ్రీనివాసులు హజరైనారు. ఈ ప్రారంభంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎల్లస్వామి మార్క్ ఫైడ్ సిబ్బంది మార్కెట్ యార్డు డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# జాబితాలు ఖరారు కాలేదు: కలెక్టర్



**ప్రజాపక్షం/చిట్యాల:** రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలన గ్రామ సభలలో అధికారులు చదువుతున్న జాబితాలు ఖరారైనవి కాదని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ప్రజా పాలన బుధవారం రెండవ రోజున నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో 5వ వార్డులో జరిగిన గ్రామ సభలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి ఆమె పాల్గొని ప్రభుత్వ విధానాన్ని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఏ ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు కాలేదని, గ్రామ సభలలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను మాత్రమే సభ ముందు అధికారులు తెలియజేస్తున్నారన్నారు. ఆయా పథకాల క్రింద తుది జాబితాలు, వార్డు సభలలో అధికారులు తెలియజేస్తున్నారని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని వాటిని ఎవరు కూడా నమ్మవద్దని అన్నారు. రేషన్ కార్డులు, ఇండ్లు తదితర పథకాల కోసం గతంలో ప్రజా పాలన, కుల గణన, మీ సేవల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను సభ ముందు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ జాబితాలో అర్హత ఉన్న ఎవరైనా గ్రామ సభలో కాని, తరువాతనైనా దరఖాస్తు చేసుకోవచ్చునని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యక్రమాలకు పారదర్శకంగా గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని, అర్హులైన వారికి త్వరలోనే వారి కళ నెరవేరుతుందన్నారు. రేషన్ కార్డుదారులకు త్వరలో సన్న బియ్యం పంపిణీ చేయడం కూడా జరుగుతందన్నారు. గతంలో చిట్యాలలో 246 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, అవి పూర్తి దశలో ఉన్నాయని, వాటిని అన్ని వర్గాలతో కలిసి ఆలోచించి నిజమైన లబ్ధిదారుడికి కేటాయిస్తామన్నారు. డబుల్ బెడ్ రూం నిర్మాణాల సమీపంలో ప్రభుత్వ స్థం ఉందని, అక్కడ ఇండ్లను నిర్మించే విషయంలో జిల్లా మంత్రులు, కలెక్టర్ సహకరించాలని వీరేశం కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కమీషనర్ వీరేందర్, కౌన్సిలర్ జడల పూలమ్మ, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య పాల్గొన్నారు.

## నేడు దురాజ్‌పల్లి లింగమంతులస్వామి జాతర టెండర్ ప్రక్రియ





**ప్రజాపక్షం/సూర్యాపేట:** శ్రీ లింగమంతులస్వామి దురాజ్‌పల్లి లింగమంతులస్వామి జాతర టెండర్ ప్రక్రియను నేడు(గురువారం) నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ తెలిపారు. జాతరలో ఎగ్జిబిషన్, చిరు దుకాణాలు, ఖాళీస్థలం, మిఠాయి, స్వీట్స్, వరిపేలాలు, బొంగులు, చెరుకు గడలు, జాతర చుట్టు విద్యుత్ సరఫరాకు చెంటర్లు పిలవగా అట్టి టెండర్లను టెండర్ దారుల సమక్షంలో ఓపెన్ చేయనున్నట్లు తెలిపారు. ఎగ్జిబిషన్ ఐటమ్స్‌కు 15 దరఖాస్తులు రాగా 7గురు టెండర్లు వేయగా రూ. 35.35లక్షలకు తండ నాగేందర్ టెండర్ సమర్పించగా అత్యధిక రేటు రూ. 35.50లక్షలకు ఎల్ గోపాల్ కృష్ణ టెండర్ దక్కించుకున్నారని తెలిపారు. చిరు దుకాణాలు, ఖాళీ స్థలంకు 9 మంది దరఖాస్తు చేసుకోగా 5 మంది టెండర్లు సమర్పించారు. రూ. 24,4,650 లక్షలకు మామిడి కిరణ్, మిఠాయి స్వీట్లకు 8దరఖాస్తులు జారీ చేయగా నలుగురు టెండర్లు సమర్పించగా రూ. 6.60లక్షలకు ఎంఎ వాజిద్ మీయా, వరిపేలాలు, బొంగులకు ఐదు దరఖాస్తులు రాగా ఇద్దరు టెండర్ వేయగా రూ. 1.80లక్షలకు ఎండి నజీరుద్దీన్ టెండర్ దక్కించుకున్నారు. అదే విధంగా జాతర చుట్టు విద్యుత్ సరఫరాకు రెండు దరఖాస్తులు జారీ చేయగా మొదటి టెండర్ సమర్పించిన మొండికత్తి జానకిరాములు రూ. 89వేలు టెండర్ దక్కింది. 202223 జాతరలో మున్సిపాలిటికి టెండర్ల ద్వారా రూ. 56, 43, 754లు ఆదాయం రాగా ఈ జాతరకు నిర్వహించిన టెండర్ల ద్వారా రూ. 68, 83,650 ఆదాయం మున్సిపాలిటికి సమకూరింది. మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ఐలు ఎండి గౌసుద్దీన్, మనోజ్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ట నిఘా



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నల్లగొండ డిఎస్‌పి కె.శివరాం రెడ్డి సూచించారు.గంజాయి తాగుడుకు బానిసలై బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసి బుధవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శివరాం రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఆస్తి సంబందిత నేరాలను అరికట్టడంలో చేధించుటలో భాగంగా జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఈనెల 21 న వన్ టౌన్ ఎస్ఐ , సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు లో టెలిఫోన్ ఎక్స్చేంజ్ దగ్గరలో వాహనములు తనికి చేయుచుండగా నిందితులు డిఇఓ ఆఫీసు వైపు నుండి ఒకే మోటార్ సైకిల్ మీద ముగ్గురు వస్తూ అనుమానాస్పదంగా కనిపించగా, ఎస్ఐ పట్టుబడి చేసి వారిని విచారించగా నిందితులు సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం హైదరాబాద్ బాలనగర్ లో 2 కేజీల గంజాయిని కొనుగోలు చేసి కొంత వారి సొంతానికి వాడుకొని మిగిలిన గంజాయిని తీసుకొని నల్లగొండకు ఈనెల 16 న రాత్రి కలెక్టర్ ఆఫీసు సమీపంలో జీరాక్స్ సెంటర్ ముందు దొంగిలించిన ద్విచక్ర వాహనముపై వచ్చినట్లు ఒప్పుకున్నారని డిఎస్‌పి తెలిపారు. నిందితుల వద్ద నుండి 1.600 కేజిల గంజాయిని ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని ఇట్టి నేరంలో వారికి పలు సెక్షన్ల ప్రకారంగాకేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరచడం జరిగిందని ఆయన తెలిపారు, ఈ కేసును వన్ టౌన్ సిఐ రాజ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సేదించినందుకు 1 టౌన్ ఎస్ఐ జె. సైదులు,సిబ్బంది కృష్ణ నాయక్, ఇంద్రా రెడ్డి, శ్రీకాంత్, శకీల్, మధుసూదన్ రెడ్డి, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్‌పి అభినందించారని తెలిపారు.

## మూసీకి డిపిఆర్ పూర్తి కాలేదు

### మూసీ ఎటిఎం ఎలా ?

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** మూసీకి సంబంధించి ఇంకా డిపిఆర్ పూర్తి కాలేదని, ఇంకా పనులు మొదలే పెట్టలేదని, నిధులు కూడా ఇంకా విడుదల కాలేదని ఇలాంటి సందర్భంలో మూసిని ఏటీఎం అని ఎలా అంటారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించారు. బుధవారం ఆయన భువనగిరిలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో రెండుసార్లు అధికారంలో ఉన్నప్పుడు మూసీ ప్రక్షాళన చేస్తానని చెప్పి చేయలేదని, తాము ప్రయత్నం చేస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ పాలించిన పదేళ్ల కాలంలో మూసీ నది ప్రక్షాళనను ఎందుకు పట్టించుకోలేదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించారు. మూసీ పునర్జీవనంను ఏటీఎం అంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడటాన్ని తప్పు పట్టారు. కవిత ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో మంచి వాతావరణం ఉందని, దాన్ని ఆవేశ పూరిత వాతావరణం చేయద్దని హితువు పలికారు.బీఆర్ఎస్ వాళ్లను ప్రజలు మరిచిపోయారని ఎద్దేవా చేశారు.



## ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాల పట్ల అవగాహన

**ప్రజాపక్షం/ ఎర్రవల్లి :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎద్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్‌కు ముఖ్యఅతిధిగా టెన్త్ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా ఆర్థిక అక్షరాస్యతపై ,సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ యొక్క వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకొని సమాజంలో అత్యున్నతమైన పౌరులుగా తయారీ కావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జోగులాంబ గద్వాల్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి , చిన్నతనం నుంచే బడ్జెట్‌పై, ఆర్థిక ప్రణాళిక పైపూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జోగులాంబ గద్వాల్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి , చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పైపూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించ్చు మరొక్క రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైజీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వవరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన వారి ఎంపిక ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/చివ్వెంల:** అర్హులైన లబ్దిదారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. బుధవారం మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి ప్రారంభించే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల పథకాలకు గ్రామ సభలో ప్రదర్శించిన జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు ఎలాంటి అపోహాలు ఉన్న అధికారులను అడికి తెలుసుకోవాలన్నారు. గతంలో జరిగిన ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లకు 269, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 17, కొత్త రేషన్ కార్డులకు 212 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకొగా తిరిగి గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లకు 53 మంది, రేషన్ కార్డులు 12, రైతు భరోసాకు 2, ఆత్మీయ భరోసాకు 53 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, మండల ప్రత్యేక అధికారి సంతోష్, ఎఈఓ వెంకట రెడ్డి, ఆర్ఐ శ్రీను, పంచాయతీ కార్యదర్శి రమేష్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# మూసీని ఎటిఎంగా మార్చారు

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యాదాద్రి ఆలయం అభివృద్ధిలో భాగంగా యాదగిరిగుట్ట కింద ఉన్న పెండింగ్‌లో పనుల ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం భువనగిరిలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మూసీలోకి కాలుష్య వ్యర్థలు వస్తూవుంటే అరవై ఏండ్లగా చూస్తూ కూర్చున్న గత ప్రభుత్వాలు ఏమీ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కదాని, మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న పేద ఇండ్లను ప్రక్షాళన చేస్తున్నారని ఆరోపించారు. మూసీని గోదావరి తో అనుసంధానం చేయడానికి రూ.1700 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. రూ.7500 కోట్లతో మల్లన్న సాగర్ నీళ్లు తీసుకొని రావడానికి ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్నారన్నారు. మూసీని ఏటీఎం మార్చుకొని వచ్చిన డబ్బులను ఢిల్లీ పంపిస్తున్నారని తెలిపారు. మాటలకు మాటలతోనే సమాధానం చెప్తుతాం అని అన్నారు. రౌడీ ముక్కలతో దాడులు చేసే సంస్కృతి కాదని, బిఆర్ఎస్ పార్టీకి అరవై లక్షల మంది సైన్యం ఉన్న పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మా జోలికి వస్తే ఖబడ్దార్ అన్నారు. అప్లికేషను ఇవ్వగానే అన్ని ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఎందుకు పెడుతున్నారన్నారు. ప్రతి ఒక్కటీ కోత పెట్టి తూతు మంత్రంగా ఇస్తున్నారన్నారు. 26 తేదీ తర్వాత రాకపోతే ప్రభుత్వం ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయలని చెప్పారు. నల్లగొండ మేధావుల్లారా కృష్ణ జలాలతో అన్యాయం జరుగుతుంది ప్రభుత్వం నిలదీయండి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



**యాదాద్రి గిరి ప్రదక్షిణలో ఎమ్మెల్సీ కవిత**
ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరికీ సాధ్యం కాని విధంగా రూ.1200 కోట్లతో యాదగిరిగుట్ట ఆలయాన్ని టెంపుల్ సిటీ ఆఫ్ ది నేషన్‌గా అభివృద్ధి చేశామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆలయాన్ని గొప్పగా పునర్నిర్మించేలా సాక్షాత్తు లక్ష్మీ నరసింహస్వామియే కేసీఆర్‌కు శక్తిని ప్రసాదించారని పేర్కొన్నారు. స్వాతినక్షత్రం సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద బిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులు, భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం కాలినడకన కొండపైకి వెళ్లి గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు.

## మహాకుంభాభిషేకం పోస్టర్ ఆవిష్కరించిన కూనంనేని



ప్రజాపక్షం/పాల్వంచ : మండల పరిధి కేపి జగన్నాధపురం గ్రామంలో ఉన్న కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో శివాలయం ప్రతిష్ట, అమ్మవారి ఆలయ నిర్మాణం జరిగి 60 సంవత్సరాలు పూర్తి అయినందున అమ్మవారి ఆలయ పంచమ పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి 6 నుంచి 10వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిని ఎన్.రజనీకుమారి తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లు, కరప్రతాలను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. దేవస్థానం అర్చకులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేశారు. కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు : సిపిఐ వినతి



ప్రజాపక్షం/చింతకాని : కోమట్లగూడెం గ్రామాభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి కోరారు. బుధవారం చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు ఉపాధిహామీ పథకం కింద మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా మంజూరూ చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, చింతకాని సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్‌రెడ్డి, నాయకులు బాబుల్‌రెడ్డి, వేముల జానకిరాములు, వెంకట్రామిరెడ్డి, చాట్ల చంద్రం, అంకాలు, వనం చిన్నప్ప, పంచాయతీ కార్యదర్శి రాధారాణి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు

సిపిఐ రాష్ట్ర సమితి ముత్యాల విశ్వనాథం



ప్రజాపక్షం/పాల్వంచ : అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కోరారు. బుధవారం మండల పరిధిలోని బంద్రుగొండ సిపిఐ శాఖ మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు గ్యారెంటీ అమలు కోసం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలో ప్రకటించిన అర్హత జాబితాలో సాంకేతిక కారణాలతో అనేక మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాల జాబితాలో పేర్లు రాలేదన్నారు. అధికార యంత్రాంగం నిష్పక్షితంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేవిధంగా సర్వే చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, ముత్యాల కిరణ్‌కుమార్, కట్టే సీతారాములు, మల్లికార్జున్, వెంకటయ్య, కట్టే వీరేష్, నేల్లెలా రమణయ్య, నాగశేషు, గోవర్ధన్, వగ్గేల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి : ఎఐటియుసి



ప్రజాపక్షం/పాల్వంచ టౌన్ : రాష్ట్రంలోని ట్రాన్స్‌కో, జెన్కో, డిస్కంలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను వారి విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవారం మూడవ రోజుకు చేరాయి. పాల్వంచ కేటీపీఎస్ ఎదుట చేపట్టిన దీక్షకు బండి నాగేశ్వరావు సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఆర్టిజన్‌కి ఇంక్రిమెంట్, గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై ఐదు రోజుల రిలే నిరాహార దీక్షలు, రాష్ట్ర వ్యాప్త జేఏసీ నాయకులు బస్సు యాత్ర కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోతే తప్పనిసరి పరిస్థితుల్లో పెద్ద ఎత్తున విద్యుత్ సౌధ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, నాయకులు శంకర్, కృష్ణ, భూక్యా రాములు, ఆర్టిజన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/అశ్వాపురం: మండల పరిధిలోని కళ్యాణపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామ సభను ప్రారంభించి, ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామ సభలను ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలని, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో అర్హుల ఆవేదన



### లబ్దిదారులుగా ఎంపిక చేయకపోవడంపై ఆక్షేపణ

### పరిశీలిస్తామంటున్న అధికారులు

ప్రజాపక్షం/ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపికపై గడిచిన రెండు రోజులుగా జరుగుతున్న గ్రామసభల్లో అర్హులు తమను లబ్దిదారులుగా ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నాలుగు పథకాలకు సంబంధించి అర్హుల ఎంపికలో గందరగోళం నెలకొంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి రైతు భరోసా పై పెద్దగా ఆరోపణలు లేవు. ఒకట్రెండు చోట్ల సాగుభూమిగా నమోదు కాకపోతే అధికారుల దృష్టికి తీసుకు రావడం అధికారులు లబ్దిదారులుగా చేరుస్తామని హామీ ఇవ్వడంతో సమస్య ముగిసిపోతుంది. కానీ అతిపెద్ద గందరగోళానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ విషయంలో మాత్రం అర్హులకు దక్కుకుండా అనర్హులకు దక్కాయన్న ఆవేదన వ్యక్తమవుతుంది. కొణిజర్ల మండలంలో రెండవ రోజు నిర్వహించిన గ్రామసభలో పథకాల లబ్దిదారుల జాబితా చదువుతున్నప్పుడు ఆయా గ్రామాల ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. సిద్దిక్‌నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఒకే ఇంట్లో ఇద్దరికి వచ్చాయని భూమి ఉన్న వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేశారని ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. అధికారులను టెంట్ నుంచి బయటకు పంపి టెంట్ పడేసి నిరసన వ్యక్తం చేశారు. లక్ష్మీపురం, మల్లుపల్లి, గోపారం, గుండ్రాతిమడుగు గ్రామాల్లో కూడా అర్హులైన వారికి పథకాలు రాలేదని గ్రామస్తులు ఆందోళన చేశారు. పెద్దమునగాలలో ప్రజలకు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. రఘునాథపాలెం మండలం చిమ్మపుడి, రఘునాథపాలెం గ్రామాల్లో అనర్హులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేశారని నిరసన వ్యక్తం చేశారు. అర్హులకు రాకపోగా అనర్హులకు రావడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బోనకల్ మండలంలోనూ అదే పరిస్థితి నెలకొంది. చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కొందరు నేతలు అసలు లబ్దిదారులకు తెలియకుండానే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి అందుకు సంబంధించిన నిధులను కాజేశారు. ఆ విషయం తెలుసుకున్న బాధితుడు ఆందోళన చేయగా న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. బుధవారం నాగిలిగొండ గ్రామసభలో వెల్లడించిన జాబితాలో బాధితుని పేరు లేకపోవడంతో తిరిగి సెల్ టవర్ ఎక్కి ఆందోళన చేస్తున్నాడు. వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి 160 మందిని ఎంపిక చేస్తే అందులో 42 మందికి భూములు ఉన్నాయని వారిని ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. మొత్తంగా అధికారుల జాబితాకు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉండడంతో అధికారులు ప్రజలను శాంతపరిచే పని చేస్తున్నారు. ఫిర్యాదులు ఉంటే లిఖితపూర్వకంగా అందజేస్తే అర్హులను ఎంపిక చేస్తామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసేందుకు గ్రామసభలను నిర్వహిస్తున్నామని చెబుతున్నప్పటికీ ఎక్కడో తయారు చేసిన జాబితాను చదివి వినిపిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా పథకాల ఎంపికకు సంబంధించి గ్రామసభల్లో గందరగోళం నెలకొంది. అమలు నాటికి పరిస్థితి ఏవిధంగా ఉంటుందో వేచి చూడాలి మరీ.

## ఇల్లెందులో మంత్రి పొంగులేటి పర్యటన



ప్రజాపక్షం/భద్రాచలం : జిల్లాలోని ఇల్లెందు నియోజకవర్గంలో రెవెన్యూ, సమాచారా పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేయడంతో పాటు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఖమ్మం ఆర్అండ్‌బి రోడ్డ్ న ఉండి రాగబోయినగూడెం వరకు 1.5 కి.మీ బీటి రోడ్ పనులకు శంఖుస్థాపన చేశారు. రూ.1కోటితో నిర్మించిన డిజిటల్ గ్రంధాలయాన్ని మంత్రి ప్రారంభించారు. రూ.4 కోట్లతో చేపట్టనున్న బుగ్గవాగు సుందరీకరణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఇల్లెందు పట్టణంలోని 22వ వార్డులో సిసిరోడ్, డ్రైనేజీ నిర్మాణ పనులకు, మునిపల్ అతిధిగృహ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.పాకాలలో సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన స్మిమ్మింగ్ పనులను పరిశీలించారు. 23 వార్డులో 1.31కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంఖుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో ఎంఎల్ఏ కోరం కనకయ్యతో పాటు పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జాబితాలో పేరులేకుంటే తిరిగి దరఖాస్తు

### అదనపు కలెక్టర్ శ్రీ



ప్రజాపక్షం/వైరా : వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను బుధవారం అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ లబ్ధిదారుల ఎంపిక రిజిస్టర్ లిస్టును రిజిస్ట్రార్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో అర్హులు పేర్లు లేకపోయినా ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ది చేకూరుస్తామన్నారు. ఎవరికైతే లబ్ధిదారులకు పథకాలు అందలేదు వారు మరల దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. అనర్హులను ఎంపిక చేస్తే వారి వివరాలను అందించాలని ఆమె తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఏవిధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింతా వేణు, పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టియుడబ్ల్యుజె) ఐజెయు 2025 lనూతన సంవత్సరం డైరిని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సమస్యల కోసం పోరాడుతున్న యూనియన్ పనితీరును ప్రశంసించారు. కార్యక్రమంలో (టియుడబ్ల్యుజె) ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, స్తంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు మైసా పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధనాచారి, కళ్యాణ్, సత్యనారాయణ, మేడి రమేష్, బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భూమిలేని అందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



గ్రామసభల్లో అధికారులకు సిపిఐ వినతి



అర్హులైనవారికి సంక్షేమపథకాలు అందివ్వాలి

ప్రజాపక్షం/సత్తుపల్లి: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని ప్రతి కూలీ కుటుంబానికి అందే విధంగా చర్యలు చేపట్టాలని సత్తుపల్లి తహసీల్దార్‌కు సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. బుధవారం సత్తుపల్లి మండలం రామానగరంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, మహాలక్ష్మి పథకం అందే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జగన్, రమేష్, లక్ష్మి కాంతమ్మ, పద్మ, కొండ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం : అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, నివాస స్థలాలు లేని పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నూనె శశిధర్ కోరారు. బుధవారం త్రీటౌన్ పరిధిలోని 30వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఈమేరకు వినతిపత్రం అధికారులకు అందజేశారు. త్రీటౌన్ ప్రాంతంలో నగరంలోనే అన్ని ప్రాంతాల కంటే పేదలు అత్యధికంగా నివసిస్తున్నారని అనేక దశాబ్దాలుగా నివాస స్థలాలకు నోచుకోలేదన్నారు. రెక్కాడితే కాని డొక్కాడని పేదలకు రేషన్‌కార్డులు, నివాస స్థలాలు అందించాలని కోరారు. సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు భూక్యా రవీంధర్, దామర్ల రాము, నామ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాల సంక్షేమానికి చర్యలు



పోలీసు కమిషనర్ సునిల్‌దత్



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : పోలీసు అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పోలీసు కమిషనర్ సునిల్‌దత్ తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయం చేస్తానన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఏశోబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం వెంకటేశ్వర్లు, జానిమీయా, మోహన్‌రావు, పంతులు పాల్గొన్నారు.

భద్రాచలం : జిల్లా పోలీస్ అధికారుల వార్షిక క్యాలెండర్‌ను ఎస్‌పి రోహిత్ రాజ్ బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. ఎలాంటి సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి సత్యనారాయణ, కార్యాలయ ఏఓ మంజ్య నాయక్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హోంగార్డు ఆర్ఐ నర్సింహారావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యాక్షుడు ఏశోబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం



ప్రజాపక్షం/మధిర : తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు మహిళా సాధికారతే లక్ష్యంగా ఇందిరా డైరీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వరంగల్, హన్మకొండ అడిషనల్ డిఆర్‌డిఓలు కార్ సుధీర్, దాస్, అనీల్‌కుమార్, శ్రీకాంత్, సరిత తెలిపారు. బుధవారం మధిరలోని మహిళబూ సమాఖ్య కార్యాలయంలో జరిగిన సన్నాహాక సమావేశంలో వరంగల్, హన్మకొండ డిఆర్‌ఓలు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు , ఖమ్మం డిస్ట్రిక్ట్ అడిషనల్ డిఆర్‌డిఓ నూరుద్దీన్, ఇందిరా డైరీ ఎపిఎం జె.లక్ష్మణరావు, ఇందిరా మహిళా డైరీ అధ్యక్షులు కె.అన్నపూర్ణలు పాల్గొని ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరా డైరీ అధ్యక్షురాలు కె.అన్నపూర్ణ మాట్లాడుతూ డిప్యూటీ సిఎం, ఖమ్మం జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డిఆర్‌డిఓ అధికారుల సహాయ సహకారాలతో మధిర నియోజకవర్గంలో దశల వారీగా స్వయం సహాయక సంఘాల్లోని ఐఎండికి సభ్యత్వం వాటాధనం చెల్లించిన సభ్యులందరికీ వారి కుటుంబాలకు జీవనోపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మధిర ఎంఎంఎస్ అధ్యక్షులు కృష్ణవేణి, ఇంచార్జి అసిస్టెంట్ రిజిస్ట్రార్ కొండల్‌రావు, మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎపిఎంలు, సిసిలు, డైరీ సిసిలు, ఐఎండి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాల లబ్ధి



### జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికీ అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్‌నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్‌ను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో అర్హులు పేర్లు లేకపోయినా ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ది చేకూరుస్తామన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవ దరఖాస్తులను క్రోడీకరించి కొత్తగా రేషన్‌కార్డులు అందించేందుకు జాబితాను సిద్ధం చేశామని ఈ జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. రేషన్ కార్డులకు అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న, డివిజన్ ప్రత్యేకాధికారి, మున్సిపల్ ఏఈ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. నాలుగు పథకాలకు సంబంధించి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో బుధవారం 21వ డివిజన్ నుంచి 40వ డివిజన్ వరకు మొత్తం 20 డివిజన్లలో ప్రజాపాలన వార్డు సభలు నిర్వహించారు. ఈ వార్డు సభల్లో ఆయా డివిజన్ల ప్రత్యేకాధికారులు, వార్డు ఆఫీసర్లు, కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు.



### వైద్యసేవలపై నమ్మకం కల్పించాలి

వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కల్పించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తనిఖీ చేశారు. ప్రధాన ఆసుపత్రిలో వైద్య సేవలు అందించే విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించేందుకు అన్నిరకాల చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్యపరికరాలు, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు అందించాలన్నారు. రోగులకు అందించే భోజనం రుచికరంగా పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్య నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరుగుదొడ్ల మరమ్మతు పనులను పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్, పరిపాలన భవనం వైపు సిసి రోడ్ల నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రికి 10 ఏసిలు, రేడియాలజీ పోస్టులను వెంటనే భర్తీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించా రు. ఆసుపత్రి నుంచి రోడ్డు అవతలి మెడికల్ కళాశాలకు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిరణ్, ఆర్ఎంఒ డాక్టర్ రాథోడ్, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ జి.పార్వతమ్మ, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డిఆర్ఒ రాజేశ్వరి, ఆర్‌డిఒ నర్సింహారావు, కలెక్టరేట్ ఎఒ అరుణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ

హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య



**ప్రజాపక్షం/పరకాల :** నిరంతరం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రభుత్వ పథకాల విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన గ్రామసభ ను నిర్వహించారు. ఈ గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి రూపొందించిన ముసాయిదా జాబితాలోని పేర్లు చదివి వినిపించారు. గ్రామసభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శి కి లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి హెల్ప్ డెస్క్‌లో దరఖాస్తులు అందించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్ నాగరాజు,మండల ప్రత్యేకాధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఆర్ మేనేజర్ నవీన్ కుమార్, ఇతర అధికారులు, ఇందిరమ్మ గ్రామ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొలన్ పల్లి గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని అన్నారు. ప్రజాపాలన అనేది నిరంతర ప్రక్రియని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, ఎంపిడిఒ జె.కిషన్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మల్హార్ నాయక్, ఏవో వీరభద్రం, ఎపిఒ కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, గజ్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనం నడపండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** తమ కుటుంబం క్షేమం కోసమైన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని పోలీసు పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి వుంటుందని. జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఏసిపిలు సత్యనారాయణ,నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్,చంద్రశేకర్‌తో పాటు రోడ్డు రవాణా శాఖ ,పోలీసుశాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** వర్ధన్నపేట నియోజకవర్గం రెండవ డివిజన్ పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులైన కె ఆర్ నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రెండో డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, మాజీ కార్పొరేటర్ బానోతు సింగులాల్ కల్పన ఆధ్వర్యంలో జివిఎస్ ఆర్ కాలనీలోని సిసి రోడ్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు మాదాసి అజయ్. సోషల్ మీడియా వర్ధన్నపేట ఇన్చార్జ్ పుట్ట తిరుపతి, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుడు నమిల్ల భాస్కర్, గుండ్ల సింగారం గ్రామస్తులు గాది రాజయ్య, జిబిఎస్ఆర్ కాలనీ వాసులు కరుణాకర్, లింగాల జనార్ధన్, కుక్కమూడి వంశీ ,కుక్కల రాజు, లక్ష్మణ్, యాకయ్య, ప్రశాంత్, తాండూరు గోపి, మల్లయ్య, రాజేందర్ ,తిరుపతి, అరుణ, మహేందర్, సురేష్, నాగరాజు, అరుణ, స్రవంతి, శ్రీలత ,అంజలి తదితర కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో మహిళలు సభ్యులంతా పాల్గొన్నారు.

## నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** గ్రామసభల్లో నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు అన్నారు. బుధవారం ములుగులో సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్లు కానీ ఇతరత్రా పథకాలు అన్ని నిజమైన లబ్దిదారులకు మాత్రమే అందించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, ములుగు, వెంకటాపూర్ కార్యదర్శులు ముత్యాల రాజు, బండి నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల అయిలయ్య, మాతంగి శ్యామ్‌కుమార్, కుమ్మరి సాగర్, మణిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి సమ్మెతో సాధించుకున్న హమాలీ కూలీ రేట్లు

ఎఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్



**ప్రజాపక్షం/హనుమకొండ :** ఎఐటియుసి సమ్మెతో సాదించుకున్న హమాలీ కూలి రేట్లు సాధించుకున్నట్లు ఎఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్ తెలిపారు. హనుమకొండలోని అంబేద్కర్ భవనం పక్కన సివిల్ సప్లాయ్ హమాలీ గోదాంలో బుధవారం ఎఐటియుసి హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సివిల్ సప్లాయ్ హమాలీ కార్మికులకు ప్రభుత్వం కూలీ రేట్లు పెంచి జిఒ.ప్రకటించిన సందర్భంగా అధికారులకు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయీస్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీల ఎగుమతి, దిగుమతి హమాలీ రేట్లు ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి పెంచి, గత ప్రభుత్వాలు అమలు చేసిన హమాలీ రేట్లను ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయటానికి కాలయాపన చేయటంతో హమాలీ కార్మికులు చట్టబద్ధమైన సమ్మె నోటీసు ఇచ్చి 7 రోజులు సమ్మె చేస్తే ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చి హమాలీ రేట్లను పెంచుతూ జి.ఒ.విడుదల చేసిందని అన్నారు. సివిల్ సప్లయీస్‌కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర రేషన్ డీలర్ల అధ్యక్షులు బత్తుల రమేష్ లు హమాలీల సమ్మెకు సంపుభావం మద్దతు తెలియజేయటమే కాకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావటంతో శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి హమాలీ కార్మిక సంఘాల నాయకులతో సంప్రదింపులు జరిపి సమ్మెను ఆపాలని కోరటంతో సమ్మెను విరమించటం జరిగిందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంత కాలయాపన ప్రభుత్వం చేసి ఎట్టకేలకు గత అక్టోబర్ 4న జరిగిన చర్చల ఫలితంగా అంగీకరించిన వాటికి జిఒ విడుదల చేసినందుకు సివిల్ సప్లయీస్ కమిషన్ చౌహన్, హనుమకొండ జిల్లా జె.సి.వెంకట్ రెడ్డి, డిటి.మమత, ఇతరఅధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఏనాడు హమాలీ రేట్ల పెంపుదల జిఒ విడుదల, బకాయి రేట్ల చెల్లింపుకు ఆలస్యం జరుగలేదని, భవిష్యత్తులో సమ్మె చేసే పరిస్థితి రాకుండా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లాయ్ హమాలీ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కుక్కల మల్లయ్య, కొనుపుల భిక్షపతి, కుక్కల యాకయ్య, కన్నబోయిన కుమార్, దాసరి ఐలయ్య, ఆకుల సుధాకర్ ఎఐటియుసి గొర్లె మహేందర్ హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో 36 ఎకరాల సేద్యం కాని భూమి

**ప్రజాపక్షం/నెక్కొండ:** బుధవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జరిగిన గ్రామ సభలో మండల కేంద్రంలో 36 ఎకరాల వ్యవసాయం నికి అనుకూలంగా లేని సేద్యం కాని భూములను అధికారులు గుర్తించారు. ఆ 36 ఎకరాలు సర్వే నెంబర్లు ఎంత విస్తీర్ణం అనేది ప్రజలకు గ్రామ సభలో చదివి వినిపించారు. అధికారులు మాట్లాడుతూ, ఈ 36 ఎకరాలు సేద్యాన్నికి యోగ్యం కాని భూముల వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామని ప్రభుత్వం నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని వారు తెలిపారు. 36 ఎకరాలలో మండల కేంద్రంలో ఇండ్ల ప్లాట్లు, వెంచర్లు, రియల్ ఎస్టేట్లు, క్రషర్లు నిర్మించిన స్థలాలను గుర్తించామని అధికారులు తెలిపారు.

## గ్రామ, వార్డు సభల్లో చర్చించే ప్రతి అంశాన్నీ ప్రజలకు వివరించాలి

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** గ్రామ, వార్డు సభల్లో చర్చించే ప్రతి అంశాన్ని ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కలెక్టరేట్‌లోని క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గ్రామ, వార్డు సభల నిర్వహణ ప్రక్రియపై జూమ్ మీట్ ద్వారా సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను అమలుచేయనున్న నేపథ్యంలో లబ్ధిదారుల ముసాయిదా జాబితా చదివి వినిపించడం జరుగుతుందని ఇదే తుది జాబితా కాదన్నారు. లబ్దిదారుల ఎంపిక నిరంతరం కొనసాగుతుందన్నారు. నాలుగు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ సమీక్షలో జెడ్‌పి సిఇఒ మాధురీ షా, ఆర్డీవోలు గోపిరామ్, వెంకన్న, యూనిట్ 1,2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీప్యూటీ సిఇఒ సరిత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పోర్టల్‌లో దరఖాస్తులు నమోదు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సంబంధికత పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తహసీల్దార్లు, ఎంపిడిఒలతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా 26వ తేది నుండి అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల వంటి పథకాలకు సంబంధించి అన్ని గ్రామ పంచాయతి లు, మున్సిపల్ వార్డుల్లో ఈ నెల 21 నుండి 24 వరకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామసభలలో దరఖాస్తు దారుల జాబితాలో లేని ప్రజల నుండి దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్వీకరించడం జరుగుతుందని, స్వీకరించిన దరఖాస్తులను ఏరోజుకారోజు పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రశాంతంగా గ్రామ సభలు నడుస్తున్నాయని, ప్రజల సహకారం అందిస్తున్నారని అభినందించారు. ప్రతి రోజు 4 గంటల వరకు గ్రామసభల నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపిడిఒలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ కళాశాలను సందర్శించిన ఐఎఎస్ నిఖిల



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బాలికల వసతి గృహాలలో ఐఎఎస్ అధికారులు నిద్ర చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు జనగామలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను మంగళవారం రాత్రి ఐఎఎస్ అధికారి కె నిఖిల సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలను ఆమె సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వసతులు, కెరీర్ గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు చికెన్, మటన్, కోడిగుడ్లు, పండ్లు, స్నాక్స్ ఇస్తున్నారా అని నిర్వాహకులను అడిగి తెలుసుకుని అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.టిజిపిఎస్‌సి, యుపిఎస్‌సి కోసం సిద్ధం చేయాలని ఫ్యాకల్టీకి సూచించి మంగళవారం రాత్రి బసచేసి బుధవారం ఉదయం తిరిగివెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి, హాస్టల్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని, అందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు జంగేడు, 12, 13వ వార్డు కాశింపల్లి, భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామ సభలల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డీపీఓ నారాయణరెడ్డి, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయ ఇఒను వెంటనే సస్పెండ్ చేయాలి

బిజెపి రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గర్భాలయంలో ఇటీవల జరిగిన మధుప్రియ పాట చిత్రీకరణ వివాదాస్పదంగా మారింది. ఈ సందర్భంగా కాళేశ్వరం ఆలయంలో జరిగిన అపశ్రుతిని, ఫోక్ సింగర్ మధుప్రియ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి గర్భాలయంలో తలుపులు మూసి,దర్శనాలను నిలిపేసి సాక్షాత్తు స్వామి వారి సన్నిధిలో ఫోక్ సాంగ్ చిత్రీకరణపై కాళేశ్వరం ఆలయ కార్యాలయం ఎదుట బుధవారం బిజెపి రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అధికార పార్టీ ఈ నియోజకవర్గంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారుల ద్వంద్వ వైఖరి,ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. సాక్షాత్తు గర్భగుడిలో ఇఒతో పాటు దాదాపు 50 మంది సిబ్బంది మధ్యలో చిత్రీకరించిన తీరు కాళేశ్వర ఆలయ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా చేసిన ఆలయ ఈఓను వెంటనే సస్పెండ్ చేయాలని, మధుప్రియ చేసిన పాట షూటింగ్ డిలీట్ చేసి, వెంటనే మధుప్రియ, సంబంధిత యూట్యూబ్ చానెల్‌ను బ్యాన్ చేయాలని బిజెపి పార్టీ పక్షాన హెచ్చరించారు.యూట్యూబ్ చానల్ పై అధికారికంగా నిషేధం విధించాలని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, మాజీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, బొల్లం కిషన్,గోర శ్రీకాంత్, కాటారం, మాలహర్ రావు మండల అధ్యక్షులు పాగే రంజిత్, బండ శ్రీకాంత్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలీఫ్, కొక్కు శ్రీనివాస్, అడప లక్ష్మినారాయణ, ఐలయ్య యాదవ్,వంశీ, వెంకటేష్, మహేష్ బిజెపి నాయకులు ఉన్నారు.

## అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం హనుమకొండ న్యూ బస్టాండ్ రోడ్ హనుమాన్ టెంపుల్ దగ్గర హన్మకొండ 10వ డివిజన్‌లో మూడున్నర కోట్లతో స్మార్ట్ సిటీ లో భాగంగా రోడ్లు, డ్రైనేజ్ పనులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని 10వ డివిజన్ ని కాంగ్రెస్ అధికారం చేపట్టిన కొన్ని రోజులలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇకముందు కూడా ఇంకెన్నో అభివృద్ధి పనులను చే పట్టబోతున్నామని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ సిఎం నాయకత్వంలో గ్రేటర్ వరంగల్‌కు మరిన్ని నిధులు తీసుకొచ్చి వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, రోహిత్ సింగ్ టాగూర్, తోట పవన్, 10 డివిజన్ అధ్యక్షులు శోభన బోయిన కుమార్ యాదవ్, సైండ్ల శ్రీకాంత్, మంద రాకేష్, పల్లం రమేష్, మాడిశెట్టి సతీష్, జఫర్‌ఖాన్, షేక్‌యాకూబ్ పాల్గొన్నారు.

## ఉద్రిక్తతల మధ్య.. గ్రామసభ

పోలీసు బలగాలతో హాజరైన ఎమ్మెల్యే దొంతి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలు రెండో రోజు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో కొనసాగుతుండటంతో నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగే గ్రామ సభకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరు కావడంతో పోలీసులు భారీగా చేరుకున్నారు. బుధవారం నల్లబెల్లి మండలంలో రెండో రోజు జరిగే గ్రామసభలు నల్లబెల్లి, లెంకాలపల్లి, మూడుచెక్కలపల్లి, బుచ్చిరెడ్డిపల్లి, రుద్రగూడెం గ్రామాలలో అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేశారు. నల్లబెల్లి ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరు కావడంతో ఉద్రిక్త మధ్య గ్రామ సభను అధికారులు సభను ప్రారంభించారు. గ్రామ సభకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నాలుగు పథకాలైన, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డుల మంజురి, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందుతాయని చెప్పారు. అర్హులై ఉండి గ్రామ సభలో పేర్లు రాకపోతే మళ్ళీ అధికారులకు ధరఖాస్తు పెట్టుకోవాలని ప్రజలకు తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి మాజీ సర్పంచు నానబోయిన రాజారాంతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సట్ల శ్రీనివాస్ ,కొత్తపల్లి కోటిలింగాచారిలు రుణమాఫి కానీ రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించడంతో గ్రామసభ ఒక్కసారిగా వేడెక్కింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్‌డిఒ పొలం ఉమారాణి, మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్, ఎంపిడిఒ జి.నరసింహమూర్తి , తహాసిల్దార్ ఎం.క్రిష్ణా పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసగా గ్రామసభలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల అమలుపై చేపట్టిన గ్రామ సభలు రసాబాసగా జరుగుతున్నాయి. అర్హుల ఎంపిక విషయంలో అన్ని చోట్ల లొల్లిలొల్లి జరుగుతుంది. జనగామ జిల్లాలో మొదటి రోజు కొంత ప్రశాంతంగానే జరిగినా రెండో రోజు గర్షణలు జరిగాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు తలపడ్డారు. జనగామ మండలంలోని వడ్లకొండ, గానుగుపహాడ్, సిద్దెంకి, మరిగడి, ఓబుల్‌కేశవాపూర్, పెద్దపహాడ్, జనగామ పట్టణంలోని 8నుండి 14వార్డు వరకు జరిగాయ. వడ్లకొండలో గ్రామ సభకు భారీగానే జనం వచ్చారు. రేషన్‌కార్డులు, రైతు బరోసా, పథకాలతో పాటు ఇందిరమ్మలో ఆత్మీయ బరోసా పేర్లను చదివారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబందించిన పేర్లను చదవగా బిఆర్ఎస్‌కు చెందిన కొరనుపాక నరేష్‌కు సంబందించిన వారి పేరు జాబితాలో లేదు. దీనితో ఘర్షణ మొదలైంది. సభకు ఆటంకాలు జరిగాయి. కాంగ్రెస్‌కు చెందిన కొలునుపాలక విష్ణు మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు చెందిన వారు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. దీనితో ఇరువర్గాల మధ్య గర్షణ మొదలైంది. కాంగ్రెస్‌కు చెందిన వారు బిఆర్ఎస్ నాయకులపై దాడి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని రువర్గాలను సద్దుమనిపారు. ఓబుల్‌కేశవాపూర్, పెద్దపహాడ్ గ్రామాల్లోనూ స్వల్ప గర్షణలు జరిగాయి. జాబితాలు చదువుతున్న సందర్భంగా తమకు సంబందించిన వారి పేర్లు లేకపోవడంతో ఇతరులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. దీనితో గొడవలు జరుగుతున్నాయి. సిద్దెంకి గ్రామంలోనూ స్వల్పన ఘర్షణ జరిగింది.

**పథకాల అమలుపై అభ్యంతరాలు:** పథకాల అమలుపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో తమ పేర్లు లేకపోవడంతో పలువురు గర్షణకు దిగుతున్నారు. తాము ప్రజాపాలనలో ధరఖాస్తు చేసున్నా, సర్వే సందర్భంగా వివరాలు తెలిపినా తమ పేర్లు మాత్రం రాలేదన వాపోతున్నారు. ఇక భూమి ఉండి పట్టా పాస్‌బుక్ లేని వారు ఏటా 12వేల రూపాయలకు అర్హులు జాబితాలో పేర్లు రాగా భూమి పట్టాపాస్‌బుక్‌లో నమోదు అయినా తరువాత ఇబ్బందులు ఉంటాయని తెలిపిన క్రమంలో ఆందోళనకు గురవుతున్నారు. కొన్ని చోట్ల జాబతాలో పేర్లు రాకపోవడంతో గొడవలు జరుగుతుండగా కొన్ని చోట్ల రా.జకీయ గొడవలు జరుగుతున్నాయి.

## అమ్మ జన్మనిస్తే.. భద్రత పునర్జన్మనిస్తది

భూపాలపల్లి డిఎస్‌పి సంపత్ రావు

జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** అమ్మ మనకు జన్మనిస్తే రోడ్డు భద్రత అనేది పునర్జన్మను ఇస్తుందని భూపాలపల్లి డిఎస్‌పి సంపత్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధానీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొనీ జిల్లా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ నుంచి రాజీవ్ చౌరస్తా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డిఎస్‌పి సంపత్ రావు మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్లనే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా లక్షయాబై వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, తగిన జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించాలని, మర్డర్ కేసుల కంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుంద న్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధానీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది అందరి బాధ్యత గా భావించాలని అని అన్నారు. ప్రాణాల కంటే ముఖ్యమయినది ఏది లేదని, రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా భద్రత ప్రమాణాలు, తగిన జాగ్రత్తలు తప్పక పాటించాలని, మద్యం తాగి వాహనం నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని అన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని పేర్కొన్నారు. ఈ సంధర్బంగా సంధాని ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సై లు దాసరి సుధాకర్, శ్రీనివాస్, శ్రీలత, ఎఎన్‌విఐ సుందర్ లాల్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, శిక్షణ ఎస్సై గీత, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షో కేస్

# కళారంగం



## యుగ పురుషులు..

అత్యుత్తమ కళాకారులుగా గుర్తింపు సంపాదించి, ఇప్పటికీ ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్న మేటి కళాకారుల ఫొటో. ప్రముఖ నటుడు చార్లీ చాప్లిన్, 'ది వాల్ట్ డిస్నీ కంపెనీ' సహవ్యవస్థాపకుడు వాల్టర్ ఎలియాస్ డిస్నీ అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం, ఆర్కేడియాలో కలిసిన ఈ అపురూపమైన ఫొటో 1939 సంవత్సరం నాటిది. వీరిద్దరూ ఇప్పుడు మన మధ్య లేకపోయినా, వారి ఈ తరం వారికి కూడా తెలుసు. అందుకే వారు యుగపురుషులయ్యారు.

# నటనలోనూ భిన్న పద్ధతులు!



రంగస్థలం లేదా సినిమా లేదా టివి లేదా ఇతరత్రా వేదికలు... స్వరూపం ఎలాంటిదైనా, నటుడు లేదా నటి వ్యాపకంగా లేదా వృత్తిగా ఒక పాత్రను లేదా పాత్రలను పోషించడాన్ని నటన అనవచ్చు. ఇది ప్రాచీన కాలం నుంచి అత్యంత ప్రాచుర్యం పొందిన కళ. నటనను కొంత మంది వృత్తిగా స్వీకరిస్తే, మరికొందరు కాలక్షేపం కోసం నటిస్తుంటారు. నటులు ప్రదర్శించే దృశ్య ప్రదర్శనలను నాటిక లేదా నాటకం లేదా రూపకం అంటారు. గొప్ప నటులుగా ఎదగాలంటే ఆంగికం (అందమైన రూపం), వాచకం (మంచి కంఠస్వరం), అభినయం (హావభావాలతో ప్రేక్షకులను ఆకర్షించగల సామర్థ్యం) అనే మూడు లక్షణాలు ఉండాలి. కొంత మంది నటనలో జీవిస్తే, మరికొంత మంది నిజ జీవితంలో నటించేస్తూ, ఆత్మవంచన చేసుకుంటారు. ప్రపంచాన్ని నాటక రంగంగా, మనిషిని నటుడిగా పోలుస్తుంటారు తత్వవేత్తలు. అయితే, నటన అంటే నటించడమే కాబట్టి, అందులో వ్యత్యాసాలు ఉండకపోవచ్చని చాలా మంది అనుకుంటారు. గొప్పగా నటించడం లేదా సాధారణంగా నటించడం లేదా అధ్వాన్నంగా నటించడం అనే మూడు విధానాలే చాలా మందికి తెలిసిన నటక. కానీ, నటనలోనూ భిన్న పద్ధతులు ఉన్నాయి. ఉదాహరణకు శాస్త్రీయ నటన. శరీరం, వాచకం, ఊహ, వ్యక్తీకరించడం, మెరుగుదల, బాహ్య ఉద్దీపనలు, స్క్రిప్ట విశ్లేషణను ఏకీకృతం చేయడాన్ని శాస్త్రీయ నటన అంటారు. దీనిని, రష్యా థియేటర్‌లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన కాన్‌స్టాంటిన్ స్టాన్‌స్లావ్‌స్కీ, మిచెల్ సెయింట్ డెనిస్ వంటి వారు ప్రతిపాదించారు. స్టానిస్లావ్‌స్కీ పద్ధతిలో నటీనటులు, తమతమ పాత్ర లోతుల్ని గ్రహించి, అందుకు తగినట్టు తమ సొంత భావభావాలను జొప్పించాలి. పాత్రతో ఎంతగా మమేకమైతే, నటన అంత బాగా పండుతుంది. లీ స్ట్రాస్బెర్గ్ విధానం ప్రకారం, పాత్రలను అర్థం చేసుకోవడంలో, ప్రదర్శించడంలో ఆయా నటులకు సహకరించే సాంకేతిక శ్రేణి. మరో రకంగా చెప్పాలంటే, నటుడి హావభావాలకంటే సాంకేతికత ఎక్కువగా ఉపయోగపడుతుంది. అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ సంగీతం లేదా మిరుమిట్లు గొలిపే లైట్లతో సీన్‌ను పండించవచ్చు. నటనకు సాంకేతికత కూడా తోడైతే సీను పండుతుంది. అయితే, నటీనటులు ఇదే తరహాలో పాత్రలపై భావోద్వేగ, జ్ఞానపరమైన అవగాహనను పెంచుకోవడానికి, పాత్రలతో మమేకం కావడానికి వ్యక్తిగత అనుభవాలను పునాదిగా చేసుకోవాలి. ఇలావుంటే, స్టెల్లా అడ్లెర్, శాన్‌ఫోర్న్ మీస్నర్ వంటి ఇతర నటనా విధానాలు కూడా ప్రచారంలో ఉన్నాయి. కానీ, ఇవి అధికంగా స్టానిస్లావ్‌స్కీ, పరిమితంగా స్ట్రాస్బెర్గ్ విధానాల మేళవింపుతో కూడుకున్నది. కొంత మంది రంగస్థల నటులు ఈ విధానాలను అనుసరించడాన్ని 'నటన'గా గుర్తించరు. మితిమీరిన సాంకేతిక కారణంగా సహజమైన నటనకు తెరపడుతుందని వారి వాదన. ఇదే సమయంలో, 'మానసిక భౌతిక విధానం' పేరుతో మైఖేల్ చెకోవ్ కొత్త నటనా పద్ధతిని అభివృద్ధి చేశాడు. దీనిలో పరివర్తన, ప్రేరణతో పని చేయడం, ఊహ, అంతర్గత లేదా బాహ్య సంజ్ఞలు ప్రధానమైనవి. ఈ పద్ధతిని జాన్ నికల్సన్, క్లింట్‌ఈస్ట్‌వుడ్, మార్లిన్ మన్రో, యూల్ బ్రిన్నర్ వంటి హాలీవుడ్ నటీనటులు అనుసరించారు. పేరుప్రఖ్యాతులు ఆర్జించారు. స్థూలంగా చూస్తే, మీస్నర్ టెక్నిక్ ప్రకారం నటుడు ఇతర నటులపై సంపూర్ణంగా దృష్టి కేంద్రీకరించాలి. సన్నివేశం జరుగుతున్నప్పుడు ప్రేక్షకులకు నటీనటులు మరింత ప్రామాణికంగా ఉండే వాతావరణాన్ని సృష్టించడమే ఈ విధాన ప్రధాన లక్షణం. స్టానిస్లావ్‌స్కీ పద్ధతి కూడా ఇంచుమించు ఇదే రీతిలో ఉంటుంది. స్టెల్లా అడ్లెర్ టెక్నిక్ ఇందుకు కొంత భిన్నంగా ఉంటుంది. ఒక పాత్ర స్వభావాన్ని ఊహించి, ఆ పాత్రలో నటుడు ఒదిగిపోతాడు. అంటే ఎక్కడా నటన కృతకంగా కనిపించదు. మీస్నర్, స్టానిస్లావ్‌స్కీ విధానాల ఆధారంగా ప్రాక్టికల్‌ఈస్తెటిక్స్‌ను డేవిడ్ మామెట్, విలియమ్ హెచ్. మాసీ అభివృద్ధి చేశారు. సందర్భం, నటీనటుల భావోద్వేగ ప్రమేయం కంటే ప్రేక్షకుల ప్రతిబింబ నిర్లిప్తతపై ఆధారపడే 'ఎపిక్ డ్రామా' శైలిని బెర్టోల్ట్ బ్రెక్ట్ రూపొందించాడు. రుమేనియన్ స్కూల్ ఆఫ్ యాక్టింగ్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన అయాన్ కోజర్ సహజసిద్ధమైన నటనకే ప్రాధాన్యం ఇచ్చాడు. విధానాలు, అనుసరణలు ఎన్ని ఉన్నా, నటీనటుల అంతిమ లక్ష్యం మాత్రం ప్రేక్షకులను రంజిప చేయడం. వారి ప్రశంసలు అందుకోవడం. వారికి ఒక గొప్ప దృశ్యకావ్యాన్ని తిలకించిన అనుభూతిని మిగిల్చడం.



స్టాన్‌స్లావ్‌స్కీ



లీ స్ట్రాస్బెర్గ్

# ప్రదర్శనల రికార్డు..





అకాథా క్రిస్టీ రచించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'మౌస్ ట్రాప్' నాటకం తొలుత రేడియోలో ప్రసారమైంది. లండన్ వెస్ట్ ఎండ్‌లో ఉన్న సెయింట్ మార్టిన్ థియేటర్‌లో ఈ నాటకాన్ని మొట్టమొదట 1952 అక్టోబర్ 6న ప్రదర్శించారు. ఆ తర్వాత అడపాదడపా అక్కడ ఈ నాటక ప్రదర్శన జరిగేది. అయితే, 1974 నుంచి 2020 మార్చి 16 వరకూ విరామం లేకుండా ఆ నాటకాన్ని ప్రతి రోజూ ప్రదర్శించారు. కొవిడ్ మహమ్మారి కారణంగా ఈ ప్రదర్శన నిలిచిపోయింది. ప్రేక్షకుల కోరికపై, 2021 మే 17న తిరిగి ప్రదర్శనలు మొదలయ్యాయి. ఇప్పటి వరకూ ఈ నాటకాన్ని 29,500 కంటే ఎక్కువ పర్యాయాలు ప్రదర్శించారు. సెయింట్ మార్టిన్ థియేటర్ ముఖద్వారం వద్ద ఈ ప్రదర్శనకు సంబంధించిన శాశ్వత బిల్‌బోర్డ్ ఉంది. అంతేకాదు, అక్కడి చెక్క కౌంటర్ వద్ద ప్రదర్శన సంఖ్య రాసి ఉంటుంది. అక్కడ సెల్ఫీలు తీసుకోవడానికి అభిమానులు క్యూ కడతారు. ఏది ఏమైనా, ఒక నాటకం క్రమం తప్పకుండా వేలసార్లు ప్రదర్శితం కావడం, ప్రేక్షకులు కూడా అదే స్థాయిలో ఆదరించడం అరుదైన విషయం. ఈ రికార్డును మరో నాటకం అధిగమించడం ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యమనే చెప్పాలి.





## చరిత్ర

ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా, చిన్న-మాండ్యం మండలి, వందాటి గ్రామంలో లభించిన తామ్ర పత్రం ఇది. ఈ పత్రానికి ఇరువైపులా తెలుగులో రాసిన సమాచారం నిక్షిప్తమై ఉంది. అందులోని వివరాల ప్రకారం, శక సంవత్సరం 1515 శ్రావణ శద్ధ పంచమి లేదా క్రీస్తు శకం 1593 జులై 22, ఆదివారం రోజున కంచిలో జారీ చేసిన ఉత్త-ర్వుల పాఠం. తమ ప్రాంతానికి సంబంధించిన కొన్ని సౌకర్యాల విషయంలో పలనాటివారు (వెలమలు), బాడుగులవా రు (యాదవులు) మధ్య వివాదం తలెత్తింది. సమస్య ఎంతకూ పరిష్కారం కా కపోవడంతో, కంచి ఏకాంబరే-శ్వరార్ ఆలయం ధర్మకర్తలను పలనాటివారు ఆశ్రయించారు. కంచి రాంరెడ్డి నేతృత్వంలో, పృథ్వీశెట్టి, రాయనమంత్రి భా స్కరన్న సభ్యులుగా ఉన్న ధర్మకర్తల బృందం, ఆలయ ముఖ మండపంలో సమావేశమైంది. ఇరు వర్గాల వాదనలు విన్న తర్వాత, బాడుగులవారికి అనుకూలంగా తీర్పుని-చ్చింది. ఆ తీర్పునే రాగి పత్రంపై లిఖించారు. చరిత్ర తెలుసుకోవనికి ఇలాంటి తామ్రపత్రాలు, రాతి శాసనాలు ఎంతగానో ఉపయోగపడతాయి.

## ఆదిమానవులు కదలాడిన నేల..

మన దేశంలో ఆదిమానవుల జాడలు కనుగొన్న ప్రాంతాలలో ముఖ్యమైనది, మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న భీమ్ బెట్కా. అమర్ కంటక్ నదీ తీరంలో రతపాని వన్య ప్రాణి అభయారణ్యంలో ఈ గుహలు ఉన్నాయి. ఆదిమానవులకు, క్రూరమృగాలకు ఆలవాలంగా ఉండేదని చరిత్రకారులు అంటారు. పురాణాల ప్రకారం, జూదంలో రాజ్యం కోల్పోయిన తర్వాత పాండవులు ఈ గుహలో కొంతకాలం తల దాల్చుకున్నారు. స్థానికుల కథనాల ప్రకారం ఈ గుహలు ఒకప్పుడు బౌద్ధారామాలు. 1888లో పురావస్తు శాఖ జరిపిన పరిశోధనల్లో, సుమారు 15000 ఏళ్ల క్రితం ఆదిమానవుడు ఈ గుహల్లో నివసించాడు. ప్రముఖ పురాతత్వ శాస్త్రవేత్త విఎస్ వకాన్కర్ ఒకసారి రైలులో భోపాల వెళుతుండగా, యూరోప్‌లో తాను చూసిన గుహలను పోలివున్న గుహలను గమినంచాడు. 1957లో ఆయన తన బృందంతో కలిసి, భీమ్ బెట్కా చేరుకొని, పరిశోధనలు జరిపాడు. మన దేశంలో తొలి ఆదిమానవుడు ఇక్కడి నుంచే వచ్చాడని నిర్ధారణకు వచ్చారు. ఈ గుహల్లో లక్ష సంవత్సరాలకు పూర్వం హోమోఎరక్టస్ ఆదిమానవులు జీవించి ఉంటారని అంచనా. ఇక్కడ మొత్తం 750 గుహలు ఉన్నాయి. వాటిలో 243 భీమ్ బెట్కాకు, 178 లకర్ జువార్ వర్గానికి చెందినవి. ఇక్కడి కొన్ని గుహల్లో కనిపించే మెయింట్స్ కనీసం 30,000 సంవత్సరాల క్రితం నాటివని అంచనా. ఈ చిత్రాలకు, సైట్ పరిసరాల్లోని 21 గ్రామాల ప్రజలు పాటించే సాంస్కృతిక సంప్రదాయాలకు దగ్గర పోలికను పరిశోధకులు గుర్తించారు. గుహల్లోని చిత్రాలను సంరక్షించడానికి పురావస్తు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. చారిత్రక ప్రాధాన్యంగల ఈ గుహలను 2003లో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తించింది.



## మైనింగ్ సూపర్‌వైజర్ల బదిలీలను నిలిపి వేయాలి

### సింగరేణి గుర్తింపు సంఘం నేతలు సీతారామయ్య, రాజ్ కుమార్



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న మైనింగ్ సూపర్‌వైజర్ సిబ్బంది బదిలీలను నిలుపుదల చేసి త్వరలో ప్రారంభం కానున్న వికె7 ఓపెన్ క్యాస్టులో సర్దుబాటు చేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి జనరల్ మేనేజర్‌కు యూనియన్ ప్రతినిధుల బృందం వినతి పత్రం అందించి సమస్యలను అధికారికి వివరించారు. చర్చల అనంతరం నాయకులు మాట్లాడుతూ, 2016లో అప్పటి గుర్తింపు సంఘం చేసిన తప్పుడు ఒప్పందంతో జెఎంఇటీల ప్రమోషన్లలో అన్యాయం జరుగుతోందని, వీరు చేసిన ప్రమోషన్స్ ఒప్పందం కొందరికే ఉపయోగపడిందని, ప్రతి ఒక్కరికి బ్రిగేడ్ అవర్మేన్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరామన్నారు. గతంలో బదిలీపై వచ్చిన వారిని మరల కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేయడం వలన వారి కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యకు పరిస్కారం చూపాలన్నారు. వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన మైనింగ్ సిబ్బందికి సెటిలింగ్ అలవెన్సు మంజూరు చేయాలని కోరామని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జున రావు, రమణ మూర్తి, రాంగోపాల్, కిష్టాఫర్, సాయి పవన్, దార శివ తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సిపిఐ ధర్మసాగర్ గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక బుధవారం కర్ర రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతుబంధు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్లు వచ్చిన వారికి మళ్ళీ ఇండ్లు లిస్టులో పేర్లు వచ్చాయని ప్రతి గ్రామంలో విమర్శలు ఉన్నందున వెంటనే రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వ అధికారులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత స్వాతంత్ర్యాన్ని గుర్తించం అని, అయోధ్య రామాలయాన్ని నిర్మించిన నాటి నుండే ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిందని ఆర్ఎస్ఎస్ నేత మోహన్ భగవత్ చెప్పడం భారత ప్రజలను అవమాన పరచడంలో ఒక భాగం అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్‌ను అవమానకరంగా భారత హోం మంత్రి అమిత్ షా ఈ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం బాధాకరం అన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభల ద్వారా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, పింఛన్లు, ధరణి తదితర అంశాలపైన అరులైన వారిని గుర్తించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తామని, అర్హులైన వారు ఇళ్ల స్థలాలు పక్క ఇల్లు లేక గ్రామాలలో బడుగు బలహీన వర్గాలు దళితులు కడు పేదరికంలో జీవిస్తున్నారని, దరఖాస్తు చేసుకున్నవారు అందరికీ అందించే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో ధర్మసాగర్ గ్రామ శాఖ కార్యదర్శి చిలుక బాబు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, నాయకులు మాలోతూ శంకర్ నాయక్, బట్టు మల్లయ్య, కొట్టే వెంకటేష్, కొట్టే ప్రభాకర్, రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



### తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాతంత్ర వ్యక్తులు, సంస్థలు, పార్టీలు, ప్రజలపై ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. మంచిర్యాల పట్టణంలోని రామసుధ కన్వెన్షన్‌లో సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సదస్సులో రాజ్యాంగం ప్రాముఖ్యతపై ఆయన ప్రసంగించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేందుకు అనేక మార్లు ప్రయత్నాలు జరిగాయని తెలిపారు. 2014 సంవత్సరంలో నాటి ప్రధాని వాజ్‌పేయి హయాంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కమిటీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దీనిపై ప్రజలు, రాజకీయ పార్టీల నుంచి వ్యతిరేకత రావడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారని చెప్పారు. ప్రస్తుత మోదీ నేతృత్వంలోని కేంద ప్రభుత్వంలో రాజ్యాంగాన్ని మార్చాలని కోరుతూ ఒక సభ్యుడు పార్లమెంటులో ప్రైవేటు మెంబర్స్ బిల్లును ప్రవేశపెట్టారని తెలిపారు. ఇలా రాజ్యాంగాన్ని తిరగరాసేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని, పలువురు అధికార పార్టీ ఎంపిలు, మంత్రులు ఆ దిశగా ప్రకటనలు కూడా చేశారని పేర్కొన్నారు. ఇప్పటి కే పలుమార్లు రాజ్యాంగ మౌ లిక సూత్రాలను మార్చాలని ప్రయత్నాలు జరిగాయని, రాజ్యాంగంలో సెక్యులరిజం, సోషలిజం అనే పదాలను కూడా తొలగించాలనే డిమాండ్‌లు వచ్చాయన్నారు. వాటిని తొలగించాల్సిన అవసరం లేదని ఇటీవల సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఒక కేసులో స్పష్టమై న తీర్పు నిచ్చారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ 1925 లో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని, ఈ పార్టీ దున్నేవానికే భూమి అంశాన్ని దేశ ఎజెండాలోకి తెచ్చిందని, అనేక ప్రజానుకూల చట్టాలను తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించిందన్నారు. ఇప్పటికైనా ప్రజాతంత్ర, లౌకిక పార్టీలు, వామపక్షాలు ఒక్కటిగా కలిసి ముందుకు వెళ్లడం ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకునే అవకాశం ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మ ణ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూ నియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, ఖలిందర్ ఆలీ ఖాన్, జోగుల మల్లయ్య, రేగుంట చంద్రశేఖర్, బొల్లం పూర్ణిమ, చిప్ప నరసయ్య, లింగం రవి, మిట్టపల్లి శ్రీనివాస్, కారుకూరి నాగేష్, ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు ముస్కే సమ్మయ్య, బాజీ సైదాలు పాల్గొన్నారు.





## ఎఐటియుసి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడలో టిఎస్ బిల్డింగ్, కన్‌స్ట్రాక్షన్స్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి అనుబంధం జిల్లా 3వ మహాసభ, ఫిబ్రవరి 21న వేములవాడలోని ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని, అమరవీరుల స్థూపం వద్ద కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ, భవన నిర్మాణంలో పని చేస్తున్న సుతారి, సెంట్రింగ్, వెల్డర్, ఎలక్ట్రిషన్, ఫ్లంబర్, వడ్రంగి, బిల్డింగ్ రంగానికి సంబంధించిన అన్ని రకాల కార్మికులు ట్రాక్టర్ లేబర్, డ్రైవర్స్ అందరూ ఈ మహాసభను విజయవంతం చేయాలని అన్నారు. 55 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని, ఆక్సిడెంట్‌కు 10 లక్షల రూపాయలు,సహజ మరణం 5 లక్షలు,డెలివరీ 1 లక్ష, మ్యారేజ్ 1 లక్ష ఇవ్వాలని, థంబ్ సిస్టమ్ రద్దు చేయాలని, ఆన్లైన్ రద్దు చేసి కార్మికులకు బెనిఫిట్స్ అందించాలని, 1996లో కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల జిఒ తీసుకువచ్చిన తరువాత రెన్యువల్ లేకున్నా కార్మికులకు బెనిఫిట్స్ అందించెదని,కానీ బిజెపి వచ్చిన తరువాత కార్మిక చట్టాలను ఎత్తివేసి, జిఒలు అమలు పరచకుండా చేస్తోందని, కార్మికుల పొ ట్టలు కొట్టే విధానాలు మానుకోవాలని, భవన నిర్మాణ సంక్షేమ నిధిలో ఉన్న డబ్బులను ఇతర రంగాలకు వాడకుండా ఉండాలని, కార్మికులకు మాత్రమే బెనిఫిట్స్ అందేలా చూడాలని అన్నారు.

## నూతన జాతీయ విద్యావిధానం రాజ్యాంగ స్ఫూర్తికి ప్రమాదకరం

### ఫిబ్రవరి 9, 10 తేదీల్లో హైదరాబాద్‌లో ఎఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు : మచ్చ రమేష్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాజ్యాంగ స్ఫూర్తికి అత్యంత ప్రమాదకరంగా జాతీయ నూతన విద్యావిధానమని, దీని రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఫిబ్రవరి 9,10 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే ఎఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను విజయవంతం చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ జిల్లాలో స్థానిక జిల్లా కార్యాలయంలో ఎఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాలను జిల్లా సమితి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం 2020 పేరుతో విద్యను పూర్తిగా తమ ఆధిపత్యంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ విద్య కేంద్రీకరణ, కార్పొరేటీకరణ, వ్యాపారీకరణను, కాషాయీకరణను ప్రోత్సహించే నిర్ణయాలు చేస్తున్నదని, నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతీసే ప్రయత్నం కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలకు బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తారని ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్సిటీలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యావిధానంలో ఎక్కడ ఉచిత విద్య అనే పదాన్ని పొందుపర్చకుండా నూతన జాతీయ విద్యావిధానంలో పేదవారికి ఉచిత విద్య లేనట్లేనని పేర్కొన్నారు. తక్షణమే జాతీయ నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యాసంవత్సరం ముగింపు దశకు వస్తున్నా ఇంకా రాష్ట్రవ్యాప్తంగా 7850 వేల కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై చర్చించేందుకు ఫిబ్రవరి 9, 10 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే ఎఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు వేదిక కానున్నాయని, విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరా రు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, ఉపాధ్యక్షులు కనకం సాగర్, జిల్లా నాయకులు తదితరులున్నారు.

## 25న మానుకోటను ఎరుపెక్కిద్దాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి పిలుపు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి (తొర్రూరు):** సిపిఐ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 25న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని, మానుకోటను ఎరుపెక్కిద్దాం కదలిరండని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి పిలుపునిచ్చారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని విశ్రాం తి భవనంలో ఏర్పాటు చేసిన సిపిఐ మండల ము ఖ్యనాయకుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యద ర్శి బి.విజయసారథి, రాష్ట్ర సమితి సభ్యులు తమ్మె ర విశ్వేశ్వరావు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాట నేత, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ తీగల సత్యనారాయణరావు విగ్రహావిష్కరణ, సిపిఐ కార్యాలయం జంక్షన్ మూడుకొట్ల సెంటర్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్, ఎంపి పోరిక బలరాంనాయక్ వి చ్చేస్తున్నారని ఆయన తెలిపారు. మహబూబాబాద్ ప్రజలకు సేవలు అందించిన మహానేత విగ్రహావిష్కరణ బహిరంగసభకు వేలాదిగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓను బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్‌కుమార్, బూరుగు యాదగిరి, మందపురి శ్యామ్, ముద్రబోయిన వెం కన్న, గణపురం లక్ష్మ ణ్, గూడేలి ఎల్లయ్య, సైరెట్ నరసింహారెడ్డి, యాకయ్య, చంద్రయ్య, మల్లయ్య, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థులకు పతకాలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** నగరంలోని కొత్తపల్లిలోగల అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు యునిఫైడ్ కౌన్సిల్ జాతీయ జి.కె. ఒలంపియాడ్‌లో అత్యుత్తమ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేషాత్మకంగా తెలపాలని, తద్వారా వివిధ అంశాల పట్ల అవగా హన పెరుగుతుందన్నారు. ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పిస్తామన్నారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిధ పరీక్షలకు ఎంపిక చేస్తామని, ఈ క్రమంలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి జికె ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందిన బి.విహార్(4వ), వి.విహాన్‌శౌరి(4వ), ఎ.అక్షయగ్న(6వ), డి.సమ్మితారెడ్డి (6వ),యం.శివేన్‌రెడ్డి (7వ), వి.జయ ంత్ క్షేత్రజ్ఞ(8వ), ఇ.ఆరుష్‌పటేల్(9వ)లు పతకాలు సాధించారని, ప్రాంగణంలో ఏర్పా టు చేసిన సభలో శుభాభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## ఆడపిల్లలను ప్రోత్సహించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఆడపిల్లలను ప్రోత్సహించాలని, బాలికను సమాజంలో ఎదగనివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బేటి బచాఓ బేటి పడాఓ కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ బస్టాండులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలను రక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. బేటి బచావో బేటి పడావో పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ బాలికల అణచివేతకు వ్యతిరేకంగా బేటి బచాఓ బేటి పడాఓ విజయాలను సాధించిందని, బాలికల రక్షణకు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం కలిసి కట్టుగా పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి కె.సబిత, డిసిపివో పర్వీన్, సిడబ్ల్యూసి చైర్మన్ ధనలక్ష్మి, కో ఆర్డినేటర్లు శ్రీలత, సంపత్, ఆర్టీసి డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి, డిపో మేనేజర్లు విజయ మాధురి పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు విడుదల అనంతరం పథకాలు అమలు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి.ఉస్మాన్

**ప్రజా పక్షం/మెట్‌పల్లి:** అర్హులుగా గుర్తించే రేషన్ కార్డులను విడుదల చేసిన తరువాతే మిగితా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఐ జిల్లా, కార్యవర్గ సభ్యులు ఎండి. ఉస్మాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ పరిధిలో ఓ పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో అర్హులుగా గుర్తించి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, మిగిలిన పథకాలకు రేషన్ కార్డు ఆధారంతో లబ్ధిదారులకు ఎంపిక చేయాలన్నారు. ప్రజలలో గందరగోళం నెలకొని ఈ పథకాలపై అసలైన లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు, ఈ విషయంపై స్పందించి ముందు రేషన్ కార్డులను మంజూరు చేసి దాని ఆధారంగా ప్రభుత్వ పథకాలు ఎంపిక చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## భూ అక్రమణదారులకు రైతు భరోసా నిలిపి వేయాలి

### రెవెన్యూ అధికారులకు బాధిత కుటుంబసభ్యులు విజ్ఞప్తి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** మా భూములను అక్రమంగా పట్టా చేసుకున్న వారికి రైతు భరోసా నిలిపి వేయాలని, భూ ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మడిపల్లి గ్రామ సభలో రెవెన్యూ అధికారులకు బాధిత కుటుంబ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పాత రెవెన్యూ రికార్డుల ఆధారంగా తిరిగి మా పేర్లు నమోదు చేయాలని, బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మడిపల్లి గ్రామ పంచాయతీ వద్ద జరిగిన గ్రామ సభలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు బాధిత కుటుంబానికి చెందిన తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై ఎన్నో సార్లు రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి అక్రమ పట్టాను రద్దు చేసి రెవెన్యూ రికార్డుల లలో తిరిగి మా పేర్లు పాత రికార్డు ల ఆధారంగా నమోదు చేసి, అక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ ఆక్రమణ దారులకు రైతు భరోసా నిలిపి వేయాలని కోరుతూ రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## నారాయణపూర్ గ్రామసభలో ఉద్రిక్తత

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని నిలదీసిన మహిళలు



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని నారాయణపూ ర్‌లో బుధవారం గ్రామసభలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి గ్రామస్తుల నుంచి నిరసన సెగ తగిలింది. గ్రామసభలోమంత్రిమాట్లాడుతుండగా నారాయణపూర్, ఇస్తారుపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టులో భాగంగా తమ గ్రామాలను ముంపు గ్రామాలుగా ప్రకటించాలని,తగిన నష్టపరిహారం చెల్లించాలని పలువురు మహిళలు డిమాండ్ చేస్తూ ఒక్కసారిగా లేచి వేదిక వద్దకు వచ్చే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకోవడంతో సభ వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందిస్తూ నారాయణపూర్, ఇస్తారుపల్లి గ్రామాలను ముంపు గ్రామాలుగా ప్రకటించి తగిన నష్టపరిహారం చెల్లిస్తామని హామీఇచ్చారు. గ్రామస్తులు, మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రత బ్యానర్ల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆద్వర్యంలో రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా రోడ్డు భద్రతకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామ సభకు హాజరై మంత్రి బుధవారం ఈ బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషినల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, డిటివో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్‌లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు

### త్వరలో రేషన్ కార్డులతో 6కిలోల సన్నబియ్యం సరఫరా
### అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ.. ఆందోళన చెందొద్దు
### అపోహలు, తప్పుడు వార్తలు నమ్మొద్దు
### మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నంప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/వేములవాడ :** రాష్ట్రంలోని చివరి లబ్ధిదారుడి వరకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝులతో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు, రైతులకు, రైతు కూలీ లకు, నిరుద్యోగులకు, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని, జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 43 వేల 100 ఎకరాలకు సాగు నీరు అందించే రుద్రమ్మ ప్రాజెక్టును మొదటి ప్రాధాన్యతలో పెట్టామని, ఈ పనులను త్వరలో ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన మంత్రిని విజ్ఞప్తి చేశారు. రుద్రంగి మండలం మానాల లో పాత చెరువు కొత్త చెరువుకు లిఫ్ట్ అందించే త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఉండవని , మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రాథమికంగా ఇంది రమ్మ ఆత్మీయ భరోసా క్రింద 103 , రైతు భరోసా క్రింద 1927 , నూతన రేషన్ కార్డుల కోసం 802, ఇందిరమ్మ ఇండ్ల కోసం 1375 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం మంత్రులు కలికోట సూరమ్మ ప్రాజెక్టునులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేసి, ప్రాజెక్ట్ పరిధిలోని భూములకు సాగునీటిని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన ఇతర పనులకు అన్ని నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఎస్‌పి అఖిల్ మహాజన్, ఎఎస్‌పి శేషాద్రిని రెడ్డి, డిఆర్‌ఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎడి మైన్స్ క్రాంతి కుమార్, కో ఆపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రంలోని అన్ని వర్గాల జీవన ప్రమణాలు పెంచుతాం

**ప్రజాపక్షం/ధర్మపురి :** రాష్ట్రంలోని రైతులు, రైతు కూలీలు, దళితులు, గిరిజనులు, బిసిలు, మైనార్టీలు, విద్యా ర్థులు, నిరుద్యోగుల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, దీనికి ప్రజల సంపూర్ణ సహకారం మద్దతు అందించాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైనా గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ కార్య క్రమంలో రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలతో కలిసి మంత్రి ఉత్తం కుమార్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. దానిలో భాగంగా బుధ వారం నిర్వ హిస్తున్న గ్రామ సభ ద్వారా నూతనంగా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలకు అర్హు లైన లబ్దిదారుల దరఖాస్తుల స్వీకరణ జరుపుతున్నామని ఇది నిరంతర ప్రక్రియగా ఉంటుందని అర్హులెవరూ ఆందోళన చెందవద్దని చెప్పారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.

## అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ

### అపోహలు తప్పుడు వార్తలు నమ్మొద్దు : కలెక్టర్



**ప్రజాపక్షం/ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రై తుభరోసా పథకాలు, రేషన్ కార్డులు అర్హులందరికి అందిస్తామని, దరఖా స్తు సమర్పణకు చివరి తేది ఏమి లేదని, అపోహలు, తప్పుడు వార్తలు నమ్మొద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కా ర్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో గ్రామ, వార్డు సభలకు 21వ తేదినుండి 24వ తేది వరకు శ్రీకారం చుట్టగా బుధవారం ఎల్లారెడ్డి మండలం పదిర ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లా డారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసా గుతుందని వెల్లడించారు. అర్హులందరికి ఆయా పథకాలు అమలు చేస్తా మని, గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని స్పష్టం చేశారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు అర్జీలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామచంద్రం, ఎంపిఒ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందేలా చర్యలు



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### డి- 83, డి- 86 కాలువల సాగునీటి విడుదలపై కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్సారెస్పీ కాలువల సాగునీటి విడుదలపై సంబంధిత అధికారులతోసమీక్షించారు.పెద్దపల్లి జిల్లాలో డి–83, డి–86 కాలువల వివ రాలను అధికారులు మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ, జిల్లాలో యాసంగి పంటకు ఎస్సారెస్పీ ప్రాజె క్టు పరిధిలో డి–83, డి–86 కాలువల ద్వారా సాగు నీరు నిర్దేశిత షె డ్యూల్ ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని, యాసంగి పంటకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు తయారు చేసుకున్నామని, వారం విడిచి వారం ఆన్ ఆఫ్ పద్ధతిలో ఇప్పటి వరకు రెండు తడుల నీటిని అధికారులు విడుదల చేశామని, 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడో తడి సాగునీటి విడుదల ఉన్నందున, చివరి ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లే విధంగా నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సాగు నీటి విడుదల అంశంలో ఎక్కడ ఎటువంటి లోపం రాకుండా అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ సాగునీరు సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉండేలా చూ డాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శ్రీనివాస్, ఈఈ ఇరిగేషన్ సుల్తానాబాద్ ప్రసా ద్, ఈఈ మంథని బల్ రామయ్య,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

### దివ్యాంగులకు ఆన్‌లైన్ దరఖాస్తులు

ఫిబ్రవరి 2లోపు స్వయం ఉపాధి పథకాలకు దివ్యాంగులు ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు స్వ యం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం మన పెద్దపల్లి జిల్లాకు 2024–25 ఆర్థిక సంవత్సరానికి 50 వేల విలువ గల 17 యూనిట్ల మంజూరు చేయడం జరిగిందని 23 నుండి ఫిబ్రవరి 02, 2025 వరకు ఆసక్తి గల దివ్యాంగులు తమ దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా www.tsobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్ లైన్‌లో నమోదు చేసుకున్న దరఖాస్తుతో పాటుగా సంబంధిత ధ్రువ పత్రముల తో దివ్యాంగులు సంబంధిత మండల పరిషత్తు అధికారి లేదా మున్సిపాల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.అర్హత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , ఇతర వివరాలకు ఫోన్ నెం. 9440852495 నందు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎలక్షన్ల ముందు పరమాన్నాలు..ఇప్పడు పంగనామాలు?

### * ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా!
### *మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి :** ఎలక్షన్ల ముందు అందరికి పరమాన్నరని..ఇప్పుడు అందరికి పంగనామాలు పెడుతున్నా రని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని, ప్రతిసారి 30 నుండి 40 రూపాయల ఖర్చు అవుతుందన్నారు. ప్రజాపాలన కార్య క్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్‌లైన్ చేయటంలో ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. బుధవారం సిద్దిపేట మున్సిపల్ 15వ వార్డు గాడిచర్లపల్లిలో నిర్వహించిన గ్రామసభలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ పూర్తవుతుందని కాని గాడిచర్లపల్లి చిన్న గ్రామం ఇక్కడ రుణమాఫీ కాని రైతులే ఎక్కువ అని విమర్శించారు. ప్రజాపాలనలో రుణ మాఫీ కాలేదని దరఖాస్తులు వచ్చాయన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో ఉండటం కాదని ఊర్లలో గ్రామసభలోకి రావాలన్నారు. పోలీసు పహారాల మధ్య గ్రామసభలు నిర్వహించి మాట్లాడితే అరె స్టు చేస్తున్నారన్నారు. ఎంతమందికి రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని విమర్శించారు. అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికి ఇళ్లు ఇవ్వాలని, ఇన్‌చార్జి మంత్రుల పేరిట కార్యకర్తలకు ఇళ్లు ఇస్తే ప్రజా పోరాటం తప్పదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉమా,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పేదలందరికీ న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పేదలందరికీ కాంగ్రెస్ సర్కార్‌లో న్యాయం జరుగుతుందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో మరియు పెద్దపల్లి పట్టణంలోని 10, 22, 34 వార్డుల్లో బుధవారం సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక సభల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన జనవరి 26 నుండి అమలు చేసే రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రేషన్ కార్డులు ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్ళీ రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి స్థలం ఉంటే రూ.5లక్షలు ఇందిరమ్మ ఇండ్ల కోసం మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గానికి ప్రతి సంవత్స రానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందని, నాలుగు సంవత్సరాలుగా దశలవారీగా ఇండ్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంపిక చేయడం జరిగిందన్నారు. పలు రకాలుగా పెద్దపల్లి ని దోచు కున్న కొంత మంది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, ఎంపిడిఒ శ్రీనివాస్, తహసీల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పెద్దపల్లి విండో చైర్మన్ నర్సింహారెడ్డి, కౌన్సలర్లు నూగిల్ల మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

## లిస్టులో పేర్లు లేనోళ్లు ఆందోళన చెందొద్దు

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్





**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ :** రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో బుధవారం జగిత్యాల రూరల్ మండలంలో నర్సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న గ్రామ సభలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టారని, అలాగే అర్హులైన పేదవారికి ఏర్పాటు చేసిన గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామ సభలలో 4 పథకాలకు ద్వారా ఎంపిక చేయబడిన అర్హుల జాబితా గ్రామ సభలు అర్హుల పేర్లను ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాల ద్వారా అధికారులందరూ క్షేత్ర స్థాయిలో సర్వే చేసి అర్హులను జాబితా గ్రామసభలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా లిస్టులో ఈ గ్రామంలో పేర్లు రాని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఆత్మీయ భరోసాలు పథకాలు గ్రామసభలు ద్వారా ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. 26 నుంచి ఈ పథకాలు ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభమవుతుందన్నారు. ఎంపిడిఒ రమాదేవి, సంబంధిత మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

**ప్రజాపక్షం/పాలకుర్తి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, ఇపుడు చేసేది ప్రాథమిక జాబితా మాత్రమేనని, ఇందులో మార్పులు, చేర్పులు ఉంటాయని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పా ల్గొని మాట్లాడారు. అర్హత గల ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకం అందేలా చర్యలు చేపట్టా మని, ప్రకటించిన జాబితాలో పేర్లు లేకపోతే ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు ఇస్తే వారం, పది రోజుల్లో విచారించి పథకాలు అందేలా చూస్తామన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామన్నారు.మండలంలోని బామ్లానాయక్‌తండా, ఘన్‌శ్యాందాస్‌నగర్, జయ్యా రం, కన్నాల, ముంజంపల్లిల్లో గ్రామసభలను ప్రశాంతంగా నిర్వహించినట్లు పాలకుర్తి ఎమ్పీడీవో అల్లం పూర్ణచందర్‌రావు తెలిపారు.

### దరఖాస్తులను ఎప్పుడైన ఇవ్వొచ్చు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రజాపాలనలో వచ్చి న ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, వాటి సర్వే వివరాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేశామని, ఇంకా ఎవరైన దరఖాస్తు చేసుకోకుంటే ఎపుడైన అధికారులకు దరఖాస్తులను సమర్పించవచ్చని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం రామగుండం నగరపాలక పరిధిలోని 38వ డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లో నూతన సంక్షేమ పథకాల అమలుపై నిర్వహించిన వార్డుసభలలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గతంలో స్వీకరించిన ప్రజా పాలన దరఖాస్తులు, మీసేవలో సమర్పించిన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆధారంగా లబ్ధిదారుల జాబితా తయారు చేయడం జరిగిందన్నారు. కొత్త దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో స్వీకరి స్తారన్నారు. ముందుగా జాబితాలో తమ పేరు ఉందా, లేదాని నిర్ధారించుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైన సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం ఇవ్వాలని పరిశీలించి వారి పేర్లు తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ జంగపల్లి సరోజన, అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక కమిషనర్ జె.అరుణశ్రీ, సహాయ కమిషనర్, ఈఈ రామన్ పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

### సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పూర్తిగా అక్రమాలు, అవకతవకలు జరిగాయని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్య దర్శి పైడపల్లి రాజులు ఆరోపించారు. కరీంనగర్ నగరంలో ఇండ్ల కోసం సర్వే చేసిన అధికారులు పూర్తిగా అర్హులను కాకు ండా వారికి ఇష్టం వచ్చిన వారిని ఎంపిక చేయడమేమిటని ప్రశ్నించారు. బహుళ అంతస్తులు ఉన్న వారిని ఈ లబ్ధిదారుల లిస్టులో పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. తూతూ మంత్రంగా సర్వే చేశామంటే చేశామనే విధ ంగా అధికారులు వ్యవహరించారని, ఇందులో అర్హులైన పేదలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో డివిజన్‌లో వంద నుంచి 500 వరకు అర్హుల లిస్టును చూస్తే అధికారుల పనితనం మనకు కనబడుతుందన్నారు. కరీంనగర్ నగరంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిగా అసంబద్ధంగా ఉందని, సరైన జవాబుదారీతనం అధికారుల వద్ద లేదని, సర్వేలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందించి అక్రమాలపై విచారణ జరిపించాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో, పేదలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## తుమ్మలకుంట చెరువులో భారీ చేప



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ పరిధిలో గల తుమ్మలకుంట చెరువులో మత్స్యకారులకు భారీ చేప దొరికింది. బుధవారం చెరువులో మత్స్యకారులకు చేపలు పడుతున్నా సందర్భంగా భారీ సం ఖ్యలో చేపలు చిక్కాయి. అందులో 12 కిలోల పైగా బరువు ఉన్న గ్యాస్ కట్ అనే రకం చేప వలలో పడింది. భారీ చేప దొర కడంతో మత్స్యకారులు, ముదిరాజ్‌లు ఆనందం వ్యక్తం చేశారు.

## బ్యాంకు అధికారులకు డిఎస్‌పి సూచనలు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జహీరాబాద్ డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి ,టౌన్ సిఐ శివలింగం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ పట్టణ సర్కిల్ పరిధిలో గల బ్యాంక్ అధికారులు ఏటీఎంలో నగదు నింపి ఏజెన్సీ వారికి పలు సూచనలు చేసారు. బ్యాంకుల వద్ద ఏటీఎంల వద్ద తీసుకోవాల్సిన సెక్యూరిటీ మెలుకువలు, అల్లారమ్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనుమానిత వ్యక్తుల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించి పాటించాల్సిన చాకచక్యాన్ని తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ ఎస్ఐ కాశీనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాద్‌రావు , కోహీర్ ఎస్.ఐ సతీష్‌లు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని కల్పిస్తాయి



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని, నిరంతరం ప్రజల మధ్యన ఉండే విలేకరులు ఆటవిడుపుగా క్రీడలు ఆడటం సంతోషాన్ని కలిగిస్తుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి అన్నారు. బుదవారం స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా విలేకరులకు క్రికెట్ పోటీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యతను, మనో వికాసాన్ని కల్పిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీల్లో ఇందూరు లెవెన్ జట్టు 131 పరుగులు చేసి విజయం సాధించింది. నిజామాబాద్ లెవెన్ జట్టు 86 పరుగులు చేసింది. కార్యక్రమంలో బాపూజీ వచనాలయం చైర్మన్ భక్తవత్సలం (ఢిల్లీ), ప్రెస్ క్లబ్ పాలకవర్గం రామకృష్ణ, శేఖర్, సుభాష్, ఆంజనేయులు, రవికుమార్, కరక రమేష్, జైపాల్, శ్రీకాంత్, సందీప్, రాజేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో ఆందోళనలు....



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పలు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు ఆందోళనలు చేశారు. మండలంలోని పాంబండ గ్రామంలో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు రాకుండా అనర్హుల పేర్లు అధికారులు ఎలా చేర్చారని గ్రామస్థులు అధికారులపై మండిపడ్డారు. గ్రామసభను కొద్దిసేపు బైకాట్ చేసి నిరసన తెలిపారు. తహశీల్దార్ కమలాద్రి, ఎస్సై మధుకర్‌రెడ్డిలు చేరుకొని గ్రామస్థుల ఆందోళనను సద్దుమనిగించారు. కొంతాన్‌పల్లి, తిమ్మాపూర్, దొంతి, బిజిలీపూర్ తదితర గ్రామాలలో గ్రామసభ నిర్వహించారు.

## హోటల్‌ను ప్రారంభించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** కృష్ణల్ 6 రెస్టారెంట్ , హోటల్ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మతిన్‌తో కలిపి ప్రారోభవత్సరం గావించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్, నాయక్, మాజీ ఎంఐఎం కౌన్సిలర్ అబ్దుల్ అజీజ్, హస్సెన్ కమ్యునికేషన్ అధినేత తహెర అలి బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నువ్వు డమ్మీవి అంటే నువ్వు డమ్మీ...?



**ప్రజాపక్షం /ఆర్మూర్:** మునిసిపల్ కేంద్రంలోని అంగడిబజార్‌లో నిర్మించిన కూరగాయల మార్కెట్ షెడ్ బ్లాక్ 1, బ్లాక్ 2లను బుధవారం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ప్రారంభించారు. అయితే సాక్షాత్తు ఎమ్మెల్యే సమక్షంలోనే ఇద్దరుకౌన్సిలర్ల భర్తలు (ఒకరు కాంగ్రెస్, మరొకరు బిజెపి) గొడవకు దిగి నువ్వు డమ్మి అంటే నువ్వు డమ్మీ నువ్వు ఎంత అంటే నువ్వు ఎంత అని తిట్టుకున్నట్టు తెలిసింది. ఇది చూసిన ఎమ్మెల్యే అక్కడ నుండి జారుకున్నారు. ఈ గొడవ ఆర్మూర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రజాప్రతినిదుల భర్తలు హుందాగా వ్యవహరించాలి గాని ఇలా తిట్టుకోవడం కరెక్టు కాదని ఆర్మూర్ ప్రజలు అంటున్నారు. కార్యక్రమంలో మనిసిపల్ ఛైర్మన్ లావణ్య, అయ్యప్ప శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ షేక్ మున్ను, ఏఎంసి ఛైర్మన్ సాయిబాబా గౌడ్, కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ రాజు, సర్వసమాజ్ అధ్యక్షుడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు, ఎస్‌పి సంఘ భవన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా:** లక్ష్మ ణ్‌చందా మండల కేంద్రంలో సీసీ రోడ్డు,ఎస్సీ సంఘ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం 850 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.మండల కేంద్రంలో ప్రస్తుతం 1 కోటి 78 లక్షల మేర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.తనను ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్థానన్ని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి నియోజక వర్గానికి రావాల్సిన వాటా తెస్తామన్నారు.నియోజక వర్గంలో ప్రతీ మారుమూల గ్రామాలకు రోడ్డు, త్రాగునీరు కనీస సౌకర్యాల కల్పన కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, ఎంపీపీ అద్వాల రమేష్,ముత్యం రెడ్డి,భూపాల్ రెడ్డి, చిన్నయ్య, రాజు, సురేష్, జీవన్ రెడ్డి తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎంఎల్ఎ గడ్డం వినోద్ వెంకటస్వామి



**ప్రజాపక్షం/తాండూర్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని బెల్లంపల్లి ఎంఎల్ఎ గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. బుధవారం మండలంలోని తాండూరు, అచ్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభల కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంఎల్ఏ ముందు లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని, ప్రతిపక్షాలు ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారి మాటలను నమ్మి మోసపోవద్దని అర్హులైన వారందరికీ ఈ నాలుగు సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ఈ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరైతే సంక్షేమ పథకాలు అర్హులైన వారు ఉంటారో అలాంటివారు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులను అధికారులు పరిశీలించి సంక్షేమ పథకాల అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో బెల్లంపల్లి ఆర్‌డిఒ హరిక్రిష్ణ, ఎసిపి రవికుమార్, మండల ప్రత్యేక అధికారి అంజయ్య, తాండూర్ తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడిఒ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్, ఆర్ఐలు అంజన్ కుమార్, ఎజాజోద్దిన్, పంచాయతీ కార్యదర్శులు డి.దివాకర్, కల్పన, ప్రజా ప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి. ఇసా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రావు, మాజీ జడ్‌పిటిసి బానయ్య, మురళీధర్, శంకర్, సిఐ కుమార స్వామి, తాండూర్, మాదారం ఎస్ఐలు డి.కిరణ్ కుమార్, సౌజన్య, అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ

**ప్రజాపక్షం/పిట్లం:** మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిభాపూలే వసతీ గృహాన్ని బుధవారం అదనపు కలెక్టర్ ఎలెవీ శ్రీనివాస్ ఆఖస్మికంగా తనిఖీ చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొనేందుకు పిట్లం విచ్చేసిన ఆయన సాయి వెంచర్‌లో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే వసతి గృహాన్ని తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగదని హెచ్చరించారు. ఇటీవల పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఘటనలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు అందించే భోజనం రుచిగా, నాణ్యతాగా ఉండేలా చూడాలన్నారు. అనంతరం ఆయన విద్యార్థినులతో కలిసి సహఫంక్తి భోజనం చేశారు. ఆయన వెంట తహసీల్దార్ వేణుగోపాల్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శీతల్, హాస్టల్ సిబ్బంది తదితరులున్నారు.



## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** నగరంలోని వినాయక్‌నగర్ ప్రాంతంలో వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్‌పోలీసులు దాడి చేశారు. నిజామాబాద్ ఇన్‌చారి సిపి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో ఈ దాడి జరిగింది. నగరంలోని వినాయక్‌నగర్ పంచముఖి హనుమాన్ ఆలయం వెనుక రోడ్డు నెం. 7 ప్రాంతంలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు బుధవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో నిర్వాహకురాలితో పాటు ఇద్దరు విటులు, ఇద్దరు బాధితురాళ్లకు అదుపులోకి తీసుకున్నట్లు ఎసిపి తెలిపారు. ఎసిపితో పాటు టాస్క్ ఫోర్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత.. అందరీ సమిష్టి బాధ్యత

కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్‌ప్రతినిధి:** రోడ్డు భద్రత అందరీ సమిష్టి బాధ్యత అని సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలు సంబంధించి ప్లా కార్డులు పట్టుకుని జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు జరిగిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ప్రమాదాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి హెల్మెంట్ ధరించడం మన ప్రాణానికి ఎంతో రక్షణ విద్యార్థినీ విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి. ప్రాణం చాలా విలువైనదని రోడ్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. తల్లితండ్రుల చేతుల్లో విద్యార్థుల భవిషత్తు ఉంటుంది అన్నారు. మీ తల్లిదండ్రులకు బైక్ నడిపే టప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని విద్యార్థులు చెప్పాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివిధ పాఠ్యాంశంగా చేర్చారని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కచ్చితంగా లెఫ్ట్ సైడ్ నుండి వెళ్ళాలని కోరారు. వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్ పాటించకుండా జంప్ చేస్తున్నారని దానీ వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. సినిమాలో మాదిరిగా యువకులు స్టంట్స్ వేస్తూ బైక్ విన్యాసాలు చేయద్దన్నారు. ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యుద్ధంలో మరణించిన దానీ కంటే కూడా రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ఎక్కువ ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్టూడెంట్ లైఫ్ నుండి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్.వెంకటస్వామి, ఆర్ అండ్ బి ఈఈ సర్దార్ సింగ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎంఈఓ నీలకంఠం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీలేఖ, శ్రీనివాస్ సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాశివ రాత్రి, జాతరను ఘనంగా నిర్వహించాలి

ఎంఎల్ఎ వివేక్ వెంకటస్వామి



**ప్రజపక్షం/జైపూర్:** వేలాల గ్రామంలోని గట్టు మల్లన్న ఆలయంలో మహాశివ రాత్రి జాతరను ఘనంగా నిర్వహించాలని చెన్నూర్ ఎంఎల్ఎ గడ్డం వివేక్ వెంకటస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పలు శాఖల అధికారులతో కలిసి వేలాల జాతర నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాల వేలాల గట్టు మల్లన్న జాతరకు లక్షలాది మంది భక్తులు హాజరవుతారని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తల్తెకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలిస్ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, అటవీ శాఖ, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, విశ్వంబర్ రెడ్డి, మంచిర్యాల డిసిపి భాస్కర్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్, ఎస్ఇ శ్రీధర్, రమేష్ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్‌పి



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డా.జి.జానకి షర్మిల ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. బుధవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణమే పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల యొక్క ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ. తెలియజేశారు. ప్రజా సమస్యలుపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి బుధవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# అగ్ని ప్రమాదాల నుండి ఆస్తులను రక్షించుకుందాం

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** అగ్ని ప్రమాదాల నుండి ఆస్తులను రక్షించుకుందామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో నూతనంగా ప్రభుత్వం కేటాయించిన అగ్నిమాపక వాహనాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా అగ్నిమాపక అధికారి సురేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం ఆసిఫాబాద్ అగ్నిమాపక కేంద్రానికి నూతన వాహనాన్ని కేటాయించిందని, ఈ వాహనంతో ఆసిఫాబాద్ అగ్నిమాపక కేంద్రంలో 2 వాహనాలు అందుబాటులో ఉంటాయని, కాగజ్ నగర్ కేంద్రంలో 1 వాహనం ఉందని తెలిపారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల నివారణకు, ప్రజల ఆస్తుల రక్షణకు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ అగ్ని మాపక అధికారులు కార్తీక్ యాదవ్, భీమన్న, సిబ్బంది పాల్గొన్నారు.

**భేటీ బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి**

భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణ నుండి కుమ్రంభీమ్ చౌరస్తా వరకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చేపట్టిన ర్యాలీని జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు శారద, మమత, రాణి, విద్యార్థినిలు, సిటీ కేంద్రం సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ వర్క్‌షాపులో పాల్గొననున్న ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి విలాస్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఈ నెల 25, 26, నుండి కేరళ రాష్ట్రంలోనీ కొట్టాయం లో వలస కార్మికుల సమస్యల పై జాతీయ వర్క్ షాప్ కు తెలంగాణ రాష్ట్రం నుండి ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో వలస కార్మికులతో ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి పరిష్కరించడానికి ఒక నివేదిక ను ఉపయోగిస్తామని కామ్రేడ్ విలాస్ అన్నారు.

## బోర్డు నిబంధనల ప్రకారం ఫైళ్ల నిర్వహణ



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ల నిర్వహణ, కళాశాల నిర్వహణ జరగాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి కుమార్ ఆదేశించారు. పట్టణంలోని సత్య ఓకేషనల్ ప్రైవేట్ జూనియర్ కళాశాల జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ బుధవాకం ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. కళాశాల కార్యాలయం సిబ్బంది కళాశాల యాజమాన్యంతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ రిజిస్ట్రర్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రతి అంశంపై శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల డేటాను సరి చేసుకునేందుకు సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫొటో, సంతకం, తప్పిదాలు సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకావం ఇచ్చిందని, డేటాను సరి చేసి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. ప్రయోగ పరీక్షలకు సంబంధించి అన్ని పరికరాలను, కంప్యూటర్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరుపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్, సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు.

## లబ్ధి చేకూర్చేందుకే ప్రజాపాలన గ్రామసభలు

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికి లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తోందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వెల్లడించారు. ఈనెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు హితవు పలికారు. ఆర్మూర్ మంలం గోవిందపేట్, మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని ఆయా పథకాల కింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామసభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారి నుండి అర్జీలను స్వీకరించారు.

**సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశముందని సుంకెట్ గ్రామసభలో స్థానిక ఎస్సై ప్రజలను అప్రమత్తం చేశారు. సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని ఎవరైనా కొత్త ఫోన్ నెంబర్ల నుండి కాల్ చేస్తే అలాంటి వారిని నమ్మకూడదని, సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్‌లో బ్యాంకు ఖాతా నెంబర్లు, ఓటీపీ నెంబర్లు, ఆధార్ కార్డు నెంబర్లు తెలుపవద్దని జాగ్రత్తలు సూచించారు. గ్రామసభలలో ఆర్డీఓ రాజాగౌడ్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు,ఎంపీడీఓ బ్రహ్మానందం, సత్యనారాయణ, లక్‌పతి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం బియ్యం బుక్కేస్తున్నారు...

బస్తాల బరువుల్లో తేడాలు...

గగ్గోలు పెడుతున్న ఉపాధ్యాయులు

ఒక్కో బస్తాకు 8కిలోల వరకు తక్కువ సరఫరా

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల్లో మధ్యాహ్న భోజనం కోసం సరఫరా అవుతున్న బియ్యం బస్తాలు తూకం తక్కువ ఉంటున్నాయని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గగ్గోలు పెడుతున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్దనే దోపిడి యధేచ్చగా సాగుతుండటంతో విద్యార్థులకు అందించే బియ్యం తక్కువ బడుతున్నాయి. బోధన్ ఎంఎల్ఎస్ పాయింట్ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం బస్తాల బరువులో తేడాలపై ఉపాధ్యాయులు బహిరంగంగానే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ పరిస్థితి అలాగే ఉందని, దీంతో మధ్యాహ్న భోజనానికి బియ్యం సరిపోవడం లేదని ఉపాధ్యాయులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పలు పాఠశాలలకు మంగళవారం ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి లారీల్లో బియ్యం సరఫరా చేశారు. ఈ క్రమంలో జైతాపూర్ గ్రామంలోని జడ్పీ హై స్కూల్‌కు 4క్వింటాళ్ల బియ్యాన్ని సరఫరా చేశారు. అయితే వీటిని ఆ పాఠశాల ఉపాధ్యాయులు తూకం వేయగా ఒక్కో బస్తాకు ఆరు నుంచి 8కిలోల వరకు తక్కువ రావడంతో ఆ ఉపాధ్యాయులు కంగు తిన్నారు. ఒక్కొక్క బస్తాకు రూ.50.650కిలోల బియ్యం రావాల్సి ఉండగా ఒక బస్తాలో 42కిలోలు, మరో బస్తాలో 44కిలోల చొప్పున తక్కువగా వచ్చాయని మొత్తంగా లెక్కెస్తే సుమారు 48కిలోల బియ్యం తక్కువగా వచ్చాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంటే నాలుగు క్వింటాళ్లకు బదులు మూడున్నర క్వింటాళ్లు మాత్రమే వచ్చాయని వారంటున్నారు. అంతేగాకుండా గత నెల మరో పాఠశాలలో సైతం బియ్యం బస్తాల తూకంలో తక్కువ రావడంతో బియ్యాన్ని బయట నుంచి కొనుగోలు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించామని ఓ ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. అలాగే పోచారం గ్రామంలో జడ్పీ పాఠశాలకు లారీలో సరఫరా అయిన బియ్యాన్ని ఉపాధ్యాయులు అక్కడే తూకం వేయడంతో బియ్యం తక్కువగా రావడంతో బియ్యం బస్తాలను తిరిగి ఇచ్చేసి తూకం సరిగా ఉన్న బియ్యం బస్తాలను తీసుకోవడం జరిగిందని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు పేర్కొన్నారు.




**మాయం చేసేదెలా...** స్టేజ్1(జిల్లా బఫర్ గోదాములు) నుంచి స్టేజ్2 (ఎంఎల్ఎస్ పాయింట్లకు) బియ్యం బస్తాలు సరఫరా చేస్తారు. ఒక్కో ఖాళీ బస్తా అరకిలో బరువు ఉంటుంది. నిబంధనల ప్రకారం 50.580కిలోలు బియ్యం బస్తా ఉండాలి. అయితే స్టేజ్2 ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి పాఠశాలలకు చేరే లోపు తేడా వస్తుంది. ఒక్కో బస్తా 4248కిలోలు మాత్రమే ఉంటుంది. దీంతో ఒక్కో పాఠశాలకు, ఒక్కో బస్తాకి సుమారు ఆరు నుంచి 8కిలోల బియ్యం ప్రతినెల గండిపడుతోంది.

## క్రీడ

# అభిషేక్ వర్మ విధ్వంసం..

## టీమిండియా ఘన విజయం!



సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. కోల్‌కతా వేదికగా బుధవారం జరిగిన తొలి టీ20లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. అభిషేక్ శర్మ(34 బంతుల్లో 5 ఫోర్లు,8 సిక్స్‌లతో 79 ) విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత్ సునాయస విజయాన్నందుకుంది. ఈ గెలుపుతో 5 టీ20ల సిరీస్‌లో టీమిండియా 10తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జోస్ బట్లర్(44 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. హ్యారీ బ్రూక్(17), జోఫ్రా ఆర్చర్(12) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్.. అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో 12.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 133 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. అభిషేక్ శర్మతో పాటు సంజూ శాంసన్(20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 26), తిలక్ వర్మ(16 బంతుల్లో 3 ఫోర్లతో 19 నాటౌట్) రాణించారు. ఇంగ్లండ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/21) రెండు వికెట్లు తీయగా..ఆదిల్ రషీద్‌కు ఓ వికెట్ దక్కింది. ఇరు జట్ల మధ్య రెం డో టీ20 శనివారం చెన్నై వేదికగా జరగనుంది.

**సంజూ అదిరిపోయే ఆరంభం..**

స్వల్ప లక్ష్య చేధనకు దిగిన టీమిండియాకు ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. దూకుడుగా ఆడిన ఈ జోడీ తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించింది. భారీ షాట్ ఆడబోయి సంజూ శాంసన్, సూర్య కుమార్ యాదవ్(0) ఒకే ఓవర్‌లో వెనుదిరిగినా.. తిలక్ వర్మతో కలిసి అభిషేక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 29 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో అభిషేక్ శర్మ ఇచ్చిన క్యాచ్‌ను నేలపాలు చేశారు. ఈ అవకాశంతో అతను చెలరేగిపోయాడు.

**అభిషేక్ శర్మ ఊచకోత..**

భారీ సిక్స్‌లతో ఇంగ్లండ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. పవర్ ప్లేలో 2 వికెట్ల నష్టానికి 63 పరుగులు చేసిన టీమిండియా.. అనంతరం అదే జోరును కొనసాగించింది. ముఖ్యంగా అభిషేక్ శర్మ భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్ శర్మ.. అనంతరం మరింత దూకుడుగా ఆడుతూ భారీ సిక్సర్లు కొట్టాడు. అభిషేక్ శర్మను ఆదిల్ రషీద్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చినా.. క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా(3 నాటౌట్)తో కలిసి తిలక్ వర్మ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు.

# స్టేడియాల రెనోవేషన్ కోసం ఖర్చు రూ.370 కోట్లకు పైనే!..

ఛాంపియన్స్ ట్రోఫీకి సమయం దగ్గర పడుతోంది. అయితే ఈ ప్రతిష్టాత్మక మెగా టోర్నీకి ఆతిథ్యం ఇవ్వనున్న పాకిస్థాన్ లోని కరాచి, లాహోర్, రావల్పిండి ఇంకా రెడీ కాలేదంటూ ఆ మధ్య విమర్శలు బాగా వచ్చాయి. ఐసిసి కూడా ఈ విషయమై పాక్ క్రికెట్ బోర్డుకు డెడ్ లైన్ విధించి, గుర్రుగా ఉన్నట్లు వార్తలు కనిపించాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ మూడు స్టేడియాలకు సంబంధించిన రెనోవేషన్ పనులు ఎక్కడి దాకా వచ్చాయో వివరాలు బయటకు వచ్చాయి. ఫిబ్రవరి 19న ఛాంపియన్స్ టోర్నీ ప్రారంభం కానుంది. అయితే టోర్నీ ప్రారంభం కానున్న సమయానికి స్టేడియాలు అందుబాటులోకి వస్తాయా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో.. కరాచి జాతీయ స్టేడియం జనరల్ మేనేజర్ అర్షద్ ఖాన్ చెప్పారు. త్వరలోనే స్టేడియాలను పిసిబికి అప్పగిస్తామని అర్షద్ ఖాన్ తెలిపారు. కరాచి, లాహోర్ స్టేడియాలు ఫిబ్రవరి 5 నాటికి పూర్తిగా సిద్ధమైతాయని పేర్కొన్నారు.

**ఖర్చు ఎంతంటే..?**

కరాచి, లాహోర్, రావల్పిండి స్టేడియాల రెనోవేషన్ కోసం పిసిబి రూ.370 కోట్లకు పైనే ఖర్చు చేస్తోందని సమాచారం. ముఖ్యంగా లాహోర్‌లోని గడాఫీ స్టేడియం కోసం కాస్త ఎక్కువే ఖర్చు చేస్తున్నారట. మైదానంలో కొత్త ఫోల్డింగ్ సీట్లు, డిజిటల్ స్కోరు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారట. అలానే ఐసీసీ అవినీతి నిరోధక శాఖ, ఫిజియో, సహా ఇతర మ్యాచ్ కు సంబంధించిన అధికారుల కోసం ప్రత్యేక గదులను నిర్మిస్తున్నారట.



# చెన్నై టీమ్ కొత్త జెర్సీ విడుదల చేసిన సమంత!




వరల్డ్ పికిల్ బాల్ లీగ్ లో చెన్నై సూపర్ ఛాంప్స్ ఫ్రాంఛైజీని హీరోయిన్ సమంత కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆమె ఆ జట్టుకు యజమానిగా వ్యవహరిస్తోంది. సామ్ కొనుగోలు చేయడంతోనే ఈ గేమ్ ఇక్కడ చాలా మందికి పరిచయమైంది. అయితే తాజాగా ఆమె తన జట్టుకు సంబంధించిన కొత్త జెర్సీని లాంఛ్ చేసింది. చెన్నైలోని సత్యభామ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ లో స్పెషల్ ఈవెంట్ ను నిర్వహించి ఈ జెర్సీని విడుదల చేసింది. రెడ్ ఎల్లో కలర్ కాంబినేషన్ లో ఈ జెర్సీని డిజైన్ చేశారు. జెర్సీ లాంఛ్ చేసిన తర్వాత టీమ్ తో కలిసి సెల్ఫీలకు పోజులిస్తూ సందడి చేసింది సమంత. ఈ ఈవెంట్లో సమంత ధగధగ మెరిసిపోతూ కనిపించడంతో.. ఆమె అందానికి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఇక ఈవెంట్ లో సమంత మాట్లాడుతూ.. లీగ్ లో అద్భుతంగా రాణించాలని తమ జట్టుకు ఆల్ ది బెస్ట్ తెలిపింది. పికెల్ బాల్ ఎక్సైటింగ్ స్పోర్ట్ అని చెప్పిన సామ్.. ఫిట్ నెస్, కాంపిటీషన్, ఫన్ పరంగా ప్రజలను దగ్గర చేస్తుందని చెప్పుకొచ్చింది. జనవరి 24 నుంచి ప్రారంభం కానున్న ఈ వరల్డ్ పికెల్ బాల్ లీగ్ లో చెన్నై సూపర్ ఛాంప్స్ జట్టు తమ మొదటి మ్యాచ్ ను బెంగళూరు జవాన్స్ తో తలపడనుంది. ఈ లీగ్ లో మొత్తం ఆరు జట్లు బరిలోకి దిగనున్నాయి.

## రీల్

# ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో రానా.. సెట్ అయ్యేనా..?





'హనుమాన్' మూవీతో బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఈ సినిమా తర్వాత ప్రశాంత్ వర్మ తన నెక్స్ట్ చిత్రాన్ని ఎప్పుడెప్పుడు తెరకెక్కిస్తాడా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ క్రమంలో ప్రశాంత్‌వర్మ నందమూరి మోక్షజ్ఞతో తన నెక్స్ట్ మూవీని అనౌన్స్ చేశారు. అయితే, ఇప్పుడు కొన్ని కారణాల వల్ల ఈ మూవీ ఆలస్యం అవుతూ వస్తోంది. కాగా, ప్రశాంత్‌వర్మ గతంలో బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్‌తో కలిసి ఓ సినిమా చేసేందుకు ప్లాన్ చేశారు. ఈ మూవీకి 'బ్రహ్మరాక్షస్' అనే టైటిల్‌ను కూడా ఆయన ఫిక్స్ చేశారు. కానీ ఆ మూవీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. అయితే, ఇప్పుడు ఈ సినిమాలో హీ రోగా టాలీవుడ్ స్టార్ రానా దగ్గుబాటి నటించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో హీరో పాత్ర చాలా అద్భుతంగా ఉండబోతుందని చిత్ర వర్గాల్లో టాక్.

# 'బ్యాడ్ బాయ్ కార్తీక్' గా నాగ శౌర్య.. ఫస్ట్ లుక్




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నాగ శౌర్య హీరోగా కొంచెం గ్యాప్ తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ గ్యాప్ తర్వాత తాను హీరోగా మరో సినిమా చేస్తున్నట్టుగా రీసెంట్ గానే అనౌన్స్మెంట్ వచ్చింది. మరి ఫైనల్ గా ప్రాజెక్ట్ పై మేకర్స్ టైటిల్ సహా సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ని తన బర్త్ డే కానుకగా రిలీజ్ చేసేసారు. దర్శకుడు రమేష్ దేసిన తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి బ్యాడ బాయ్ కార్తీక్ అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ని అయితే ఫిక్స్ చేయగా ఇపుడు దీనిపై సాలిడ్ ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా వదిలారు. మరి ఈ పోస్టర్ లో నాగ శౌర్య చేతులకి రక్తం అలాగే నుదుట అదే రక్తంతో అడ్డబొట్టులా కూడా కనిపిస్తుంది. దీనితో ఈ సినిమా సాలిడ్ యాక్షన్ తోనే ఉండేలా ఉందని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తుండగా వైష్ణవి ఫిలమ్స్ తమ బ్యానర్ లో మొదటి సినిమాగా నిర్మాణం వహిస్తున్నారు.

# బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన ఆర్‌జివి



ఇండియన్ సినిమా దగ్గర ఉన్నటువంటి చాలా మంది టాప్ మోస్ట్ దర్శకుల్లో రామ్ గోపాల్ వర్మ సెట్ చేసుకున్న యునిక్ నెస్ వేరే అని చెప్పాలి. ఇప్పుడు ఇండియన్ సినిమా దగ్గర అదరగొడు తున్న ఎంతోమంది దర్శకులకి తాను ప్రేరణగా నిలిచారు. అయితే రీసెంట్ గానే తన కల్ట్ క్లాసిక్ సినిమాల్లో ఒకటైన సత్య మళ్ళీ చూసేసరికి తనకి జ్ఞానోదయం అయ్యినట్టుగా చెప్పుకొచ్చి ఇక నుంచి మంచి సినిమాలే చేస్తానని తెలిపారు. ఇలా లేటెస్ట్ గా సత్య ఇన్సిడెంట్ తర్వాత భారీ ప్రాజెక్ట్ ని అనౌన్స్ చేస్తున్నట్టుగా తాను తెలిపారు. ఒక్క మనిషి అత్యంత భయంకరమైన మృగంగా మారగలడు అంటూ ఒక సాలిడ్ లైన్ తో స్టార్ట్ చేసి సిం డికేట్ అనే బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ ని తాను అనౌన్స్ చేస్తున్నట్టుగా తెలిపారు. 1970ల దశకంలో జరిగే కథ గా ఒక గ్యాంగ్ స్టర్ డ్రామా అన్నట్టుగా దీనిని కన్ఫర్మ్ చేశారు. అలాగే ఈ చిత్రం చాలా భయా నకంగా ఎలాంటి అతీత శక్తుల ఎలిమెంట్స్ లేకుండా కేవలం మనిషి ఎంత భయంకరంగా భయ పెట్టగలడు అనే కోణాన్ని చూపించగలడు అనేదే తన సినిమా సారాంశం అన్నట్టుగా వెల్లడి చేసా రు. అలాగే సినిమా నటీనటులు ఇతర వివరాలు త్వరలోనే తెలియజేస్తాను అని తెలిపారు. మరి ఈ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ తో వర్మ కం బ్యాక్ ఇచ్చి మళ్ళీ ఇండియన్ సినిమాకి తానేంటో ప్రూవ్ చేస్తారో లేదో కాలమే నిర్ణయించాలి.

# ఆసక్తిని రేపుతున్న అనుపమ 'పరదా' టీజర్




యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'పరదా' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల డైరెక్ట్ చేస్తున్నారు. గతంలో రిలీజ్ అయిన ఈ మూవీ పోస్టర్స్ ఈ సినిమాపై అంచనాలను పెంచాయి. అయితే, ఇప్పుడు తాజాగా ఈ మూవీ నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ సినిమా టీజర్‌ను ప్రముఖ హీరో దుల్కర్ సల్మాన్ లాంచ్ చేశారు. ఈ టీజర్ ఆద్యంతం ఆకట్టుకునేలా, సినిమాపై ఆసక్తిని క్రియేట్ చేస్తుంది. ఇక ఈ టీజర్‌లో అనుపమ ఓ ఇంట్రెస్టింగ్ జర్నీ చేస్తున్నట్లు, ఈ జర్నీలో ఆమె ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొందనేది మనకు ఈ సినిమాలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో అనుపమతో పాటు దర్శన రాజేంద్రన్, సంగీత ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు గోపీ సుందర్ సంగీతం మేజర్ అసెట్‌గా నిలవనున్నట్లు ఈ టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఇక ఈ సినిమాను ఆనంద మీడియా బ్యానర్‌పై విజయ్ దొంకడ, శ్రీనివాసులు పి.వి, శ్రీధర్ మక్కువ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# ఇళ్ల పట్టాలు సాధించే వరకు పోరాటం ఆగదు

## బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇటి. నర్సింహ

## రావినారాయణరెడ్డి కాలనీ గుడిసెలకు రెండేళ్లు పూర్తి

**ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్ :** రావినారాయణరెడ్డినగర్ కాలనీ గుడిసెవాసులకు ఇండ్ల పట్టాలు వచ్చేంతవరకూ సిపిఐ పోరాటం ఆగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి. నర్సింహ అన్నారు. అబ్దులాపూర్‌మెట్ మండలం పెద్ద అంబర్‌పేట పురపాలక సంఘం కుంట్లూర్ రావినారాయణ రెడ్డి నగర్‌లో బుధవారం జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. సిపిఐ మండల కమిటి అధ్వర్యంలో భూదాన భూమిలో గుడిసెలు వేసి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సభను నిర్వహించారు. ఇటి.నర్సింహ మాట్లాడుతూ సిపిఐ పోరాట ఫలితంగానే ఈ రాష్ట్రంలో లక్షలాంది ఎకరాల భూములు లక్షలాది మందికి ఇండ్ల స్థలాలు దక్కినవన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ధైర్యంగా ముందడుగువేస్తూ, ఎలాంటి సౌకర్యాలు లేకున్నా ఇండ్లు లేని పేదలు వేలాది మంది జీవనం సాగించడం కమ్యూనిష్టు పార్టీ ఘనతే అన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఐ పార్టీ పోరాటం న్యాయం అయిందని గుర్తించి సహకరిస్తుందన్నారు. భూస్వాముల పక్షం నిలవకుండా పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారని, ఆయనతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు. చట్టసభల్లో సిపిఐ ప్రజా ప్రతినిధుల సంఖ్య పెరిగితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.న్యాయపరంగా పోరాటం చేయడంతోపాటు భూ కబ్జాదారులకు వ్యతిరేకంగా ఐక్యపోరాటం చేయాలని ఇటి.నర్సింహ పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అందోజు రవీంద్రా చారి మాట్లాడుతూ రావినారాయణరెడ్డి నగర్ కాలనీ భూపోరాటం రాష్ట్రంలో చరిత్ర సృష్టించిందన్నారు. 12 వేలమంది నిరుపేదలు 100 ఎకరాల భూదాన భూమిలో సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా ప్రజలకు ఇంటి పట్టాలు వచ్చేవరకూ సిపిఐ సమరశీల పోరాటాలు కొనసాగించడం తథ్యం అన్నారు. ఎండ నక, వాననక, తాగు నీరు లేకున్నా విద్యుత్ సౌకర్యం లేకున్నా, విష పురుగులు సంచరిస్తున్నా లెక్కచేయకుండా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని, పోరాటంలో మొక్కవోని దీక్షతో భాగస్వాములవుతున్న ప్రతీ ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ప్రతీఒక్కరూ తమ పోరాటానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజల కోసం జైలుకు వెళ్లేందుకు వెనకాడబోమని, కేసులను లెక్కయబోమని, ఈ సమరశీల పోరాటంలో ప్రజలు తమ వెనుక ఉంటే చాలన్నారు. వేలాది మందికి న్యాయం జరిగేవరకూ సిపిఐ పోరాటం ఆగదని పునరుద్ఘాటించారు. ఈ పోరాటం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని 3వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనకు సమిష్టిగా పోరాటంచేస్తూ ముందడుగు వేద్దామన్నారు. సిపిఐ మండల కమిటి కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పల్లె నర్సింహ రోమాలు నిక్కబొడిచేలా పాడిన ఎర్రజెండా, విప్లవ గీతాలకు అందరూ గొంతుకలిపారు. కౌన్సిలర్ పబ్బతి లక్ష్మ ణ్,హరిసింగ్ నాయక్,సామిడి శేఖర్‌రెడ్డి, వేణుగోపాల్ చారి,మాధవరెడ్డి, కేతరాజు నర్సింహ, నవనీత, అరుణ తదితరుల నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎర్రజెండాలు చేతబూని సిపిఐ జిందాబాద్ అంటూ సిపిఐ కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో బహిరంగసభకు హాజరయ్యారు.

# ఆర్‌టిసి పరిరక్షణకు హామీలు అమలు

## లేకపోతే సమ్మె చేపడుతాం : ఆర్‌టిసి జెఎసి నేతలు హెచ్చరిక



**ప్రజాపక్షం /హైదరాబాద్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేసి ఆర్‌టిసి పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్‌టిసి జెఎసి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే సమ్మె బాట పడుతామని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి ఈనెల 27న సమ్మె నోటీస్ అందజేయనున్నట్లు వారు వెల్లడించారు. బుధవారం ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర జెఎసి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెఎసి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వొచ్చి 14 నెలలు కావొస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన ప్రధాన హామీలైన ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం,ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేత, 2021నుండి వేతన సవరణతో పాటు , ఆర్టీసీని అభివృద్ధి చేస్తామన్న ప్రభుత్వ అతి ముఖ్యమైన హామిని నేటికి నెరవేర్చలేదని విమర్శించారు. మరోవైపు ఆంగట్లో సరుకు ల్లాగ రోజుకొక డిపో చొప్పున ప్రైవేటు ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో కార్పొరేట్ సంస్థలైన జెబిఎం,ఒలేక్ట్రా,లకు ధారాదత్తం చేస్తుందని విమర్శించారు ఈ ఎలక్ట్రికల్ బస్సులకి ఈ ప్రభుత్వం ఒక్క పైసా పెట్టుబడి పెట్టలేదని, ఆర్టీసీ సంస్థ కొనలేదు అలాంటప్పుడు ఈ బస్సులను హంగులు ఆర్భాటలతో ప్రారంభించే హక్కు ప్రభుత్వానికి, మంత్రులకి ఎక్కడిదని జెఎసి నేతలు ప్రశ్నించారు.ప్రైవేటు బస్సులను ప్రభుత్వ బస్సులుగా ప్రజలను, తెలంగాణ సమాజాన్ని నమ్మించాడానికి చేస్తున్న చర్యగాజెఎసి భావిస్తుందని తెలిపారు. ఈ బస్సుల వలన ఆర్టీసీ సంస్థలో వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒక బస్సుకు 5గురు చొప్పున బడుగు,బలహీన వర్గాలకు చట్టప్రకారం ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయి పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి నెట్టి వేయబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత యూపిఏ ప్రభుత్వం (జెఎన్ఎన్‌యుఆర్‌ఎం)బస్సులను ఆర్టీసీకి కొనిఇచ్చిన మాదిరిగా ఈ ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీకి కొనిఇచ్చి ప్రజా రవాణాను కాపాడాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు,తదితర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జెఎసి ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమ కార్యచరణలు చేపట్టి ప్రభుత్వానికి, ఆర్టీసీ యాజమాన్యానికి మెమోరాండంలను సమర్పించినప్పటికి నేటి వరకు వారి నుండి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేక్రమంలో ఆర్‌టిసిని రక్షించు కోవడానికి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మెజారిటీ ఉద్యోగుల అభిప్రాయం మేరకు విధిలేని పరిస్థితిలో సమ్మెబాట పట్టాల్సి వొస్తుందని ఇ ందుకు సంబంధించి ఈనెల 27న ప్రభుత్వ, యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇవ్వనున్నామని జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి మౌలానా,కో కన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్ సుద్దాల సురేష్, కో కన్వీనర్ యాదగిరి లు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల మున్సిపాలిటీల వేతనాలు వెంటనే చెల్లించాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల మున్సిపాలిటీల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటియూసి నాయకులు సిడి ఎంకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం ఏఐటియూసి మున్సిపల్ రాష్ట్ర నాయకులు కె. ఏసురత్నం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి.నర్సింగరావు జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి కె.కుమార్‌లు సిఎండికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలలో రెండు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని, ప్రతి మున్సిపాలిటీలో నిరసనలు ధర్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అదిలాబాద్ ఖమ్మం వికారాబాద్ జిల్లాల మున్సిపాలిటీలలో వేతనాలు చెల్లించడం లేదన్నారు. వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర కమిషనర్‌ను కోరినట్లు ఏసురత్నం తెలిపారు. అయితే రెండు రోజులలో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం నుంచి మున్సిపాలిటీకి కోట్ల రూపాయల బడ్జెట్ విడుదల కావడంతో ఏరియర్స్ తో సహా చెల్లించాలని జిల్లా కమిషనర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారన్నా. అదేవిధంగా జిహెచ్ఎంసిలోని కార్మికుల సమస్యలు పని భారం పడకుండ చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అదే సర్కిల్లో బదిలీచేయడంతో పాటు వారి వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని జిహెచ్ఎంసి శానిటేషన్ అడిషనల్ కమిషనర్ వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. జిహెచ్ఎంసిలో సుమారు 1500 కార్మికుల ఖాళీలు ఉన్నాయని వీటి భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరామని ఏసురత్నం తెలిపారు.

# నక్సల్స్ విలవిల

(మొదటి పేజీ తరువాయి)

మరణించినా నష్టం మాత్రం మావోయిస్టులకే జరుగుతుంది. సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టు పార్టీ గతంలో అనుసరించి నవిధంగా ఇప్పుడు వ్యూహాత్మక ఎత్తుగడను కూడా అమలు చేయలేకపోతుంది. కొన్ని వేల మంది పోలీస్ బలగాలు దండకారుణ్యాన్ని జల్లెడ పడుతున్నాయి. ప్రతిదాడికి సిద్ధమైన మావోయిస్టులను హతమార్చడం కాదు మావోయిస్టులు దాక్కున్న పట్టుకుని కాల్చేసే పరిస్థితి నెలకొన్నది. దాదాపు 11రాష్ట్రాల్లో ప్రభావం కలిగిన మావోయిస్టు పార్టీకి అత్యంత సురక్షితమైన ప్రాంతంగా ఛత్తీస్‌గఢ్ దండకారుణ్యం ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా సరిహద్దులు గల దండకారుణ్యం మావోయిస్టులకు కంచుకోట. ఈ అడవిపై మావోయిస్టులకు బలమైన పట్టు ఉంది. పదేళ్ల నాడు మంత్రులు, పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ప్రాంతంలో అడుగిడడానికి భయపడే వారు. అటువంటిది ఇప్పుడు సామాన్య పోలీసులు అడవుల్లో పరుగులు పెడుతున్నారు. వందలాది పోలీస్ బెటాలియన్లు అడవుల్లో తిష్ట వేశాయి. మావోయిస్టుల సమాచారాన్ని నిమిషాల్లో తెలుసుకుంటున్నారు. మావోయిస్టులు గ్రామాల్లో పర్యటిస్తున్నా, సమావేశాలు నిర్వహిస్తున్నా దాడికి పాల్పడే అవకాశం ఉన్న ఇట్టే పోలీసులు పసిగట్టేస్తున్నారు. మావోయిస్టులు ఈ స్థితికి రావడానికి ప్రధాన కారణం మావోయిస్టుల వ్యూహాత్మక తప్పిదమేనన్న భావన మావోయిస్టు అభిమానుల్లో సైతం వ్యక్తమవుతుంది. పూర్తిగా ప్రజలను విస్మరించి దాడులు, హింసాత్మక సంఘటనలపైనే దృష్టిసారించారు. దండకారుణ్యం లోపలి గ్రామాల ప్రజలు కూడా మావోయిస్టులకు సహకరించని పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు దండకారుణ్య ప్రజలు మావోయిస్టులను గుండెల్లో పెట్టుకుని చూసుకునే వారు. తమ ప్రాణాలను అడ్డుపెట్టయినా సరే మావోయిస్టులను కాపాడుకునే వారు అటువంటి ప్రజలు ఇప్పుడు మావోయిస్టుల సమాచారాన్ని పోలీసులకు అందజేస్తున్నారనే దానిలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రజల కొరకు యుద్ధం చేస్తున్నామని చెప్పే మావోయిస్టులు ఆ ప్రజలనే మరిచిపోవడమే ప్రస్తుత పరిస్థితికి కారణమైంది. ఇన్ఫార్మర్ల పేరిట గ్రామస్తులపై మరణ శిక్ష విధించడం కూడా మావోయిస్టుల సమాచారాన్ని పోలీసులకు అందించేందుకు కారణమవుతుంది. ఇటీవల కాలంలో కొన్ని మావోయిస్టు దళాలు సిద్దాంతం కంటే అటవీ సమీప ప్రాంతాల కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతుండటం, చోటా మోటా నాయకులను కూడా బెదిరిస్తుండటం వసూళ్ల పరంపర అసలు సిసలైన మావోయిస్టులకు చెడ్డపేరు తీసుకు వచ్చింది. దళ కమాండర్ల పేరుతో వచ్చే లేఖలు అసలివో, నకిలీవో అర్థం కాని ఒక గందరగోళ పరిస్థితి అటవీ సమీప ప్రాంతాల్లో నెలకొన్నది. ప్రజల మద్దతు కోల్పోయి అడవిలో రక్షణ లేక అనేక దశాబ్దాల పాటు సాయుధులుగా విప్లవోద్యమంలో పనిచేసిన అనేక మంది ఇప్పుడు ప్రాణాలను కోల్పోతుండటంతో భవిష్యత్తు ఉద్యమంపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. కోటి రూపాయల రివార్డు ఉన్న చలపతి నాలుగు దశాబ్దాల పాటు దండకారుణ్య సాయుధ పోరాటాన్ని తన కనుసన్నల్లో నడిపాడు. ఇటువంటి వారు ఎందరో ఇప్పుడు అసువులు బాశారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద సంఖ్యలో సాయుధ బలగాలను దించిన నేపథ్యంలో ఇప్పుడు వారిని ఎదుర్కొని యుద్ధం చేసే పరిస్థితి మావోయిస్టు పార్టీకి లేదు. ఇది జగమెరిగిన సత్యం. రణం కథ ఇప్పటికీ తాత్కాలిక విరామమే. శరణం విషయానికొస్తే మావోయిస్టులు తమకు కాలం కలిసి రానప్పుడు కొంత కాలం మౌనంగా ఉండేవారు. ఆ మౌనం ఎన్నో చర్చలకు దారితీసేది. ఇప్పుడు శరణ బాట పడదామన్న తలదాచుకునేందుకు రక్షణ కరువైంది. ఎందుకంటే మావోయిస్టుల దాడులను పోలీసులు ఎదుర్కోవడం లేదు. మావోయిస్టుల జాడ తెలుసుకుని అక్కడికే వెళ్లి హతమారుస్తున్నారు. ఒకవేళ తమను చు ట్టుముట్టిన తర్వాత ఎదురు కాల్పులు జరిగితే ఎన్‌కౌంటర్ అంటున్నారు. మూడవది ప్రత్యేక వ్యూహం దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపిన మేధావులు ఇప్పుడు తమ వ్యూహాలకు పదును పె ట్టాలి. ఇప్పుడు ప్రతిదాడి చేసే పరిస్థితి లేనందున తగిన వ్యూహాన్ని రూపొందించుకుని ప్రస్తుత పరిస్థితుల నుండి మావోయిస్టు ఉద్యమా న్ని బతికించుకోవాల్సి ఉంటుంది. ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్న మావోయిస్టు ఉద్యమం రణం చేసే పరిస్థితి లేనందున శరణమా లేదా ప్రతి వ్యూహమా అన్నది తేల్చుకోవాల్సి ఉంది. కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రకటనలు కేంద్ర ప్రభుత్వ తీరు ప్రజల్లో మావోయిస్టుల పట్ల సానుభూతిని పెంచుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎన్‌కౌంటర్లు కాదు పోలీసులే హతమారుస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మావోయిస్టు ఉద్యమం కొన ఊపిరితో ఉందని ఇక తుది ముట్టిస్తామని అమిత్‌షా చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి.

# ఎన్‌హెచ్‌ఎం ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు హిమాయత్‌నగర్‌లో జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడు యం.నర్సింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి రామ రా జేష్ ఖన్నా, సంయుక్త కార్యదర్శి గంగరబోయిన జ్యోతిలు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అల్ డెటా ఎంట్రీ ఆపరేటర్స్ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎస్. ఎన్.సి.యూ, బ్లడ్ బ్యాంక్, ఆరోగ్య మహిళా, తెలంగాణ డయాగ్నోసిస్ టి. హబ్, డిస్ట్రిక్ట్ డి.ఇ.ఓ.లు మరియు వివిధ డి. ఇ.ఓ.లు) సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

కనీస వేతనాలు అమలు చేయుట, సు ప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి, హెల్త్ కారడ్స్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ స భ్యులకు అమలు చేయాలి తదితర అంశాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు.

# ఆటో డ్రైవర్ దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

ఘటనా స్థలానికి సుబేదారి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యకు గల కారణాలు తె లియాల్సి ఉంది. కాగా హత్యకు వివాహేతర సం బంధమే కారణమని స్థానికులు చెబుతున్నారు. హ తుడు రాజ్ కుమార్, నిందితుడు వెంకటేశ్వర్లు ఒక మహిళతో ఇద్దరికీ గల అక్రమ సంబంధం ఈ ఘటనకు కారణమని బావిస్తున్నారు. నిందితుడు ఏనుగు వెంకటేశ్వర్లును సుబేదారి పోలీసులు అరె స్టు చేసి విచారిస్తున్నారు. మాచర్ల రాజ్ కుమార్ మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పట్టపగలే ఇద్దరు ఆటో డ్రైవర్ లమధ్య గొడవ జరిగి ఒకరు కత్తి పోట్లకు గురై మృతి చెందడం హనుమకొండ పట్టణంలో సంచలనం సృష్టించింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com